21-05Pg1exHMNWJQE:Layout 1 5/21/23 12:25 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 110, పేజీలు : 10+6 వెల : 8.00


## సజావుగా సాగిన ఎపి లాసెట్ పరీక్ష 3లో

## ఒబామా సహా 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం 13లో



శనివారం హిరోషిమాలో క్వాడ్ దేశాధినేతలతో ప్రధాని మోదీ

# చైనా దూకుడు తగ్గాలి

## డ్రాగన్ సైనికీకరణను వ్యతిరేకించిన జి-7 దేశాలు

## ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ఆపాలి

## జి-7 శిఖరాగ్ర సమావేశాల్లో తొలిరోజు తీర్మానం

**హిరోషిమా, మే 20:** చైనాతో స్థిరమైన, పటిష్టమైన సంబంధాలు కోరుకుంటున్నామని, అయితే దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు జి7 దేశాల కూటమి హెచ్చరిం చింది. చైనా, ఆర్థిక, మిలిటరీ కార్యకలాపాలపై జి7 దేశాల సదస్సు తొలిరోజు ఆందోళన వ్యక్తంచేసింది. అలాగే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలపై తీవ్ర హెచ్చరికలు కూడాచేసాయి. జి7 కూటమి చైనాతో నిర్మాణాత్మక, సుస్థిర సంబంధాలను కోరుతోందని బీజింగ్ ఆదిశగా కృషిచేయాలని కూడాసూచించింది. తదుపరి ఉద్రిక్తతలకు తావులేకుండా చర్యలుచేపట్టాలని, ప్రపంచంలోని రెండో అతిపెద్ద వ్యవస్థ ఉన్న చైనా ఇపుడు దూకుడు, చొరబాటు తత్వాన్ని నియంత్రించుకోవాలనిసూచించింది. చైనాకు హాని తలపెట్టాలన్నది మా దేశాల కూటమి భావనకాదని, చైనా ఆర్థికప్రగతి, అభివృద్ధిని కట్టడి చేయాలన్న లక్ష్యంకూడాకాదని ఈదేశాలు వెల్లడించాయి. అలాగే తిరుగుబాటు, లేదా సైనిక ప్రతిఘటనలు కూడా కాదన్నారు. కీలకమైన సరఫరాచెయిన్‌లు అంటే తైవాన్ జలసంధి అంతర్జాతీయ జలరవాణాలపై చైనా పర్యవేక్షణ, ఆధిపత్యం నియంత్రించేందుకే ఈ ప్రకటన జారీచేసినట్లు తెలుస్తోంది. జి7 కూటమి దేశాలకు సరఫరాచెయిన్‌లలో అత్యధికంగా ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాలని కూడా నిర్ణయించినట్లు ప్రకటించారు. దక్షిణ చైనా సముద్రజలాలపై చైనా అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించాయి. తైవాన్ జలసంధి స్వేచ్ఛా వాణిజ్యం ఎంతో అవసరమని, చైనా చర్యలు అంతర్జాతీయ భద్రతకు సైతం ముప్పు తెస్తాయన్నారు. తైవాన్‌పై సైనిక కవాతులు విరమించాలని,అలాగే తన మిత్రదేశంగా భావిస్తున్న రష్యాపై చైనా ఒత్తిడిని పెంచి ఉక్రెయిన్‌పై సైనిక దాడులను,దండయాత్రను విరమింపచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి.

## కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై మళ్లీ 'సుప్రీం'కు ఆప్ 13లో

## కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ 13లో

సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటీగా శివకుమార్ ప్రమాణం



శనివారం బెంగళూరులో ఖర్గే, రాహుల్, ప్రియాంక, ఇతర జాతీయ నేతలతో కొత్త సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ శివకుమార్

# కీలక రహదార్లకు మహార్దశ

## రాష్ట్రంలో రూ. 15,592 కోట్ల రహదారి ప్రాజెక్టులు

## విజయవాడలో కృష్ణానదిపై మరో వంతెన

## రాజమండ్రి - రంపచోడవరం - కొయ్యూరు- అరకు - విజయనగరం రహదారుల అనుసంధానం: సిఎం జగన్



**విజయవాడ.మే20,ప్రభాతవార్తప్రతినిధి:**,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో రవాణా వ్యవస్థను పటిష్ట పరిచే దిశలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ముమ్మరం చేసింది. ఆయా రహదారుల నిర్మాణ పనులను అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటుంది. పలు కీలక రోడ్లను జాతీయరహదారులతో అనుసంధానం చేస్తున్నారు.
ఈ క్రమంలో విజయవాడలో ఎన్‌హెచ్-5. ఎన్‌హెచ్-16 కలుపుతూ కృష్ణానదిపై వంతెన నిర్మాణ పనులు ముందుకు తీసుకుని వెళ్తున్నారు. నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం చేపడుతున్నారు. రహదారులన్నింటిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తుంది, ఇందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పనులు వేగవంతంగా అమలు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఆయా రహదారులను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతుంది. పోర్టులు, రైల్వే స్టేషన్లకు అనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది.పలు రహదారాలను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది. ఇందుకు అనుగుణంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరిస్తోంది. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. సమాచార శాఖద్వారా లభించిన వివరాలను అనుసరించి. ప్రాతిపాదిక జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రం నుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు..ఇందుకు సంబంధించి కేంద్రం అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలి. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపారు..వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుంది.దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుంది.విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుంది. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంది. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలిదశలో నిర్మించాల్సి వుంది. వెనుకబడిన రాయల సీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుంది.కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్ద నూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుంది..రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు.కేంద్రానికి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ≫2

# పాలిసెట్‌లో బాలికల హవా

## 86.35%తో విద్యార్థినుల ఉత్తీర్ణత

## 120కి 120 మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులు

## శ్రీరామ శశాంక్ (కాకినాడ జిల్లా)కు తొలి ర్యాంక్

## 29న వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం



ఫలితాలను విడుదల చేస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పాలిటెక్నిక్ ఎంట్రెన్స్-2023 (పాలిసెట్ 2023) ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య,శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు.శనివారం విజయవాడ బందర్ రోడ్డులోని ఒక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉదయం 10.45 గంటలకు నాగరాణి పాలిసెట్-2023 ఫలితాలను విడుదల చేశారు. అనంతరం నాగరాణి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం ఈ నెల 10వ తేదిన పరీక్షలు నిర్వహించామన్నారు.
మొత్తం 1,60,332 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు.వారిలో 1,43,625 మంది అంటే 89.56శాతం హాజరయ్యారన్నారు. అందులో 1,24,021 మంది విద్యార్థులు అంటే 86.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 49,388 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారన్నారు,.అంటే బాలికల ఉత్తీర్ణత 89.90శాతం ఉందన్నారు.బాలురు 74,633మంది అంటే 84.74శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.120 మార్కులకుగాను 30 మార్కులు (25శాతం) సాధించిన విద్యార్థులందరిని అర్హులుగా పరిగణించామన్నారు. కాకినాడ, తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 15 మంది విద్యార్థులకు 120కి 120 మార్కులు సాధించారని వెల్లడించారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల ఉత్తీర్ణతకు ఎలాంటి అర్హత మార్కులు లేకపోవడం వలన పరీక్షకు హాజరైన ప్రతి ఒక్క ఎస్సీ,ఎస్టీ అభ్యర్థి ఉత్తీర్ణత సాధించినట్లేనని స్పష్టం చేసారు. పాలిసెట్ పరీక్షల్లో ఒకే రకమైన మార్కులు పొందిన విద్యార్థులకు గణితం మార్కులను పరిగణనలోకి తీసుకుని ర్యాంకుల వరుస క్రమాలను నిర్ణయించామన్నారు.గణితంలోను ఒకే రకమైన మార్కులు వచ్చినప్పుడు భౌతిక శాస్త్రం మార్కులను, భౌతిక శాస్త్రంలో కుడా ఒకే రకమైన మార్కులు వస్తే పదో తరగతి మార్కులను,పదో తరగతిలో కుడా ఒకే రకమైన మార్కులు వచ్చినప్పుడు పుట్టిన తేది ఆధారంగా ప్రాధాన్యతను నిర్ణయించి ర్యాంకులు ప్రకటించామన్నారు.ఈ విధానంలో గణితంలో అధిక మార్కులు సాధించిన కాకినాడ జిల్లాకు చెందిన గోనెల్ల శ్రీరామ శశాంక్‌కు తొలి ర్యాంకు సాధించారన్నారు. విద్యార్థులు తమ ఫలితాల కోసం పాలిసెట్ ≫2



## హైకోర్టు తాత్కాలిక సిజెగా జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(ఎసిజె)గా జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి నియమితులయ్యారు. హైకోర్టులోనే న్యాయ మూర్తిగా పనిచేస్తున్న శేషసాయిని ఎసిజెగా నియమించాలనే ప్రతిపాదనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దాంతో ఎవి శేషసాయిని హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి (తాత్కాలికం)గా నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎపి హైకోర్టుకు ఇప్పటి వరకు ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా పదో ≫2

# పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు కమిటీ

## రెండు నెలలకు ఒకసారి సమావేశం

## 15 రోజుల్లో అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పనులు ప్రారంభం

## సిఐఐ ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్




శనివారం విశాఖలో సిఐఐ ప్రాంతీయ సదస్సులో మాట్లాడుతున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటుచేసి రెండు నెలలకు ఒకసారి విశాఖపట్నం విజయవాడ, తిరుపతి ప్రాంతా లలో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి సిఐఐ ఆధ్వర్యంలో స్థానిక మ్యారియట్ హోటల్ శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు వారి వారి సమస్యలను తెలియజేస్తూనే పారిశ్రామిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధించిన వివిధ అంశాలను లేవనెత్తారు. షీలానగర్ నుంచి గాజువాక మీదుగా అనకాపల్లికి విస్తృ _తమైన రహదారిని నిర్మించాలని షీలానగర్ నుంచి లంకెలపాలెం ఫార్మాసిటీకి మరొక ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిని చేపట్టా ≫2



శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల దృశ్యం

# ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

## శతజయంతి వేడుకలో కొనియాడిన వక్తలు

## ఆయనకు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**హైదరాబాద్ (మూసాపేట), మే20ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేసిన సేవల్ని గుర్తించి భారత రత్న ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఖైత్లాపూర్‌లోని గ్రౌండ్‌లో జరిగిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక శక్తి, మహోన్నత వ్యక్తి అని, ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. సినీరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు విశేష సేవల్ని అందించి ఎన్టీఆర్ ప్రజల ఆధారాభిమానాలను చూరకొగన్నారన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ గొప్పతనాన్ని, కీర్తిని భావి తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వంద ప్రదేశాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు జరుగుతున్నాయంటే ఆయన ఖ్యాతి ఎలాంటిదో ప్రతి ≫2

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి పేరిట జారీ చేసిన ఈ ఉత్తర్వులను అనుసరించి పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టరుగా ఆర్,గోవిందరావు నియమితులయ్యారు.అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టరుగా పర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెనుకబడిన తరగతుల ఆర్థిక కార్పోరేషన్ వీసీ.ఎండీగా క్రైస్ట్ కిశోర్‌ను నియమించారు. ఎపి భవనం అదనపు రెసిడెంట్ కమీషనర్‌గా హిమాన్షు కౌశిక్ నియమితులయ్యారు. కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌గా భర్వత్ తేజ నియమితులయ్యారు. ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు నియమితులయ్యారు. స్వామిత్వ స్పెషల్ కమీషనర్ ఎ.సిరి నియమితులయ్యారు.ఆయుష్ కమిషనర్ ఎస్‌బిఆర్ కుమార్‌లకు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం జారీ చేసిన ఈ బదిలీ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు. పరిపాలనా సౌలభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలనుంచి జాయింట్ కలెక్టర్లును బదిలీ చేసినట్లు వివరించారు.రాష్ట్రంలో ఇటీవల వరుసగా పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ వచ్చింది.ఈ క్రమంలో తాజాగా పై ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో మరి కొంత మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

21-05Pg2exHMNWQE:Layout 1 5/21/23 12:27 AM Page 1






శనివారం హిరోషిమా పట్టణంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

## హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచానికి వణుకే

### మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ తర్వాత ప్రధాని మోడీ

**హిరోషిమా, మే 20:** హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రస్తుతం జి7 సదస్సులో భాగంగా జపాన్‌లో పర్యటిస్తున్న ఆయన శనివారం హిరోషిమా పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పించారు. హిరోషిమా చేరిన మోడీకి ఘనస్వాగతం లభించింది. పొరుగుదేశాలపై సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

హిరోషిమానగరంలోని మొటొయాసు నది సమీపంలోని మహాత్ముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అణుబాంబు దాడికారణంగా మృత్యువాతపడ్డ వేలమంది జ్ఞాపకార్థం నిర్మించిన శాంతివనానికి దగ్గర్లోనే ఏర్పాటుచేసారు. అనంతరం మోడీ మాట్లాడుతూ హిరోషిమా పేరు వింటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని అన్నారు. ప్రస్తుత ప్రపంచం వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని, వాటిపై విజయం సాధించేందుకు గాంధీ సిద్ధాంతాలను అనుసరించడమే సరైన మార్గమన్నారు. ఇక్కడ ఈ విగ్రహం ఏర్పాటు మహాత్ముడి సిద్ధాంతమైన అహింసను ముందుకు తీసుకెళుతుందన్నారు. నేను జపాన్ ప్రధానికి బహుమతిగా ఇచ్చిన బోధివృక్షాన్ని ఇక్కడ నాటారనితెలిసిందని, అదితనకు ఎంతో అనుభూతి నిచ్చిందన్నారు. ఇక్కడకువచ్చిన ప్రజలు వీటన్నింటి ద్వారా శాంతి ఆవశ్యకతను అర్థంచేసు కుంటారని గాంధీకి నివాళులర్పించారు. ఈ విగ్రహాన్ని పద్మ భూషణ్‌గ్రహీత రామ్‌వాంజీసుతర్ రూపొందించారు. ఈ కార్యక్రమం తర్వాత హిరోషిమా ప్రవాస భారతీయులతో మోడీ సమావేశం అయ్యారు.

## కీలక రహదార్లకు మహార్దశ

పూర్తి సమాచారాన్నిస్తుందని తెలిపారు. వీటినంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వ హయంలో మందకొండిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటూ, టీఓటీ (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లకు సంబంధించి 30ఏళ్లకూగాను రూ.10కోట్ల ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్ల పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లతో చేపట్టబోతున్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటీ వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయుధ ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్ల మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె-పీలేరు-తిరుపతి, అనంతపురం-గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్రం పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది. ఈ దారుల నిర్మాణానికి మంజూరు నివ్వనున్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసంధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టివిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాల్సి ఉంది. రాజమండ్రి - రంపచోడవరం- కొయ్యూరు,-అరకు-బౌదారా-విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించింది. తూర్పుగోదావరి, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది.

## ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

ఒక్కరికి తెలుసన్నారు. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు అని ఆయన నటంచిన రాముడు, కృష్ణుడు వంటి పాత్రలు ప్రపంచంలో ఎవరూ చేయలేరని నిరూపించారన్నారు. గతంలో తెలుగు వారిని మదరాసిలు అని పిలిచే వారని, దేశంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తనకు ఒక గురువు కూడా అన్నారు. వెనుబడిన వర్గాలకు రిజర్వేషన్లు, స్త్రీలకు ఆస్తిలో సమాన వాటాతోపాటు 2 రూపాయలకు కిలో బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. కమిటీ చైర్మన్ టీడి జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రసంగాలు, పాలన తీరుపై 546 పేజీలతో పుస్తకాన్ని రూపొందించామని, అందరికి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. సదరు పుస్తకాన్ని ఆన్‌లైన్, ప్రత్యే యాప్ ద్వారా చదువుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సి.పి.ఎం సీనియర్ నాయకుడు సీతారాం ఏచూరి, సిపిఐ నాయకుడు డి.రాజా, టీఎస్ టిడిపిఅధ్యక్షుడు కాసానీ జ్ఞానేశ్వర్‌తోపాటు దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

### రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించింది. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని 14వ తేదీన సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేయగా ఒక్కరోజు వ్యవధిలో విచారణకు రమ్మంటే ఎలా...? అని ప్రశ్నించిన అవినాష్ రెడ్డి దీనికి గైర్హాజర్ అవడం తెలిసిందే. దీంతో సిబిఐ అధికారులు 15వ తేదీన మరోసారి నోటీసులు ఇస్తూ 19వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా 19వ తేదీన విచార ణకు వచ్చే సమయంలో పులివెందులలో వున్న తన తల్లి లక్ష్మమ్మ ఆకస్మికంగా అనారోగ్యానికి గురవడంతో ఆయన మరోసారి గైర్హాజర్ అయ్యారు. ఇదే విషయాన్ని అవి నాష్ రెడ్డి తరపు న్యాయవాదులు సిబిఐ అధికారులకు సమాచారం అందించారు. కాగా అనారోగ్యానికి గురైన తనతల్లి లక్ష్మమ్మను అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు అక్కడ వైద్యం జరుగుతోంది. కాగా సిబిఐ అధికారులు శనివారం నాడు అవినాష్ రెడ్డికి మళ్లీ నోటీసులు ఇచ్చా రు. సోమవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించారు.



శనివారం హిరోషిమాలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ప్రధాని మోడీ

## యుద్ధం మానవత్వ సమస్య

### పరిష్కారానికి కృషిచేస్తాం

### జెలెన్‌స్కీతో ప్రధానిమోడీ

**హిరోషిమా, మే 20:** జపాన్‌లో జరుగుతున్న జి7 సదస్సు క్రమంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని కలిసారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్య తర్వాత ఈ ఇద్దరు నేతలు ప్రత్యక్షంగా భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ రష్యా వివాదాన్ని మానవత్వానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించిన ప్రధాని ఇందుకుపరిష్కారం కనుగొనేందుకు భారత్ సాధ్యమైనంతమేర కృషిచేస్తుందని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ఉక్రెయిన్‌యుద్ధం మొత్తం ప్రపంచానికే పెద్ద సమస్య అన్నిదేశాలను అనేకవిధాలుగా ప్రభావితంచేసిందని, కానీ దీన్నినేను రాజకీయ ఆర్థికసమస్యగా చూడటంలేదని, ఇది మానవత్వం మానవ విలువలకు సంబంధించిన సమస్యగా చూస్తున్నట్లు చెప్పారు. యుద్ధబాధలు మా అందరికంటే మీకు బాగా తెలుసు. ఉక్రెయిన్‌నుంచి తిరిగొచ్చిన భారత విద్యార్థులు అక్కడిపరిస్థితు లను వివరించినపుడు మీ పౌరుల వేదనను బాగా అర్థం చేసుకోగలిగానని మోడీ చెప్పారు. ఈసమస్యను పరిష్కరించేందుకు భారత్‌తో పాటుగా వ్యక్తిగతంగాను సాధ్యమైనంతవరకూ కృషిచేస్తానని హామీ ఇస్తున్నానని మోడీ చెప్పారు. ఉక్రెయిన్ రష్యా వివాదంపై మోడీ జెలెన్‌స్కీలు ఇప్పటికే పలు మార్లు ఫోన్‌లోను, వర్చువల్‌గా మాట్లాడిన సంగతి తెలిసిందే. చర్చలు, దౌత్య మార్గాలద్వారా ఇరుదేశాలమధ్య నెలకొన్న ప్రతిష్టంభనను పరిష్కరించుకోవాల్సి న అవసరం ఉందని భారత్ పలుమార్లు స్పష్టంచేసింది. శాంతి ప్రయత్నాలకు సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించింది. మరో వైపు జి7 సదస్సులోభాగంగా ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్‌షోల్జ్, బ్రిటన్ ప్రధాని రిషిసునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తదితరులను కలిసారు.

## జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి

న్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సంబంధిత బాధ్యతలను ఆయన స్వీకరించారు. దీంతో ఆయన స్థానంలో శేషసాయిని ఎసిజెగా నియమిస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఉమ్మడి ఎపిలో హైదారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా, బార్ కౌన్సిల్ న్యాయవాదిగా పనిచేసారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒడిశా ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదిగా వ్యవహరించారు. కీలకవాదనలు చేసారు. ఉమ్మడి ఎపి హైకోర్టుకు అదనపు న్యాయమూర్తిగా 2013 ఏ ప్రిల్ 12న ప్రమాణం చేసారు. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా 2014 సెప్టెంబర్ 8న నియమితులయ్యారు. తరువాత ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సీనియర్ న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. హైకోర్టు పరిపాలనా సంబంధ వ్యవహారాలు, న్యాయసేవాధికార సంస్థలో కీలక భూమికను ఆయన నిర్వహిస్తున్నారు. ఆకుల శేషసాయి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శివారు గునుపూడి గ్రామానికి చెందిన వారు. ఆయన 1962లో జన్మించారు. ప్రాథమిక విద్యను భీమవరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో చదివారు. లూథరన్ హైస్కూల్లో ఉన్నత విద్యను పూర్తి చేసారు. కేజీఆర్‌ఎల్ కళాశాలలో ఇంటర్మీడియెట్, డిఎన్‌ఆర్ కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసారు. ఏలూరు సీఆర్‌రెడ్డి లా కాలేజీ నుంచి బీఎల్ పూర్తి చేసారు. 1987 జూలై3న న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ప్రఖ్యాత న్యాయవాదులు పి.రాజగోపాలరావు, పి.రాజారావుల కార్యాలయాల్లో ఆయన పనిచేసారు. సివిల్, క్రిమినల్, సర్వీసు, రాజ్యాంగ సంబంధ చట్టాలకు సంబంధించిన కేసుల్లో ప్రాక్టిస్ చేసి పేరు ప్రఖ్యాతలు గడించారు. సంస్కృతి, విద్యా, సంగీతం, తాత్వికత తదితర అంశాలపై శేషసాయికి ఆసక్తి ఉంది, తెలుగు సాహిత్యంపై ఆయనకు మంచిపట్టు ఉంది.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/05/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:187 | DAY - KUIL SERIES Dr No:187 |
| 1st Prize Rs.100000/- 443647 | 1st Prize Rs.100000/- 571829 |
| 2nd Prize Rs.7000/- 35125 | 2nd Prize Rs.7000/- 19236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 30406 35038 41583 56347 63574 | 01604 22392 27684 28933 42841 |
| 64390 72997 84836 86122 94254 | 43398 47138 64152 68750 97598 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2916 4048 4159 4600 7170 8630 8663 | 0554 0652 0833 1047 1482 2522 4763 |
| 8864 9421 9489 | 5972 7080 7279 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0453 1033 2336 2607 4008 5975 6240 | 1612 2515 2576 2737 3470 4388 5464 |
| 7565 7593 8723 | 6351 6567 9554 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0076 1607 2803 3796 5376 6949 8553 | 0138 1674 3425 4718 6624 8111 9130 |
| 0194 1642 2834 3889 5421 7071 8847 | 0189 1731 3451 4878 6776 8225 9218 |
| 0218 1799 2934 4051 5633 7147 8938 | 0418 1847 3613 5186 6787 8308 9291 |
| 0544 1939 2940 4099 5679 7200 9053 | 0433 1922 3626 5278 6807 8325 9295 |
| 0552 1983 2950 4176 5940 7238 9422 | 0437 1978 4101 5376 6852 8346 9321 |
| 0599 2011 2956 4227 5959 7381 9629 | 0474 1984 4250 5500 6859 8388 9432 |
| 0639 2028 2973 4249 6022 7548 9867 | 0512 2266 4268 5611 7151 8475 9453 |
| 0683 2260 2977 4402 6075 7560 9873 | 0696 2288 4336 5637 7173 8525 9659 |
| 0731 2309 2992 4569 6101 7831 9894 | 1060 2413 4357 5686 7264 8570 9839 |
| 0825 2495 3007 4637 6505 7894 9945 | 1219 2566 4408 5879 7361 8684 9879 |
| 0885 2502 3051 4677 6592 8018 | 1316 2818 4418 6287 7463 8711 |
| 0980 2529 3116 4722 6693 8077 | 1400 2855 4508 6288 7602 8760 |
| 1402 2595 3248 4785 6708 8109 | 1442 3038 4605 6292 7609 8787 |
| 1586 2660 3526 4862 6790 8342 | 1520 3072 4614 6358 7868 8914 |
| 1591 2757 3777 5214 6815 8455 | 1526 3100 4716 6601 8105 8941 |

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:20/05/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:187 | DAY - DEAR SERIES Dr No:187 |
| 1st Prize Rs.100000/- 925134 | 1st Prize Rs.100000/- 367688 |
| 2nd Prize Rs.7000/- 30189 | 2nd Prize Rs.7000/- 08669 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03287 07214 17817 31859 41608 | 12536 19340 33403 36645 36883 |
| 41920 59580 66176 70217 89004 | 49703 60712 70264 82406 94036 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0386 1989 2831 3586 3912 4636 5171 | 0359 1258 1724 2703 2740 3112 3632 |
| 5969 7382 8963 | 5043 6701 7897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1482 2073 2370 2802 3957 5448 6380 | 1186 1457 2120 2600 3719 3934 4451 |
| 8819 9069 9799 | 7005 7873 8419 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1245 2739 4045 6196 7385 9204 | 0036 1590 3218 5100 6729 7884 9389 |
| 0294 1364 2864 4215 6338 7432 9258 | 0040 1648 3390 5153 6821 7916 9435 |
| 0363 1501 2888 4271 6412 7507 9446 | 0155 1819 3482 5166 6903 8178 9532 |
| 0383 1509 2970 4301 6455 7781 9470 | 0170 1853 3521 5256 7077 8194 9591 |
| 0591 1673 3142 4374 6548 7864 9660 | 0422 2071 3553 5377 7122 8255 9723 |
| 0615 1696 3301 4540 6717 7885 9662 | 0575 2296 3630 5425 7126 8370 9737 |
| 0670 1788 3333 4808 6729 7910 9667 | 0611 2650 3711 5819 7167 8384 9777 |
| 0671 1930 3464 4941 6837 8030 9716 | 0747 2698 3827 5946 7238 8447 9831 |
| 0730 2034 3544 5100 6841 8174 9872 | 0884 2724 3852 6083 7350 8467 9935 |
| 0766 2111 3610 5177 6849 8184 9972 | 0918 2896 3867 6119 7513 8489 9971 |
| 0819 2181 3614 5234 6954 8477 | 1067 2915 4139 6313 7534 8562 |
| 0858 2319 3674 5236 7048 8655 | 1135 2936 4260 6337 7585 8563 |
| 0944 2349 3725 5499 7055 8657 | 1180 2943 4584 6417 7668 8840 |
| 1131 2454 3743 5523 7230 8780 | 1487 3064 4639 6570 7669 9065 |
| 1165 2669 3945 5747 7341 8789 | 1568 3148 4733 6692 7740 9172 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/05/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:187 | DAY - VAIRAM SERIES Dr No:46 |
| 1st Prize Rs.100000/- 813850 | 1st Prize Rs.50000/- 259443 |
| 2nd Prize Rs.7000/- 19440 | 2nd Prize Rs.7000/- 32370 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03591 21371 24223 26746 30120 | 00051 08530 09696 26061 29012 |
| 47988 50364 72462 79087 88922 | 41476 53704 57078 89694 99606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0750 1181 2005 3104 3414 5378 7243 | 0548 2113 2191 3185 6487 6543 7032 |
| 7907 8268 8892 | 7178 8410 9305 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0318 1784 1981 2233 2308 3853 4602 | 2028 2064 3519 6175 6370 8140 8197 |
| 5393 7511 8659 | 9285 9628 9690 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1352 3189 5030 6739 8078 9059 | 0182 1283 3218 4526 6300 7940 9039 |
| 0341 1369 3387 5300 6756 8122 9101 | 0367 1370 3296 4588 6514 7946 9125 |
| 0371 1473 3472 5312 6811 8134 9306 | 0521 1475 3356 4688 6722 8002 9212 |
| 0395 1547 3611 5488 6820 8179 9329 | 0600 1543 3652 4761 7211 8052 9250 |
| 0448 1675 3642 5492 6873 8479 9337 | 0635 2030 3709 5002 7243 8056 9270 |
| 0474 1688 3783 5552 6887 8515 9402 | 0689 2243 3750 5107 7411 8280 9597 |
| 0488 1796 3982 5740 7105 8529 9648 | 0764 2365 3783 5340 7466 8405 9678 |
| 0505 2302 4122 5848 7202 8637 9877 | 0984 2387 3892 5522 7556 8485 9712 |
| 0559 2501 4264 5922 7229 8779 9950 | 1057 2582 3926 5594 7595 8486 9816 |
| 0570 2674 4438 5973 7289 8830 9952 | 1100 2601 3946 5631 7628 8508 9939 |
| 0792 2834 4816 6014 7390 8860 | 1150 2789 3978 5773 7732 8597 |
| 0991 2913 4949 6149 7883 8875 | 1185 2790 3984 5798 7776 8701 |
| 1175 2970 4954 6163 7998 8876 | 1186 2904 4133 5890 7825 8956 |
| 1187 3019 4967 6238 8041 8887 | 1200 2931 4173 5936 7828 8988 |
| 1299 3042 5011 6687 8073 9050 | 1234 3116 4431 6076 7889 8990 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/05/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:187 | DAY - MANI SERIES Dr No:46 |
| 1st Prize Rs.50000/- 979127 | 1st Prize Rs.50000/- 178528 |
| 2nd Prize Rs.7000/- 13370 | 2nd Prize Rs.7000/- 97898 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18050 21863 49340 50543 56479 | 09079 30853 48233 50860 70534 |
| 80234 85830 89629 94040 94904 | 82451 84937 85001 87269 94331 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1824 2091 2310 2942 4863 6534 6576 | 1237 1743 2345 3668 3753 4262 4886 |
| 7087 7382 9624 | 6915 7599 9178 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0284 0312 0510 1072 1993 2434 2849 | 0630 0765 0796 1290 1672 4127 5227 |
| 5917 7420 7599 | 6805 6999 8953 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1207 2807 4131 5687 7139 9168 | 0081 1478 3725 5124 6188 7683 8835 |
| 0063 1368 3042 4358 5847 7220 9205 | 0186 1536 3767 5271 6491 7797 9004 |
| 0094 1379 3237 4439 6067 7304 9256 | 0331 1570 3950 5416 6519 7815 9243 |
| 0111 1483 3255 4533 6289 7346 9384 | 0546 1734 4029 5520 6532 7835 9319 |
| 0120 1562 3266 4536 6452 7395 9515 | 0608 1818 4188 5708 6577 7899 9435 |
| 0126 1619 3393 4809 6453 7410 9537 | 0700 2140 4270 5712 6660 7978 9446 |
| 0217 1652 3566 4866 6515 7705 9549 | 0724 2574 4288 5844 6663 7979 9476 |
| 0278 1667 3591 4867 6533 7830 9596 | 0814 3028 4421 5920 6672 8148 9486 |
| 0313 1707 3744 5056 6566 7976 9683 | 0833 3066 4757 5968 6694 8212 9618 |
| 0318 1740 3764 5409 6650 8060 9763 | 0895 3088 4821 6015 6742 8322 9997 |
| 0380 1765 3812 5515 6695 8105 | 0949 3344 4875 6028 6815 8401 |
| 0715 1989 3831 5516 6770 8217 | 1038 3480 4932 6075 7393 8420 |
| 0982 2000 3922 5551 6798 8463 | 1062 3523 5019 6111 7586 8477 |
| 0992 2045 3934 5577 6900 8560 | 1241 3546 5037 6155 7639 8606 |
| 1030 2254 4063 5641 7052 8926 | 1456 3662 5048 6186 7662 8694 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/05/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:187 | DAY - VISHNU SERIES Dr No:187 |
| 1st Prize Rs.50000/- 939240 | 1st Prize Rs.50000/- 938904 |
| 2nd Prize Rs.7000/- 62406 | 2nd Prize Rs.7000/- 74307 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11105 11862 28618 56012 65446 | 01642 04867 05741 32595 47810 |
| 70780 74196 80755 89103 95229 | 49204 64107 72308 80614 99701 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0636 1213 2228 3078 3702 4123 4472 | 2171 2454 2555 3920 4252 7037 8136 |
| 5968 7366 9837 | 9103 9393 9567 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0001 1529 1575 2429 5632 6385 6490 | 0730 2148 2255 2774 3493 4882 5019 |
| 6781 6855 9939 | 7549 8650 8739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0102 1743 3024 4322 5929 7093 9038 | 0208 1911 3276 5128 6271 7621 8682 |
| 0103 1763 3107 4394 5962 7102 9185 | 0258 2232 3297 5206 6361 7817 8706 |
| 0131 1767 3357 4400 6419 7108 9259 | 0389 2236 3546 5254 6400 7980 8764 |
| 0340 1889 3404 4566 6428 7444 9339 | 0393 2295 3701 5308 6452 8004 8858 |
| 0385 2029 3712 4574 6452 7539 9458 | 0415 2509 3979 5474 6509 8024 9136 |
| 0549 2094 3746 4581 6528 7672 9525 | 0598 2605 4150 5512 6518 8094 9154 |
| 0664 2399 3890 4958 6599 7699 9679 | 1009 2678 4204 5567 6600 8320 9280 |
| 0694 2480 3916 5025 6651 8148 9693 | 1013 2705 4290 5652 6674 8351 9338 |
| 0751 2535 3961 5066 6687 8237 9704 | 1029 2736 4437 5724 6743 8366 9510 |
| 1192 2626 3978 5234 6741 8393 9973 | 1098 2919 4446 5812 6749 8368 9577 |
| 1253 2634 4007 5336 6861 8481 | 1209 2928 4586 5842 6795 8468 |
| 1411 2650 4092 5439 6965 8493 | 1272 3045 4649 6028 6906 8501 |
| 1424 2715 4178 5611 6990 8496 | 1625 3129 4682 6034 6939 8539 |
| 1549 2890 4276 5628 7004 8763 | 1754 3194 4809 6116 6960 8643 |
| 1679 2991 4307 5686 7077 8794 | 1892 3224 4862 6266 7421 8657 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/05/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:187 | DAY - LION SERIES Dr No:46 |
| 1st Prize Rs.50000/- 598703 | 1st Prize Rs.50000/- 153763 |
| 2nd Prize Rs.7000/- 65241 | 2nd Prize Rs.7000/- 64748 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19829 21443 32651 43615 54242 | 18696 29613 29938 31567 42582 |
| 54803 65976 76541 87459 98509 | 53133 64265 75529 86882 97289 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0551 0709 1775 2726 3703 4511 5119 | 1549 1928 2710 3371 5925 6450 8895 |
| 5646 6280 9279 | 9131 9132 9891 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0609 1320 3052 3532 3741 6924 7330 | 1502 2132 2579 2981 3370 3399 5935 |
| 8160 9566 9715 | 6206 7297 9591 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0109 1153 2561 4127 5357 8098 9262 | 0101 1426 3221 4772 6679 8067 9259 |
| 0239 1158 2607 4278 5480 8126 9506 | 0193 1554 3238 5127 6871 8095 9620 |
| 0429 1246 2669 4348 5489 8212 9626 | 0249 1600 3388 5204 6890 8111 9633 |
| 0441 1338 2746 4361 5552 8340 9641 | 0304 1919 3791 5299 6910 8227 9648 |
| 0670 1535 3089 4407 5672 8500 9656 | 0372 2075 3817 5532 6922 8371 9714 |
| 0712 1541 3140 4438 5743 8573 9684 | 0389 2077 3845 5623 7510 8393 9716 |
| 0751 1581 3229 4510 5758 8607 9695 | 0561 2205 3896 5651 7556 8614 9780 |
| 0774 1707 3261 4652 6074 8641 9746 | 0614 2298 3986 5843 7629 8705 9841 |
| 0791 1874 3321 4714 6448 8687 9767 | 0682 2517 4027 5901 7655 8745 9859 |
| 0846 2173 3366 4730 6490 8842 9780 | 0940 2611 4282 5909 7801 8841 9975 |
| 0851 2180 3491 4741 6591 8913 | 1032 2639 4349 5911 7809 8854 |
| 0884 2264 3730 4788 6900 8986 | 1156 2730 4452 6200 7863 8920 |
| 0992 2265 3820 4802 7006 8995 | 1219 2756 4491 6216 7887 9002 |
| 1028 2369 3829 4804 7086 9029 | 1279 2778 4569 6553 7959 9134 |
| 1103 2474 4030 5174 8041 9255 | 1364 2906 4646 6586 8010 9185 |

## పాలిసెట్‌లో బాలికల హవా

వెబ్‌సైటన్‌ను సందర్శించి ర్యాంకు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఈ నెల 25వ తేదిన వెబ్ కౌన్సిలింగ్ తేదిల వివరాలు తెలుపుతూ పత్రికల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నెల29 నుండి పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్లుకు సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు ముందుగా వెబ్ అప్లికేషన్‌ల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుతం అదనంగా ఏర్పాటు చేసిన నాలుగు హెల్ప్‌లైన్ సెంటర్లతో కలిపి మొత్తం 39 హెల్ప్‌లైన్ సెంటర్లులో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 1 జూలై 2023 నుండి తరగతులు ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి నూతనంగా ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా బేతంచెర్ల, వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు, అనంతపురం జిల్లా గుంతకల్లులో ప్రభుత్వ పాలిటెక్నికల్‌లలో అదనంగా చేర్చిన 840 సీట్లతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 87 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో 17,934 సీట్లు, ఒక ఎయిడెడ్ కాలేజీలో 125 సీట్లు, 177 ప్రైవేటు కాలేజీల్లో 59,058 సీట్లు మొత్తంగా తొలి ఏడాది పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు 77,177 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా పాలిటెక్నికల్ కాలేజీల్లో 31 బ్రాంచుల్లో రెండేళ్లు, మూడేళ్లు, మూడున్నరేళ్ల వ్యవధితో కూడిన డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నికల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఇటీవల 4000 మంది ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల విద్యార్థులకు పలు ప్రధాన ఉపాధి సంస్థల్లో ప్లేస్‌మెంట్ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతి విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి కెవి రమణబాబు, జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్చించేందుకు కమిటీ

లని కోరారు. అదేవిధంగా పారిశ్రామిక అవసరాలు కోసం భూమిని తీసుకున్న సమయంలో వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించడం భారమవుతోందని పారిశ్రామికవేత్తలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమయంలో మంత్రి అమర్నాద్ జోక్యం చేసుకొని దీనిపై క్షుణంగా చర్చించి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రతి ఇండస్ట్రీయల్ ఏరియాలో పిహెచ్‌సి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సులో ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్ర పారిశ్రామిక విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చనుందని ఇందుకు పారిశ్రామికవేత్తల సహకారం కూడా ఎంతైనా అవసరమని అన్నారు. పారిశ్రామిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసి విశాఖలో విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో రెండు నెలలకు ఒకసారి సమావేశమై పారిశ్రామిక వేత్తల అవసరాలు పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇక విశాఖ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతామని చెప్పారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులు 15రోజుల్లో మొదలుపెట్టే అవకాశం ఉందని అమర్నాథ్ వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐఐ ప్రతినిధులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

21-5-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
విదియ రా.08-53; రోహిణి ఉ.08-20
వర్జ్యం మ.02-15 ల 03-56
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. శత్రువులపై విజయం.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసిపోతారు.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు బాగుంటుంది.

**తుల:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృశ్చికం:** డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**మకరం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మీనం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

21-05Pg3exHMNWJQE:Layout 1 5/21/23 12:30 AM Page 1



# లడ్డూ ట్రేల పక్కదారిపై విచారణ ముమ్మరం

### అసలు నిందితుల కోసం దర్యాప్తు




**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత లక్షలాదిమంది భక్తులు అంతటి పవిత్రంగా, ప్రియంగా భావించే గోవిందుని లడ్డూ ప్రసాదాలను పోటునుంచి వితరణశాలకు తరలించే సమయంలో కొన్ని ట్రేలను పక్కదారిపట్టించిన ఉదంతంపై విచారణ ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రిందట లడ్డూట్రేలను మాయంచేయడంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. రోజువారీగా 3.50లక్షల లడ్డూల వరకు తయారై వితరణశాలకు చేర్చుతారు. ఈప్రక్రియలో కీలకంగా లడ్డూమోత దారులు పాత్ర ఉంది. అయితే ట్రేలను పక్కదారి పట్టించి 50 రూపాయలను లడ్డూలను బ్లాక్‌లో విక్రయించేశారు. ఇప్పటికే తిరుమలలో భక్తులకు సకాలంలో సత్వరం లడ్డూప్రసాదాలను విక్రయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తుచేస్తున్నారు. లడ్డూ వితరణశాలలోని లడ్డూకౌంటర్ల నిర్వహణను బ్యాంకర్లకు అప్పగించేందుకు టిటిడి సుముఖత చూపుతోంది. ఈ నేపథ్యంలో లడ్డూట్రేలను మాయంచేయడం సంచలనంగా మారింది.




## 24న రూ.300 ఎస్ఇడి టికెట్ల కోటా విడుదల

**తిరుమల,మే20 ప్రభాతవార్తప్రతినిధి:** జూన్, జులై, ఆగస్టునెలలకు సంధించి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో 24న ఉదయం 10 గంటలకు టిటిడీ విడుదల చేయనుంది.



అంబాజీపేట శివారు చప్పిడివారిపాలెంలో పిడుగుపాటుకు గురై దగ్ధమవుతున్న కొబ్బరిచెట్లు

## పిడుగులు పడి నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధం

**అంబాజీపేట,మే 20, ప్రభాతవార్త:** వాతావరణంలో సంభవించిన అకాల మార్పులతో ఆకాశం మేఘావృతమై, మెరుపులు,పిడుగుల శబ్దాలతో ఒక మోస్తరు వర్షం కురిసింది.పిడుగులు పడడంతో నాలుగు కొబ్బరిచెట్లు దగ్ధమయ్యియి.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ పరిధిలోని చప్పిడివారి పాలెంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా పిడుగులు పడడంతో నాలుగు కొబ్బరి చెట్లు దగ్ధమయ్యి భయానక వాతావరణం నెలకొంది. చప్పిడివారి పాలెంలో గుబ్బల వెంకటేశ్వరరావుకు చెందిన కొబ్బరితోటలో పిడుగులు పడి,కొబ్బరి చెట్లు నుండి నిప్పురవ్వలు క్రిందకుపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అమలాపురం అగ్నిమాపక అధికారి కె.వి.ఎం.కొండబాబు తన సిబ్బందితో మంటలను అదుపు చేసారు.దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## సజావుగా సాగిన ఎపి లాసెట్ 2023 పరీక్ష

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 20, ప్రభాతవార్త :** ఎపి లా సెట్ 2023ప్రవేశ పరీక్ష 84కేంద్రాల్లో సజావుగా నిర్వహించినట్లు లా సెట్ చైర్మన్,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పి.రాజశేఖర్,కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ తెలిపారు.ఈ పరీక్షకు 19014 మంది ధరఖాస్తు చేసుకోగా 16203మంది మంది అభ్యర్థులు హాజరైనారు.అన్ని కేంద్రాల్లో సజావుగా విజయవంతంగా పరీక్ష జరగటానికి సహకరించిన చీఫ్ సూపరింటెం డెంట్‌లకు, ప్రత్యేక పరిశీలకులకు, పరిశీలకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.లా సెట్ 2023కి అన్ని విధాల సహకారాన్ని అందించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డి, ఆచార్య రామ్మోహనరావు, ఆచార్య సుధీర్‌రెడ్డి అచార్య నజీర్ అహ్మద్, ఆచార్య మాధవి, కార్య నిర్వాహక సిబ్బందికి, సాంకేతిక సహకారాన్ని అందించిన టిసిఎస్ సిబ్బందికి లా సెట్ కన్వీనర్ ఆచార్య సత్యనారాయణ ధన్యవాదాలుతెలిపారు. ఎఎన్‌యులోని కేంద్రాన్ని ఆచార్య పి.రాజశేఖర్,కన్వీనర్ సత్యనారాయణ కో-కన్వీనర్ ఆచార్య నాగరాజు, రిజిస్ట్రార్‌కరుణ,ఎఎన్‌యు లోని పరీక్షా కేంద్రాన్ని, రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి గుంటూరులోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు.

# ఆదాయాలు పెరిగాయి, ఖర్చులు తగ్గాయి

### శ్రీకాళహస్తి ఇఒ సాగర్‌బాబు



**శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఆదాయాలు ఈఏడాది రూ.50 కోట్లు పెరిగిందని ఇక పిఆర్‌సి అందించినా నిర్వహణ ఖర్చులు బాగా తగ్గాయని ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు శనివారం వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను వివరించారు. ఆలయ భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పవిత్రను కాపాడాల్సిన జవాబుదారి తనంను గుర్తించాలన్నారు. ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాష్ట్రంలోని పెద్ద దేవాలయాల్లో శ్రీకాళహస్తి ఒకటిగా ఉందన్నారు. ఆలయానికి ఈ ఏడాది భక్తుల సంఖ్య గతంకన్నా 30శాతం పెరిగారన్నారు. దాంతో సేవల ద్వారా వచ్చే ఆదాయాలతో పాటు హుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. గతంలో రూ.కోటి లోపల వచ్చే ఆదాయాలు నేడు కోటిన్నరకు పెరిగిందని వివరించారు.కాగా సేవల ద్వారా వచ్చే ఆదాయాలు భారీగా పెరిగిందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు పిఆర్‌సి ఈ ఏడాదికి సంబంధించి చెల్లించామన్నారు. ఒక్కొక్కరికి కనీసం రూ.40వేల నుంచి 70వేల వరకు లబ్ది చేకూరిందన్నారు. అంతేకాక ఆరియర్స్ కూడా వచ్చిందన్నారు. గతంలో ఆలయ నిర్వహణ ఖర్చులు 28శాతం ఉండేదని ప్రస్తుతం 17శాతం మాత్రమే ఉందన్నారు. ఈ ఏడాది పిఆర్‌సి ఇచ్చాము కాబట్టి 17శాతం లేకుంటే ఇంకా తక్కువగా ఉండేదన్నారు.

**మాస్టర్ ప్లాన్‌కు ఒకే ఇల్లు అడ్డం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అమలుకు సన్నిధివీధిలోని ఒకే ఒక భవనం అడ్డంకిగా ఉందన్నారు.ఆ గృహ యజమాని శుక్రవారంకూడా వచ్చిచర్చించారన్నారు. ఆతను ప్రస్తుత రేట్ల ప్రకారం నష్టపరిహారం కోరుతున్నారని వివరించారు. ఆతనిని ఒప్పించుటకు ప్రయత్నిస్తున్నామని ఇఒ సాగర్‌బాబు వివరించారు.ఒక వేళ ఆతను సహకరించకుంటే ఫైలును రెవెన్యూశాఖకు పంపి తప్పని సరి భూసేకరణకు నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇక ఈపథకం సత్వర చేపట్టుటకు గతంలో చిత్తూరుజిల్లా కమిటిగా ఉండేదని దానిని తిరుపతి జిల్లా కమిటిగా అధికారులను నియమించాల్సి ఉందని వారు సమావేశం కావాల్సి ఉందని ఇఒ సాగర్‌బాబు వివరించారు.అంతేకాక ముంబైకు చెందిన ద్రోణాకంపెని రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఈ ఏజెన్సి మంత్రితో చర్చిస్తున్నారని ఇఒ సాగర్‌బాబు వివరించారు.

**భక్తుల సదుపాయాలకు పెద్ద పీట:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులకు పెద్ద పీట వేస్తున్నామని ఇఒ సాగర్‌బాబు శనివారం వివరించారు. ముఖ్యంగా లోబావిలో నిర్మించిన సత్రాల వద్దకు భక్తులను పంపుటకు సంబంధించి పరిశీలిస్తున్నామని ఇఒ తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో రాజీ లేకుండా ముందుకు వెళుతున్నాయని ఇఒ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఆ మూడురోజులు విఐపి బ్రేక్ దర్శన సిఫార్సులు రద్దు



### సుప్రభాతసేవ విచక్షణకోటా రద్దు

### గురువారం తిరుప్పావడ ఏకాంతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్న సామాన్యభక్తుల సంఖ్య రద్దీకి అనుగుణంగా కొన్ని ఆర్జితసేవలు, వారాంతం శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ సిఫార్సులు, వేకువజామున సుప్రభాతసేవ తదితరాలన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం రద్దుచేసింది. ఇప్పటికే ఆ దిశగా అడుగులేస్తున్నట్లు గత వారం 'వార్త' ప్రముఖంగా ప్రచురించింది. రానున్న సోమవారం నుంచి ఈ స్వల్పమార్పులు అమలుకు సిద్ధమైంది. తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తుండటం, అసలే వేసవిసెలవులు రద్దీతో మరింత రెట్టింపయ్యింది. ఏకంగా సర్వదర్శనానికి 30నుంచి 40గంటలు సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీకి అనుగుణంగా మరింతమందికి ఉదయంవేళ సర్వదర్శనం కల్పించేలా ప్రణాళికలు అమలుకు సిద్ధమైంది. ఇకపై రానున్న వారంనుంచి జులై 15వరకు శుక్ర,శని,ఆదివారాల్లో భక్తులు వేచివుండే సమయంమరింత ఎక్కువగా ఉంటుంది. సామాన్యభక్తుల కోసం జూన్ 30వతేదీ వరకు స్వామివారి సేవలు, విఐపి బ్రేక్ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేసింది. శుక్ర,శని,ఆదివారాల్లో సుప్రభాతసేవ విచక్షణకోటాను రద్దుచేశారు. దీనివల్ల 20నిమిషాల సమయం ఆదా అవుతుంది. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుంది. తద్వారా 30 నిమిషాలు సమయం ఆదా అవుతుంది. శుక్ర, శని, ఆది వారాల్లో విఐపి దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. స్వయంగా వచ్చే విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తారు. దీనివల్ల ప్రతిరోజూ మూడుగంటలు సమయం ఆదా అవుతుంది. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేలాదిమంది సామాన్యభక్తులకు ఈ నిర్ణయాల వద్ద త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుంది.

# పాలిసెట్ ఫలితాల్లో 'తిరుమల' సువర్ణాధ్యాయం

### రాష్ట్రస్థాయిలో 11మందికి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు

### 14 మందికి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులు

### టాప్ హాండ్రడ్‌లో 32 ర్యాంకులు

### వెల్లడించిన విద్యా సంస్థల చైర్మన్ తిరుమలరావు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే20, ప్రభాతవార్త:** ఎపి ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తమ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 11మందికి 120/120 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులను, 14మంది 119/120 మార్కులు సాధించి టాప్ ఫిఫ్టీలో 25 ర్యాంకులను, టాప్ హండ్రడ్‌లో 32 ర్యాంకులను సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. పి.గేయ శ్రీసాయి హర్షిత్, ఎ.కృష్ణ సాహిత్, యు. జితు కౌముది, కె.వెంకట రామ వినీష్, డి.రూపిక, ఎస్.గౌతమ్, కె.యశ్వంత్ సాత్విక్, డి.ఆసిష్ సాయి శ్రీకర్, జి.గీతిక, వి.తేజశ్రీ, కె.శంకర్ మానిక్‌లు స్టేట్ ఫస్ట్ ర్యాంకును, కె.అభినవ్, పి.శరత్ సంతోష్, కెవిఆర్ ఎం. ఫణీంధ్ర, కెఎస్‌పాల్ రెడ్డిలు స్టేట్ 16వ ర్యాంకును, కె.సాయి శృజన, ఎల్.దర్శన్, సిహెచ్ సాయి కేశవ్ రామ్, టిబి రుత్విక్ రాజు, ఎల్.అభిషేక్, కె.యశ్వంత్ రాజలు స్టేట్ 25వ ర్యాంకును, టి.సాహిత్, ఎన్ఎస్ఎస్ చంద్ర హనుమాన్, కె.ప్రణీత్, డికె రామ్ కిరీటీ స్టేట్ 37వ ర్యాంకును సాధించారని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సరోజిని దేవి, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# పాలిసెట్లో ఆదిత్య విజయకేతనం

### స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఆదిత్య విద్యార్థి శశాంక్

**కాకినాడ సిటీ, మే20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పోలిసెట్ ఫలితాల్లో కాకినాడ ఆదిత్య స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సుమారు 15 మంది విద్యార్థులు ప్రథమ స్థానాల్లో ముందు నిలిచారు. ఆదిత్య పాఠశాలకు చెందిన విద్యార్థి గోనెల్ల శ్రీరామ శశాంక్ 120 మార్కులకు గానూ 120 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకును సాధించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదిత్య కళాశాలలో సంస్థ చైర్మన్ ఎన్.శేషారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడారు. గత కాలం నుండి ఇప్పటి వరకు పోలిసెట్లో ఏడు సార్లు ప్రథమ ర్యాంకు రాష్ట్ర స్థాయిలో సాధించడం ఆదిత్య విద్య సంస్థలకే గర్వకారణమన్నారు. ఇంకా తమ విద్యార్థులు పాలిసెట్లో ఎర్ర లక్ష్మీ కీర్తనకు 119, అందే శివ కార్తీక్నకు 119, కంచెర్ల సాయి శ్రీహిత్కు 119, కొవ్వూరు ప్రసన్నకుమార్కు 119, గొల్లపల్లి లోషినికి 119, కాకి అనన్యకు 119, తంగెళ్ల సాత్విక్కి 119 మార్కులు సాధించి వరుసగా 16, 25, 37 ర్యాంకులను సాధించారన్నారు. అలాగే ఇంకా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 118, 117, మార్కులను సాధించి ఆదిత్యకు తిరుగులేని ఆదరణ ఉదని నిరూపించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అద్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య విద్యా సంస్థల కార్యదర్శి ఎన్‌కె దీపక్‌రెడ్డి , డైరెక్టర్ శృతిరెడ్డి, శ్రీనగర్ స్కూల్ ప్రిన్సిపల్ టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

### హరనామస్మరణతో మార్మోగిన శైవాలయం

**శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం శివభక్తులతో కిట కిట లాడింది. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తులకు తిప్పలే. సరైన సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలను సజావుగా సాగిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిటకిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవికావటంతో భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ధ తరువాత చూపటంలేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారులవ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాధీనం అన్నట్లు మారింది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు అత్యధిక భాగం 4వ గేటు ద్వారా వస్తున్నారు. సన్నిధివీది నుంచి టూరిస్టు బస్టాండుకు వెళ్లే బస్సులు భక్తులను 4వ గేటుద్వారా దింపి పంపిస్తున్నారు. దాంతో ఈ మార్గం రద్దీగా మారింది. ఇక గత వారం రోజులుగా ఎండలు దడపుట్టిస్తున్నాయి..దేవస్థానం ఎసిలు పెడుతున్నా సరిపోవటం లేదు.శనివారం భక్తులు పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న షెడ్డుల్లో సెదతీరటం కనబడింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్థ రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.



### ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఉపయోగానికే

# 'వేదిక్ హెరిటేజ్ కారిడార్'

### అందరికీ అనుకూలంగా చిత్రప్రదర్శన: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటుచేయడం ముఖ్య ఉద్దేశ్యమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. పూర్వ కాలంలో సమాజానికి కావల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు తెలిపారు.

వేదాల్లోని విజ్ఞానాన్ని భావితరాలకు తెలియజేయడం కోసం శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేదిక్ హెరిటేజ్ కారిడార్ ప్రారంభించడం అభినందనీయమని ఇఒ ధర్మారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన హెరిటేజ్ కారిడార్‌ను టిటిడి జెఇఒ సదాభార్గవి, సనాతన జీవన ట్రస్ట్ అధ్యక్షులు శశిధర్, ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి ,మ్యాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టు డిప్యూటీ ఇవో విజయలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్‌తో కలసి ఇఒ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితమే అంతరిక్ష విజ్ఞానం, యాజమాన్య నిర్వహణ,గణితం, ఆరోగ్య సంరక్షణ, యోగా, ఆహారం తదితర విషయాలతో పాటు దాదాపు 190 అంశాలను సమగ్రంగా వేదాలలో పొందుపరిచారని గుర్తుచేశారు. వీటన్నింటిని గురించి నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేయడం సంతోషకరమన్నారు. వేదవిశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి రచించిన సంఫాక్ట్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, ఎస్సెన్స్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే రెండు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. పూర్వ కాలంలో సమాజానికి కావల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడానికి వేదాలు, శాస్త్రాలు ఎంతగానో ఉపయోగపడినట్లు ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి వివరించారు.ఆధునిక జీవన విధానంలో వేదవిజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి వేదిక్ హెరిటేజ్ కారిడార్ ఏర్పాటుచేశామని వివరించారు. అనంతరం ఇఒ మ్యాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టుమాస ప్రగతిపై సమీక్ష నిర్వహించారు.మ్యాన్‌స్క్రిప్ట్స్‌ను డిజిటైజ్ చేయాడానికి తిరుపతి, దాని సమీప ప్రాంతాల్లోని సంస్థలు, వ్యక్తులతో అవగాహన ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

## వేదవిశ్వవిద్యాలయంలో వేసవి యోగ శిక్షణ



**తిరుమల, మే 20 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో ఈ నెల 29 నుంచి జూన్ 17 వరకు 20 రోజులపాటు వేసవి యోగభ్యాస శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్న 12 సంవత్సరాలపైబడిన వారు 200 రూపాయల ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకుని శిక్షణ పొందవచ్చు.ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు విశ్వవిద్యాలయం ప్రాంగణం అన్న పూర్ణసదనంలో శిక్షణ ఉంటుంది. మరిన్ని వివరాలకోసం 9247210327, 9110503203 లను సంప్రదించవచ్చు.

## ఇస్రో యువికాలో విద్యార్థుల ఉత్సాహం

### షార్‌తో పాటు పలు ప్రాంతాల పర్యటన



యువికా కార్యక్రమంలో భాగంగా ఇసుజు కంపెనీ వద్ద విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ యువ శాస్త్రవేత్తలను తయారు చేయడానికి ప్రారంభించిన యువికా కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. శ్రీహరి కోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలోనూ 56 మంది విద్యార్థులు యువికాలో పాల్గొంటున్నారు. షార్‌లోని వివిధ అంతరిక్ష ప్రయోగ, పరిశోధనా కేంద్రాలను వీరు ఇప్పటికే సందర్శించారు. అంతరిక్షంలోకి రాకెట్ల ప్రయోగం, ఉపగ్రహాల ఉపయోగాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పలు కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. విజ్ఞానంతో పాటు వినోద విహార కార్యక్రమాలకు కూడా ఈ పిల్లలను ఇస్రో శాస్త్రవేత్తలు పలు ప్రదేశాలకు తీసుకెళ్లారు. ఇందులో భాగంగా భారీ పారిశ్రామికవాడ శ్రీసిటీలోని ఇసుజు కార్ల కంపెనీని యువికా బృందం సందర్శించింది. అక్కడ పారిశ్రామిక అభివృద్ధి, కార్ల తయారీ గురించి కూడా ఈ పిల్లలకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత తిరుపతిలోని రీజనల్ సైన్స్ సెంటర్‌ను శనివారం యువికా బృందం సందర్శించింది. కొందరు షార్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు కూడా వీరితో సహాయకులుగా వెళ్లి అక్కడి సిబ్బందితో మాట్లాడించారు. యువికా కార్యక్రమం గత ఏడాది కూడా శ్రీహరికోటతో పాటు వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. చిన్నతనం నుంచే అంతరిక్ష కార్యక్రమాల వైపు దృష్టిమరల్చే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించారు. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల్లో కార్యక్రమం అమలు చేస్తున్నారు.

# విరిగిన రైలు పట్టా వెల్డింగ్

### లోకో పైలట్ సమయస్ఫూర్తితో టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం



గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని మొలగవల్లి రైల్వే స్టేషన్‌లో విరిగిన రైలు కమ్మీ వెల్డింగ్

**గుంతకల్లు రైల్వే, మే 20 ప్రభాతవార్త :** రైల్వే లోకో పైలట్ సమయస్ఫూర్తితో.. చాకచక్యంగా వ్యవహరించడంతో టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్తున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలుకు శనివారం ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెలితే.. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో, వాడి-గుత్తి సెక్షన్‌లోని ఆస్పరి-మొలగపల్లి రైల్వే స్టేషన్ల మధ్య టాటా నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్తున్న నెంబర్ 18111 వారాంతపు ఎక్స్‌ప్రెస్‌లు మొలగవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వస్తున్న సమయంలో శనివారం తెల్లవారు జామున 05:40/45 ప్రాంతంలో, కిలోమీటరు నెంబర్ 465/21:23 మధ్య తీవ్ర స్థాయిలో రైలు కుదుపు (జర్క్)నకు గురైందని ఆ సమయంలో అక్కడ రైలు మార్గం పర్యవేక్షించే ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది ఎవరూ లేరని పేర్కొంటూ సదరు రైలు లోకో పైలెట్ జి.జగదీశ్వర్ మొలగపల్లి రైల్వే స్టేషన్ డిప్యూటీ స్టేషన్ మేనేజర్‌కు వ్రాత పూర్వకంగా సమాచారం అందించారు.

దీంతో అప్రమత్తమైన డిప్యూటీ స్టేషన్ మేనేజర్ ఇంజినీరింగ్ సిబ్బందిని వాకబు చేసి, రైలు కుదుపుకు గురైన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా రైలు మార్గం వెల్డింగ్ విరిగిపోయి, రైలు మార్గం రెండుగా విడిపోయి ఉంది. సకాలంలో లోకో పైలెట్ అప్రమత్తంగా కాకపోయి ఉంటే టాటానగర్-యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ ఘోర ప్రమాదానికి గురి అయి ఉండేది. ఈ సంఘటన కారణంగా ఈ మార్గం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లవలసిన పలు రైళ్లు తీవ్ర ఆలస్యంతో వెళ్లాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

21-5Pg4 :Layout 1 5/21/23 12:31 AM Page 1



ఆశ నిరాశల మధ్య వచ్చే నెలలో ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. దేశంలోని మొత్తం వర్షపాతంలో రుతుపవనాల వాటా 80శాతం,ఖరీఫ్ పంటల విత్తనాలు మొదటి వర్షంపై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి.అనూహ్యత కారణంగా రుతుపవనాల రాక ఆలస్యం, తక్కువ వర్షం లేదా వరదలు కూడా సంభవించవచ్చు. అలాగే ప్రాంతాలు, పంటవారీగా ఖరీఫ్ సీజను వ్యవధి మారుతుంటుంది.ఈ సీజను జూన్‌లో ప్రారంభమై అక్టోబరునెలతో ముగుస్తుండగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రుతుపవనాల రాకను బట్టి పంటలను విత్తుతారు.మరోపక్క దేశానికిఅన్నం పెట్టే రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయి. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రైతులను, వ్యవసాయాన్ని పావుగా ఉపయోగించుకుంటున్నాయి.ఒక చేత్తో రైతులకు ఇచ్చినట్లే ఇచ్చి మరోచేత్తో తిరిగి వాటి కంటే మించి లాగుకుంటున్నాయి. రైతుల సంక్షేమంకోసం ఎక్కడాలేని పథకాలు అమలు చేస్తున్నామని,తద్వారా వారి బతుకులు మెరుగుపడ్డాయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా వారిపరిస్థితి మాత్రంఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అతివృష్టి, అనావృష్టి, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు,తెగుళ్ళు, పంటల బీమాను రాష్ట్రాలు అమలుచేయకపోవడం, కేంద్రం ప్రకటించే మద్దతు ధరలుగిట్టుబాటు కాకపోవడం,రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లలోఅక్రమాలు,దోపిడీ విధానాలు,రుణమాఫీని అమలు చేయకపోవడం, పెట్టుబడులకు తగినంత రుణాలను బ్యాంకులు మంజూరు చేయకపోవడంవంటి కారణాలతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోతున్నారు.వాటిని తీర్చే పరిస్థితిలేకపోగా, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆదుకోకపోవడంతో గత్యంతరం లేక పలువురు రైతులు ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలను నమ్ముకుంటున్నారు.

# రైతుకు ఖరీఫ్ కలిసొచ్చేనా?

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

ఇప్పటికే ఎన్నో కష్టాలు, మరెన్నో నష్టాలు ఎదుర్కొంటున్న అన్నదాతలకు వచ్చే ఖరీఫ్ సీజను ఎంత వరకూ కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమవుతోంది. తెలంగాణలో వచ్చే వానాకాలం (ఖరీఫ్) సీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలను సాగు చేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అనుగుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. అయితే విత్తనాలకు రాయితీలను అమలు చేయకపోవడంతో రైతులకు పెద్ద భారం అవుతోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92 లక్షల ఎకరాల కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. కాగా తెలుగు రాష్ట్రాల్లో సాగు వ్యయం ఏటికేడాది పెరుగుతోంది. పీఎం కిసాన్ యోజన, రైతుబంధు, వైఎస్సార్ రైతు నేస్తం వంటి వాటిని అమలు చేస్తూ పెట్టుబడి నిమిత్తం రైతులకు కేంద్రం, రెండు రాష్ట్రాలు ఆర్థిక సాయం చేస్తున్నాయి. అయినా ఇవన్నీ ఏమూలకీ సరిపోవడం లేదు. వానాకాలం సీజను వచ్చిందంటే ఏ ఖర్చు ఎంత పెరుగుతాయోననే దిగులే అన్నదాతలను వెంటాడుతోంది. సగటున మూడేళ్లలో 40 శాతం మేర సాగు వ్యయం పెరిగింది. మద్దతుధర మాత్రం 13.50 శాతంలోపే పెరిగాయి. ఈ నేపథ్యంలో వానాకాలం సీజనులోసాగు చేయడం అన్నదాతలకు తలకు మించిన భారం కానుంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. అలాగే వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో సాగు చేయడం అన్నదాతలకు భారంగా పరిణమించింది. దీనికి తగినట్లుగా ప్రస్తుతం పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతోంది. సాగు విస్తీర్ణం పెరిగే కొద్దీ కూలీల లభ్యత బాగా తగ్గుతోంది. దీంతో ఈ సీజనులో పంటల సాగుకు సంబంధించి ట్రాక్టర్లు, నాట్లు వేసే మిషన్లు, కోసే యంత్రాల వంటి వినియోగం పెరిగి వాటికి డిమాండ్ ఏర్పడుతుండటంతో యంత్రాల యజమానులు కిరాయి రేట్లను భారీగా పెంచేస్తున్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వాల వైఫల్యం, నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయం కలిసిరాక, చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోగా, రుణాల వసూళ్లకు వత్తిళ్ల పెరగడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోర్టుల జోక్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రైతులు ఆత్మహత్యలు చేసుకునేందుకు కారణాలు, వాటికి పరిష్కారాలపై వివిధ వర్గాల అభిప్రాయాలను సేకరించినా అవి మూలపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో బోర్ల మీద ఆధారపడి దాదాపు 26 లక్షల విద్యుత్ కనెక్షన్లు



ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.50 లక్షల మోటారు పంప్‌సెట్లు ఉన్నాయి. అయితే భూగర్భజలాలు పడిపోవడంతో బోర్ల ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి మెట్ట ప్రాంతంలో లేదు. సాగునీటిని 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నా, అనాధికారిక కోతలు పెడుతోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలో మొక్కుబడిగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు 300 రూపాయల నుండి 400 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టం లేకుండా సహాయం చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని మాత్రం చేయడం లేదు. ఇక పెట్టుబడులకు అయ్యే ఖర్చును బ్యాంకులు రుణాలుగా ఇవ్వడం లేదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనను అడ్డం పెట్టుకుని అరకొరకగా రుణాలను అందిస్తున్నాయి. మిగిలిన రుణం కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. 20 నుండి 35 శాతం వడ్డీలకు ప్రైవేటు వ్యాపారులే రైతులకు దిక్కవుతున్నారు. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కేవలం 50 శాతం మంది రైతులకే బ్యాంకులు అరకొరగా రుణ సౌకర్యాన్ని కల్పిస్తుండగా, మిగిలిన 50 శాతం మంది రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధిక వడ్డీలతో పెరిగిపోయిన ప్రైవేటు అప్పులను తీర్చలేకపోతున్నారు. పెట్టుబడులకు సరిపడా అప్పులను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులపై వత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. దీనికి తగినట్లుగా తెలంగాణలో పంటల భీమా పథకం అమలు చేయకపోవడం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం రైతులకు అందడం లేదు. అలాగే వ్యవసాయ రంగంలో పాలనాపరమైన సంస్కరణలను అమలు చేయాల్సిన అవసరం రెండు ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. రైతుల ఆత్మహత్యలు గుర్తించే విధానాన్ని సులభతరం చేసేలా మార్గదర్శకాలను రూపొందించడంతోపాటు, బాధిత కుటుంబాలకు సహాయ చర్యల నిమిత్తం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో కచ్చితమైన కాలపరిమితి విధిస్తూ 421, 173 జీవోలను సవరిస్తేనే రైతులకు ఆదాయ భద్రత, ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని కల్పించినట్లవుతుంది. రైతులకు సకాలంలో తగినంత రుణ సౌకర్యం కల్పించి, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నివారించి లాభసాటి ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుంది. దీనికితోడు విస్తరణ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపరిహారం, బీమా సౌకర్యం విధిగా అందించాల్సి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం తప్పనిసరి చేయాలి. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడం, వాటి ఖర్చులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతీ గ్రామంలోనూ విస్తరణ వ్యవస్థను పటిష్టం చేయడం, మెట్ట ప్రాంతాలకు అవసరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సి ఉంది. ఆరుతడి పంటల దిగుబడులను పెంచడానికి విస్తృతమైన పరిశోధనలు జరగడం ద్వారా, ఉత్పత్తి ఖర్చులు తగ్గించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకు రుణాల నుంచి బీమా పథకాలను వేరుచేసి, బీమాను అన్ని పంటలకు విస్తరింప చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సన్న,చిన్నకారు, పేద రైతుల బీమా ప్రీమియంను ప్రభుత్వాలే చెల్లించేందుకు ముందుకు రావాలి. కౌలు రైతులతో సహా సాగుదారులందరికీ రుణ సౌకర్యాన్ని ఒక హక్కుగా కల్పించాలి. అలాగే రుణ మాఫీని ఒకే దఫా అమలు చేసి, కొత్త రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో రుణ మాఫీ అమలు చేయకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకపోగా, వడ్డీలు, అపరాధ వడ్డీలు, చక్రవడ్డీలు అన్నీ కలిసి అసలు కంటే మించి అప్పుల్లో రైతులు కూరుకుపోయారు. విత్తన విధానాన్ని, నియంత్రణ వ్యవస్థను, సదుపాయాలను కల్పించే దిశగా చట్టాలు తేవాలి. వ్యవసాయ విధానాన్ని ప్రకటించడం ద్వారా మేలు జరిగేందుకు రెండు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా కరవు మాన్యువల్‌లో సమగ్ర మార్పులు చేసే దిశగా ప్రభుత్వాలు సిద్ధం కావాలి. కరవు మండలాలను నిర్ధారించేందుకు ప్రక్రియను పునర్నిర్వహించి, వ్యవసాయేతర అవసరాలకు వ్యవసాయ భూములను మార్చకుండా ఆపాల్సి ఉంది. రెండు రాష్ట్రాల స్థాయిల్లో రైతుల కమిషన్లు, మిషన్ రైతు మిత్రులను సైతం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి, అప్పుడే రైతుల జీవితాల్లో వెలుగు నింపినట్లవుతుంది. ●

కర్ణాటక

# రాజకీయ 'సిద్ధు'డు..

**ఎ.వి.వి ప్రసాద్**

సిద్ధరామయ్య మొత్తానికి సిఎం పీఠం అధిష్టించారు. కన్నడనాట కాంగ్రెస్ సాధించిన విజయం సామాన్యమైనదేమీకాదు. 36 యేళ్ల తర్వాత మళ్లీ భారీ మెజరిటీ వచ్చింది. దానికి పైకి కనిపించే కారణం ప్రధానంగా ఇద్దరు నేతలు.ఒకరు సిద్ధరామయ్య అయితే, మరొకరు డి.కె.శివకుమార్. ఇద్దరూ అగ్రనేతలే. ఈసారి కాంగ్రెస్‌ను ఏ విధంగానైనా గెలిపించాలనే ఏకైక లక్ష్యంతో తమ మధ్యగల విభేదాలను కూడా పక్కన పెట్టి ఒకేబాటలో నడిచారు. దాని ఫలితంగానే కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించింది. అయితే వారిద్దరిలో సిఎం పదవికి ఎవరు ఎక్కువ అర్హులు? అనే అంశం మీద దాదాపు ఐదు రోజులు ప్రతిష్టంభన ఏర్పడింది. పార్టీ అధిష్టానానికి కూడా ఇదిపెద్ద తలనొప్పిగా మారింది. సిద్ధరామయ్య గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నారు గనుక ఈసారి తనకే సిఎం పీఠం లభించవచ్చని శివకుమార్ ఆశించారు. అధిష్టానం నుంచి కూడా ఒక దశలో అటువంటి సంకేతాలే అందాయి.దానితో పార్టీని గట్టెక్కించడానికి తన సర్వశక్తులు ఒడ్డి శివకుమార్ కృషి చేశారు. కానీ ఫలితాలు వచ్చినతర్వాత అధిష్టానం సిద్ధరామయ్య వైపు మొగ్గు చూపుతున్నదని తెలియడంతో 'నాకు ఇవ్వకపోయినా పర్వాలేదు, సిద్ధరామయ్యకు మాత్రం ఇవ్వొద్దు'అంటూ అధిష్టానంతో తలపడ్డారు.అదే మరకొరు అయి ఉంటే సస్పెండయ్యేవారేమో! సిద్ధరామయ్యను, శివకుమారును త్రాసులో ఉంచితే మొగ్గు అటే చూపడంతో, చివరికి సోనియాగాంధి రంగంలోకి దిగి బుజ్జగించడంతో డికె ఒక అడుగు వెనక్కి వేయడం, సిద్ధరామయ్య సింహాసనం అధిష్టించడం జరిగిపోయాయి. ఈమొత్తం హైడ్రామాలో సిద్ధరామయ్య తిప్పిన చక్రం కూడా తక్కువేమీకాదు. రెండున్నర దశాబ్దాలపాటు జనతా పరివార్‌లోనే ఉన్న సిద్ధరామయ్య అనుకోని విధంగా కాంగ్రెస్‌లోకి వచ్చారు. కానీ శివకుమార్ మొదటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉండి, అంచెలంచెలుగా పార్టీలో కీలకం అయ్యారు. ఒకప్పుడు కాంగ్రెస్ పొడ అంటేనే సిద్ధరామయ్యకు గిట్టేదికాదు. కానీ పార్టీలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ వెనుదిరిగి చూడక్కరలేని విజయాలనే సాధించారు. కాకలు తీరిన యోధుడుగా గుర్తింపు పొందారు. అహింద (బలహీనవర్గాలు) సముదాయానికి ప్రతినిధిగా నిలబడిన సిద్ధరామయ్యకు అభిమానగుణం చాలా ఎక్కువ.అదే ఆయన్ని సిఎం పీఠానికి దగ్గర చేసింది. ఆయన తొలిసారి 1983లో భారతీయ లోక్‌దళ్ తరఫున మైసూరులోని చాముండేశ్వరి క్షేత్రం నుంచి ఎన్నికయ్యారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన సిద్ధరామయ్య రామకృష్ణహెగ్డే, దేవెగౌడ మంత్రివర్గాల్లో ఇంతకుముందు పనిచేశారు. 2013లో కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడానికి ఆయనే కారణమని చెబుతారు. దానికి ముందు జరిగిన ఒక పరిణామమే ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చేట్లు చేసింది. ఆయన జెడి(ఎస్)లో ఉన్నప్పుడు దేవెగౌడ కుటుంబ రాజకీయాల పట్ల విసుగుచెంది, 'అహింద' (బడుగు)లతో ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేశారు. తనదైన రాజకీయ గ్రూపును ఆయన తయారు చేసుకొనడంతో దేవెగౌడ ఆగ్రహం చెంది 2006లో పార్టీ నుంచి ఆయన్ని బహిష్కరించారు. సమాంతర న్యాయకత్వాన్ని జీర్ణించుకోలేని దేవెగౌడ సిద్ధరామయ్యను వదిలించుకోవడంతో అది ఆ తర్వాత ఆయన అభివృద్ధికి మరింతగా దోహదం చేసింది. అప్పట్లో బిజెపి కూడా ఆయన్ని ఆహ్వానించింది కానీ కాంగ్రెస్‌వైపే ఆయన మొగ్గు చూపడంతో అనతికాలంలోనే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. 2008లో కాంగ్రెస్ పార్టీ తరఫున తొలిసారి గెలిచి, సిఎల్‌పి నేతగా కూడా ఎన్నికయ్యారు. ఇక అప్పటి నుంచి రాజకీయంగా శిఖరాగ్రానికి చేరుకున్నారు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో ఘనవిజయం సాధించడం, ఆ విజయానికి పూర్తి బాధ్యత సిద్దరామయ్యది కావడంతో, చాలా తేలికగానే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అప్పట్లో ఆయనకు ఇటువంటి పోటీ ఎదురుకాలేదు. రాజకీయాల్లో ధనబలాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే సిద్దరామయ్య ఒకానొక దశలో రాజకీయ సన్యాసం తీసుకోనున్నట్లు కూడా ప్రకటించారు. అయితే అది అంత తేలిక కాదని గ్రహించి, రాజకీయాల్లోనే కొనసాగడంతో ఇప్పటికి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మూడో పెద్ద సామాజిక వర్గమైన కురుబకు చెందిన సిద్దరామయ్య (75) మొదటి నుంచి ప్రాక్టీసు చేసి రైతుల సమస్యల మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. అప్పటి నుంచి రైతులు, బడుగుల వర్గాలలో ఆయనకు మద్దతుదారులు భారీ సంఖ్యలోనే తయారయ్యారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్, జెడి(ఎస్) సంకీర్ణ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిద్దరామయ్య అప్పట్లోనే సిఎం కావాలనే బలమైన ఆకాంక్షతో రాష్ట్రమంతా పర్యటించి వెనుకబడిన వర్గాల వారిని సమైక్యపరిచే కార్యక్రమం ప్రారంభించారు. ఆయన కార్యకలాపాలు రుచించని దేవెగౌడ తొలుత పదవి నుంచి, తర్వాత పార్టీ నుంచి తప్పించారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరి అదే విధానం కొనసాగించిన సిద్దరామయ్య బడుగువర్గాల నేతగా ప్రాచుర్యంలోకి వచ్చారు. 2013లో సిఎం అయిన తర్వాత అయిదేళ్లూ పదవిలో కొనసాగింది కూడా దేవరాజ్ అర్స్ తర్వాత ఆయనే. బడుగువర్గాలలో ఆయనకు గల పట్టు పార్టీలో కీలక స్థానానికి చేర్చింది. అదే ఇప్పుడు మళ్లీ సిఎం పదవిని కట్టబెట్టింది. రాజకీయ 'సిద్ధు'డుగా పేరుతెచ్చుకొన్న సిద్దరామయ్య శివకుమార్‌ను డిప్యూటీగా ఉంచుకొని ఏ వ్యూహాంతో ముందుకు వెళ్తారో చూడాలి. సిద్దరామయ్య రాజకీయం మిగిలినవారికంటె ఎంత విభిన్నమో ముందు ముందు తెలుస్తుంది. 30 నెలల తర్వాత తన సీటు శివకుమార్‌కు ఇస్తారో, లేక తానే కొనసాగుతారో వేచి చూడాలి. ●




సిద్దరామయ్య

పాకిస్థాన్

# ఇమ్రాన్ ఇంట్లో ఉగ్రవాదులా?

**గన్ని మోహన్**

మన పొరుగు దేశం మాజీ ప్రధాని ఇపుడు తీవ్రమైన చిక్కుల్లో ఇరుక్కున్నారు. ఒకప్పుడు ప్రాణభయం కలిగించిన ఈ నాయకుడు ఇపుడు తనే స్వయంగా ప్రాణభయంతో వణికిపోతున్నాడు. ఆయనే పిటిఐ అధినేత, మాజీ క్రికెటర్, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్. సుమారు 120కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడంతోపాటు ప్రధాని హోదాలో తనకు వచ్చిన బహుమతులను తక్కువ రేటుకు సాధించి బయట మార్కెట్‌లో అధికరేట్లకు విక్రయించారన్న అభియోగాలు కూడా నమోదయ్యాయి. వీటితోపాటు ఇమ్రాన్ భార్యపేరిట ఉన్న ట్రస్టుకు భూకేటాయింపులు వంటి అభియోగాలతో ఆయనపై కేసులునమోదుచేసారు. పాకిస్థాన్ అవినీతి నిరోధక శాఖ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో ఇపుడు పాక్ ప్రధానిని బోనులో నిలబెట్టేందుకు గత అక్రమాలు, లోపాలు పాలనాపరమైన సాంకేతిక లోపాలను కూడా విడిచిపెట్టడంలేదు.అయితే మిలిటరీ పెత్తనం అత్యధికంగా ఉండే పాకిస్థాన్‌లో ఇవన్నీ సహజమే. గత పాలకులు, గత ప్రభుత్వాలుకూడా ఇదేవిధానాన్ని అనుసరించాయి. కొందరు ప్రతినిధులు అయితే జైళ్లపాలయ్యారు. మరికొందరు దేశం విడిచిపోయారు. ఇప్పటికీ కొందరునాయకులు సౌదీ అరేబియా, బ్రిటన్ వంటి దేశాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఇపుడు ఈ జాబితాలో మాజీ ప్రధాని ఇమ్రాన్ చేరారు. ఈనెల 9వతేదీ ఇమ్రాన్ అరెస్టుసందర్భంగా పిటిఐ మద్దతుదారులు, ఇమ్రాన్ అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు పాల్పడ్డారు. అనేక సైనిక స్థావరాలపైదాడులకు సైతం ఉపక్రమించారు. ఆ ఆస్తులపై దాడికి దిగిన ఆందోళనకారులందరూ ఇమ్రాన్ ఇంట్లోనే నక్కిఉన్నారని ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం ఆరోపించింది. దీనికితోడు పంజాబ్ ఆపద్ధర్మ సమాచారమంత్రి అమీర్ మీర్‌మాట్లాడుతూ లాహోర్‌లోని ఇమ్రాన్ నివా సంలో 30నుంచి 40మందికిపైగా ఉగ్రవాదులు తలదాచుకుంటున్నారని ఆరోపించారు. 24 గంటల్లో తన ఇంట్లో ఉన్నవారందరినీ అప్పగించాలని ఇమ్రాన్‌కు అల్టిమేటమ్ జారీచేసారు. ఆనాటి అల్లర్లకు సంబంధించి పంజాబ్‌ప్రావిన్స్ ప్రభుత్వం సుమారు 2200 మంది వ్యక్తులపేర్లతో జాబితానుతయారుచేసి ఇమ్రాన్‌ఖాన్‌కు అందచేసింది.మహిళా పోలీస్ అధికారితోపాటు ఎస్‌పి హోదా కలిగిన ఒక కమాండెంట్‌బృందం ఇమ్రాన్ ఇంట్లో సోదాలునిర్వహించాల్సి ఉందని కూడా నోటీసులో వెల్లడించింది. లాహోర్ డివిజన్ కమిషనర్ కూడా ఈ బృందం వెంట ఉంటారని షరీఫ్‌ప్రభుత్వం నోటీసుల్లో వెల్లడించింది. ఈ బృందం మొత్తం ఇమ్రాన్ నివాసం లోని అణువణువూ శోదించింది. అనుమానం ఉన్న ప్రాంతాలన్నింటిపైనా నిఘా పెంచింది. ఇమ్రాన్ అదృష్టం కొద్దీ ఇక్కడ ఎవ్వరూ దొరకలేదు. అయితే అధికారపక్షంమాత్రం ముందుగానే దాడుల సమాచారం లీక్ కావడంవల్ల అందరినీ తప్పించారని ఆరోపణలు చేసింది. ఏది ఏమైనా ఇమ్రాన్ ఉగ్రవాదులక ఆశ్రయం ఇచ్చారన్న వార్త ఇపుడు భారత్ లాంటి దేశాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా దొరికింది. ఇప్పటికే బెయిల్‌మీద ఉన్న ఇమ్రాన్ ఖాన్‌వచ్చేనెల 2వ తేదీ తర్వాత మరికొన్ని కేసుల్లో విచారణను ఎదుర్కొంటారని సమాచారం. ఇమ్రాన్ అరెస్టు సందర్భంగా పిటిఐ మద్దతుదారులు పాక్ చరిత్రలో మొట్టమొదటిసారి భారీ ఎత్తున అల్లర్లకు పాల్పడిన సంగతి తెలిసిందే. తమ నేత అరెస్టును నిరసిస్తూ ఏకంగా పాక్ సైనిక స్థావరాలపైనే దాడులకు దిగారు. రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయంపైనా దాడులుచేసారు. లాహోర్‌లోని ఒక సైనిక కమాండర్ ఇంటినిసైతం దగ్ధంచేసారు. ఈ ఘర్షణల్లో సుమారు పదిమందికిపైగ అమృతిచెందారు. అనేక వందలమంది గాయాలపాలయ్యారు. ఖాన్ పార్టీ నేతలు సుమారుగా 40 మంది తమ పార్టీ కార్యకర్తలు సెక్యూరిటీ సిబ్బందికాల్పుల్లో అమరులయ్యారని ఆరోపించింది. ఇపప్పటికే లాహోర్, రావల్పిండి, పంజాబ్‌ప్రావిన్స్ వంటి ప్రాంతాల్లో ఏడు వేలమందికిపైగా పిటిఐ కార్యకర్తలను అరెస్టులుచేసింది. వీరిలో నాలుగువేలమంది పంజాబ్‌ప్రాంతానికి చెందినవారే కావడం విశేషం. ఇమ్రాన్‌ఖాన్‌కు లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంనుంచి 14 మంది ఉగ్రవాదులుతప్పించుకోవాలని చూస్తుంటే వారిని అరెస్టు చేసామని ఆర్మీసైతం ప్రకటించింది. అమెరికా ఇతర విదేశీ కుట్రలసాయంతోనే తనప్రభుత్వాన్ని కూల్చివేతకు దేశంలోని విద్రోహులు కుట్రలుచేసారని ఆరోపిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఇపుటు తన ఇంట్లోనే ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారన్న పోలీసుల ఆరోపణలతో మరోసారి వార్తల్లోకి వచ్చారు. ఇప్పటికే ఒక్కొక్కటిగా కేసులు విచారణను ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌పై నమోదయిన మొత్తం కేసులు విచారణ జరిగితే ఆయన జీవితకాలంకూడా సరిపోదన్నది నిర్వివాదాంశం.ఇమ్రాన్‌ప్రభుత్వ పతనానికి ప్రధానంగా రష్యా,చైనా, అఫ్ఘానిస్థాన్‌దేశాలపట్ల అనుసరించిన విదేశాంగ విధానాలేనని చెప్పక తప్పదు. ఆయన పదవీచ్యుతిని పక్కనపెడితే ఇపుడు ఆయనపై నమోదయిన కేసుల విచారణ ఇపుడు కీలకం కానున్నది. పాకిస్థాన్‌లో అత్యున్నతస్థాయి విచారణసంస్థ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో. ఇక్కడ కేసులునమోదయితే ఆ విచారణ ఏళ్లకొద్దీ కొనసాగుతుందన్నది నగ్నసత్యం. అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇపుడు ఇతర నేతల తరహాలోనే విదేశాల్లో తలదాచుకునేపరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఇమ్రాన్ దేశం విడిచి వెళ్లేందుకు ఆదేశ సుప్రీం కోర్టు ఎటూ ఆమోదించదు. కాబట్టి పాలకపక్షానికి ఇపుడు ఇమ్రాన్‌ను రాజకీయంగా పూర్తిగా అణిచివేసేందుకు ఇదే సరైన మార్గం అని ఎంచుకున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఈ కేసుల పరంపరను ఇపుడు ఇమ్రాన్ ఎలా ఎదుర్కొంటారన్నది కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఇమ్రాన్‌ఖాన్

# సాంకేతికతతోనే దేశాభివృద్ధి సాధ్యం!

**డా.శెట్టెం అంజనేయులు**

బండి చక్రం నుండి ఇంటర్నెట్ వరకు ప్రతి ఆవిష్కరణ మానవ చరిత్రలో ఒక విప్లవాన్ని సృష్టించి, అతని సుఖవంతమైన జీవనానికి సేవకుడిగా రూపాంతరం చెందింది.నూటనలభై రెండు కోట్ల పైచిలుకు జనావళికి ఆవాసమైన భారతావని ఆది నుంచి నవ ఆవిష్కరణల అమృత భాండాగారమే. చరిత్ర పూర్వం నుంచి ప్రపంచం నలుచెరుగుల జిజ్ఞాసకలిగిన ఎందరినో జ్ఞాన సముపార్జనకు సూదింటిరాయిలా ఆకర్షించి సమస్త శాస్త్ర పండితులుగా సృజన శీలురుగా తీర్చిదిద్దిన జ్ఞానదాత, విశ్వగురువు మన పుణ్యభూమి. నేటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో అద్భుతాలను సృష్టిస్తూ భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. నాలుగో పారిశ్రామిక విప్లవ వీచికాలైన కృత్రిమమేధా, ఇంటర్నెట్ ఆఫ్‌థింగ్స్, రోబోటిక్స్, నానోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, స్వయం చాలిత మోటార్ వాహనాలు, వినియోగంలో మన శాస్త్ర,సాంకేతిక నిపుణులు ప్రపంచం అబ్బురపడేలా తమ మేధస్సును చాటుకుంటున్నారు. పరిశోధనలతో ఆయారంగాల్లో తమదైన పరిష్కారాలు ఆవిష్కరిస్తూ అభివృద్ధి చెందిన దేశాలకు సైతం స్ఫూర్తిదాయకంగా భారత్ నిలుస్తున్నది. అయితే నేటికీ మనదేశంలో గ్రామీణ పేద, మధ్యతరగతి ప్రజలకు నవీన ఆవిష్కరణ ఫలాలు అందక మూఢనమ్మకాలు, సాంప్రదాయాల ముసుగులో మగ్గిపోతున్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్, స్వామినాథన్ చెప్పినట్లు చేరవలసిన వారికి చేరనప్పుడు శాస్త్ర పరిశోధనలు కొరకాకుండా పోతాయి. అందుకే దేశం నుండి పేదరికాన్ని పారదోలి ఆరోగ్యకరమైన జ్ఞానాధార భారతావని పునర్నిర్మాణానికి నవీన సాంకేతిక ఫలాలను సమాజంలో అట్టడుగు ప్రజానీకానికి అందేటట్లు చేయాలి. అందుకుగాను దేశంలోని వ్యవసాయం, వాహనవైద్యం, విద్యవంటి రంగాలను శీఘ్రగతిన సాంకేతీకరించాలి. ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత్‌లో వ్యవసాయం ఎంతో ప్రగతి సాధించింది. హరిత విప్లవంతో మిగులు ధాన్యాలను పండించగలుగుతున్నాం. అనుబంధ రంగాలైన పాడి,పౌల్ట్రీ, మత్స్య పరిశ్రమలలో స్వాలంబన సాధించాం.దీనికి కారణం ఎల్లలెరుగని సాంకేతికతను ఒడిసిపట్టినందువల్లే.అయినా సగటు రైతుల సంక్షోభం అలాగే ఉంటుంది.కరవులు, అకాల వర్షాలు,కుండపోత వానలు, ఎన్ని మందులకు లొంగని తెగుళ్లు,వంటివి మిరప, వరి, అరటి, మామిడి రైతులకు ప్రతియేడు కన్నీరే మిగులుస్తున్నాయి.దీనితో సాగుదారులు వ్యవసాయాన్ని వదిలి మరోరంగంలో స్థిరపడుతున్నారు. ఏళ్లతరబడి రసాయన ఎరువులు ముమ్మరంగా వాడడం వల్ల పొలాలు ఏటికేడు నిస్సారమవుతున్నాయి. నీటిలోని క్లోరైడ్ భూమిపైకి అధికంగా చేరడం మూలాన పంట భూములు, చౌడు భూములుగామారుతున్నాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి లెక్కల ప్రకారం దేశంలో 1.73 కోట్ల ఎకరాల్లో చౌడు భూములు విస్తరిస్తే మన రాష్ట్రంలో పదిలక్షల ఎకరాల్లో విస్తరించాయి. ఇటువంటి భూములలో సాగు ఏమాత్రం గిట్టుబాటు కాదు. ఎంతటి జ్ఞాన సంపన్నుడైన మనిషి ఒక అంగుళంభూమిని కూడా సృష్టించలేడు. ఉన్న భూమిని పంటలు పండే నేలగా మార్చుకొని జీవించాలి. అందుకు తక్కువ నీటితో పండే వంగడా లను సృష్టించుకోవాలి. చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిచ్చే పర్యావరణహిత జన్యుమార్పిడి పంటలను ప్రోత్సహించాలి.అధిక ఉష్ణోగ్రతకు అధిక వర్షాలకు కూడా తట్టుకొని పండే వంగడాలను సృష్టించి త్వరితగతిన ప్రయోగశాల నుండి పొలానికిఅందించాలి. మనదేశానికిరైతు భద్రతే ఆహార భద్రత. తద్వారా దేశ ఆర్థిక భద్రత పరిపుష్టి అవుతుంది. 2015 నాటి పారిస్ వాతావరణ ఒప్పందం (కాప్-21) మొదలు 2022 షర్మ్-ఏల్-షేక్ (కాప్- 27)ఒప్పందంవరకు ప్రపంచ దేశాలు అనేక తీర్మానాలు చేశాయి. అందులో ముఖ్యమైనది భూ వాతావరణ ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక విప్లవం ముందున్న దాని కన్నా1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మించకుండా నియంత్రించాలి. ఇందుకు 2070 నాటికి భారత్ కార్బన్ ఉద్గారాలను నికర శూన్యస్థాయికి చేర్చాలి. ఈ లక్ష్యాన్ని అందుకోవడానికి 2025 నాటికి ఎలక్ట్రికల్ వాహనాల మార్కెట్ వాటా ఐదు శాతం,2030 నాటికి 30శాతం పెంచాలి. దీనికి దేశ రవాణారంగాన్ని క్రమేపి ఈ -మొబిలిటీకి మార్చాలి. సాంప్ర దాయ ఇంధనాలతో నడిచే వాహనాల స్థానే ఎలక్ట్రికల్ కార్లు, బస్సులు, ట్రక్కులు లారీలను



ప్రవేశపెట్టాలి. ఇది అంత సులభం కాదు. కారణం మామూలు డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాల ధరల కన్నా వీటిధర 80 శాతం అధికం. ఛార్జింగ్ సమస్యలు మైలేజీ పరమైన ఆందోళనలు సరేసరి. బ్యాటరీల దిగుమతి చేసుకోవడం కొనసాగినంత కాలం వాహనాల ధర అధికస్థాయి లోనే ఉంటాయి. బ్యాటరీలు దేశీయంగా తయారీకి అవసరమైన సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రభావశీలంగా ఎదగకపోతే పెట్రో లియం దిగుమతులతో భవిష్యత్తులో ద్రవ్యోల్బణం పెరుగుదల ఊహించని రీతిగా ఉండవచ్చు. మనదేశం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరోగ్యరంగంలో కోట్లపెట్టుబడులు పెట్టి సామాన్యులకు సైతం మంచి వైద్యం అందించడంలో ఎంతో విజయం సాధించింది. అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చినప్పుడు మెడికల్ టెక్నాలజీ, వైద్యపరికరాలలో స్వాలంబన విషయంలో మనమెంతో వెనుకబడిపోయాం. సింగపూర్, జపాన్, జర్మనీ వంటి దేశాలలో కృత్రిమ మేధా, రోబోటిక్స్‌ను ఉపయోగించి సంక్లిష్ట శాస్త్రచికిత్సలు చేస్తుంటే దేశంలో గ్రామీణ, పేద,మధ్యతరగతి ప్రజలకు రోగనిర్ధారణ పరీక్షలకై వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రైవేట్ వైద్యశాలలను పోషిస్తున్నారు. దీనికి కారణంగా వ్యవస్థీకృత వైఫల్యమే. ఆధునిక సాంకేతికతతో ఈ వైఫల్యాలను అధిగమించవచ్చు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రతివైద్య పరికరానికి ఒక గుర్తింపు నెంబరుతోపాటు బార్కోడుతో ట్యాగ్ చేయాలి.ఆస్పత్రులలోని పరికరాలన్నింటిని క్రిటికల్, నాన్ క్రిటికల్‌గా రెండు విభాగాలుగా చేయాలి. క్రిటికల్ పరికరాలను 24 గంటల్లో నాన్ క్రిటికల్ పరికరాలను ఏడు రోజుల్లోగా మరమ్మతులు పూర్తి చేయాల్సిందిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఖరారు చేయాలి. వైద్యపరికరాల నిర్వహణకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి డాష్ బోర్డును ఏర్పాటు చేయాలి. యాప్‌లో ప్రతి ఆస్పత్రికి ఒక లాగిన్ కేటా యించాలి. దేశం ఎదుర్కొనే మరో సంక్షోభం అడవుల విస్తీర్ణం తరిగిపోవడం. భారత అటవీసర్వే నివేదిక 2021 ప్రకారం దేశం అడవుల విస్తీర్ణం 80.9 మిలియన్ హెక్టార్లు. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 24.62శాతం మాత్రమే. అడవులు అంతరించిపోవడా నికి ప్రధానకారణం కార్చిచ్చులు. వాతావరణంలో మార్పుల మూలంగా అడవుల్లో కార్చిచ్చులు ఏర్పడి లక్షల ఎకరాల అడవిని ప్రపంచవ్యాప్తంగా దహించి వేస్తున్నాయి. మంటలు ఆర్పడం అంత సులభం కాకపోవచ్చు. అయినప్పటికీ ప్రాథమిక స్థాయిలో సాంకేతికత, కనెక్టివిటీతో మంటలను నియంత్రించవచ్చు. ఇలా ఎన్నిస్థానిక, జాతీయ సంక్షోభాలనైనా సాంకేతికత అనుసంధానంతో పరిష్కరించవచ్చు. అందుకు కావలసినది నిపుణులైన శ్రామికశక్తి నాణ్యమైన ఆధునిక సాంకేతికపరికరాలు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో శ్రామిక శక్తివాటా 68 శాతం. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలతోపోలిస్తే మనదేశ శ్రామిక శక్తి అగ్రస్థానంలో ఉంది. అయితే నిపుణులైన కార్మికులు మూడుశాతం మాత్రమే. ఒక యేడాదిలో వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసుకుని కళాశాల ఉంచి బయటపడుతున్న వారి సంఖ్య సుమారు 2.5 కోట్లమంది.ఇందులో 70వేల మంది మాత్రమే ఉద్యోగాలు లభించి జీవితంలో స్థిరపడుతున్నారు. మిగిలిన 1.8 కోట్ల మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇలా ప్రతి సంవత్సరం నిరుద్యోగలు సంఖ్య పెరుగుతూపోతే సహజ వనరులపై ఒత్తిడి పెరిగి జనాభా విపత్తుగా మారుతుంది. ఇటువంటి పరిస్థితి రాకుండా ప్రాథమిక పాఠశాల నుంచి ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలు అందించగల పాఠ్య ప్రణాళికను రూపొందించాలి. మాధ్యమికస్థాయి నుంచి పాఠశాలలు పరిశ్రమల మధ్యసమన్వయం పెరిగి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఇచ్చి పరిశ్రమలకు అవసరమైన శిక్షణను అందచేయాలి. ఉన్నత విద్యాసంస్థలలో ఇన్నోవేషన్ లాబ్స్ సంఖ్య భారీగా పెరగాలి.5జి టెక్నాలజీ సేవలు దేశ ప్రజలకు అందుబాటులోకివచ్చిన తర్వాత కూడా ప్రభుత్వపాఠశాలల్లో సుద్దముక్క, నల్లబల్ల విద్యాబోధన స్థానంలో ఇంటరాక్టివ్ స్మార్ట్ బోర్డర్స్ టీచింగ్ రావాలి. మార్కులు,ర్యాంకులు చట్రంలో ఇరుక్కుపోయిన మనవిద్యావ్యవస్థలో విద్యార్థులు నవతరం వైజ్ఞానం స్పృహను పెంపొందించే శిష్ట గురువులను ప్రభుత్వం నియమించాలి.విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని సృజనాత్మకతను పెంచి నైపుణ్యాలను నేర్పించే పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలి.దేశానికి మొత్తంజనాభాలో 20సంవత్సరాలు నిండిన వారు 42 శాతానికపైగా ఉన్నారు. వీరందరికీ అవసరమైన నైపుణ్యాలను నేర్పికార్మిక శక్తిగా తీర్చిదిద్దే బాధ్యత జాతీయనైపుణ్య అభివృద్ధిసంస్థ తీసుకోవాలి.అప్పుడే భారత యువత సాంకేతిక విజ్ఞాన రంగంలోనవీన విప్లవం సృష్టిస్తుంది. ●



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం, 21 మే, 2023


# తీవ్ర ఆరోగ్య సమస్యలను సెలిబ్రిటీలు బయటకు వెల్లడించడం సమాజానికి మేలే చేస్తుందంటున్న ఆరోగ్య నిపుణులు



## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

హఠాత్తుగా ఓ సెలిబ్రిటీ తాను ఫలానా వ్యాధితో బాధపడుతున్నానని అభిమానులు ఆశీస్సులతో త్వరలో కోలుకుంటానని సోషల్ మీడియా ద్వారా చెప్పడం నేడు సాధారణ విషయంగా మారింది ట్విట్టర్ ఫేస్‌బుక్కు ఇన్‌స్టాగ్రామ్ వంటి సమాజిక మాధ్యమాలు లేని రోజుల్లో కూడా ప్రసిద్ధ హాలీవుడ్ నటులు లేదా ప్రముఖ క్రీడాకారులు తమ తీవ్ర ఆరోగ్య సమస్యల గురించి ప్రకటనల ద్వారా ప్రజానీకానికి వెల్లడించడం తెలిసిన విషయమే సినీ క్రీడా వినోద రంగాల్లోని వారు ఇంకా రాజకీయాల్లో ఉన్నవారు తమను తీవ్ర అనారోగ్యం పీడిస్తోందని తెలిసిన వెంటనే ఆ విషయం వెల్లడిస్తున్నారు. సున్నితమైన ఆరోగ్యానికి పీడిస్తోందనీ తెలిసిన వెంటనే ఆ విషయం వెల్లడిస్తున్నారు. సున్నితమైన ఆరోగ్యానికి సంబంధించిన అంశాన్ని దాచిపెడితే విషయం దాగదు సరికదా అనేక పుకార్లకు దారితీస్తుందని పాశ్యత్యప్రపంచంలో భారతదేశంలో కోట్లాది ప్రజలకు తెలిసిన సెలిబ్రిటీలు తమకు ప్రాణాంతక జబ్బు వచ్చిందని వైద్యులు పరీక్షించి చెప్పగానే సోషల్ మీడియా ద్వారా ఆ సంగతి ప్రజలకు చేరవేయడం ఈ మధ్య మరీ ఎక్కువైంది. దీనివల్ల ప్రజాజీవితంలో దాపరికం లేకుండా బతకాడానికి వీలవుతుంది తాము ఎల్లప్పుడూ చల్లగా ఆనందంగా జీవించాలని కోరుకునే అభిమానులకు, ప్రజలకు తెలియకుండా ఎలాంటి ఆరోగ్య రహస్యాలు దాచుకోకోడదనే మిగతా 7లో

# ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి కొరకు ఏర్పాట్లు

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి**



విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన మీటింగ్‌లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. విశాఖ కలెక్టరేట్ కార్యాలయంలో విశాఖపట్నంలో ఉన్న ప్రస్తుత ఫిషింగ్ హార్బర్‌ను రూ. 152 కోట్లతో ఆధునీకరణకై కేంద్రప్రభుత్వం నుంచి ఆమోదం పొంద నిధులు విడుదల కాగా రూ. 152.00 కోట్లతో తయారు చేసిన డిపిఆర్ ప్రకారం మిగతా 7లో

# చంద్రబాబు... ఉత్తరాంధ్ర మీద ఎందుకు పగబట్టావు?

- ఏపీ బ్రాండ్ ఇమేజ్ ఎందుకు దెబ్బతీస్తున్నావ్
- ప్రజలు త్యాగాలు చేస్తే యోగాలు భోగాలు నువ్వు అనుభవిస్తావా? - విస్సన్నపేట కుంభకోణంపై నువ్వు విసిరిన సవాలును స్వీకరిస్తున్నా! - అరసెంటు భూమి క్షమించినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా!
- లేకుంటే నీ కొడుకును రాజకీయాల నుంచి తప్పిస్తావా?

: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



7లో

# కస్తూరి బా గాంధీ బాలికల కళాశాల ప్రారంభించిన డిప్యూటీ సీఎం





విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని జి కోత్తపల్లి గ్రామంలో కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 1.60 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బాలికల కళాశాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. విద్యాలయంలో మరిన్నీ అదనపు సౌకర్యాల కోసం సదరు అధికారులను ఆదేశించగా వారు నిర్మాణ పనులు త్వరితగతిన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆర్.సుధారాణి, పలువురు అధ్యాపకులు, ఎస్ఎంసి చైర్పర్సన్ పి.అర్జున్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లకు 39 లక్షల జరిమానా

**62 కేసులు నమోదు : జేసీ విశ్వనాధన్**



7లో

# పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు కమిటీ

- రెండు నెలలకు ఒకసారి సమావేశం
- 15 రోజుల్లో అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పనులు ప్రారంభం

: సిఐఐ ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్




7లో

# కాటేసిన వివాహేతర సంబంధం

*నిండు నూరేళ్ల జీవితాలను.. క్షణిక సుఖాలనిచ్చే వివాహేతర సంబంధాలతో విచ్ఛిన్నం చేసుకొంటున్నారు. మూడు ముళ్ల బంధంతో ఒక్కటవ్వడానికంటే.. అక్రమ సంబంధాలపైనే మోజు చూపుతున్నారు. పరాయి వాళ్లపై వ్యామోహం పెంచుకొని పండంటి నూరేళ్ల జీవితాలను ముళ్లదారిగా మార్చుకొంటున్నారు. భార్యాభర్తల మధ్య వచ్చే మనస్పర్ధల సాకుతో వేరొకరితో శారీరక సుఖాల వైపు మళ్లుతున్నారు. ఇదే తరహాలో విశాఖలో ఓ జీవితాన్ని వివాహేతర సంబంధం కాటేసింది. తన ప్రియురాలు వేరొకరితో సన్నిహితంగా ఉండడాన్ని భరించలేక.. ప్రియురాలి గొంతు నులిమి ఘాతుకానికి ఒడిగట్టాడో ప్రియుడు*




- ప్రియురాలి గొంతు నులిమి హత్య చేసిన ప్రియుడు
- మృతురాలికి గతంలో వివాహం జరిగి భర్తతో విడిపోయిన వైనం
- పరవాడలో ఓ రూమ్‌లో ప్రియుడితో సహజీవనం
- మృతురాలు మరలా ప్రియుడి స్నేహితునితో సాన్నిహిత్యం
- ప్రియురాలి ప్రవర్తన సహించలేకపోయిన ప్రియుడు
- మాట్లాడుకుందామని బీచ్‌కి రప్పించి ప్రియురాలిని హతమార్చిన ప్రియుడు





7లో



# ప్రతీ పేదవాడికి ఇల్లు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలోనే ఇస్తాం : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

## పాత గాజువాక కూడలిలో వైసీపీ నాయకుల నిరసన



7లో

# విద్యుత్ శాఖ డీఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

**భారీగా బయటపడిన ఆస్తి పత్రాలు, బంగారం**



7లో

# శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం హుండీల లెక్కింపు




విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

బురుజుపేటలోని శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీలను లెక్కించారు. మార్చి 31 నుంచి మే 20వ తేదీ వరకు 50 రోజులకు గాను హుండీలను శనివారం లెక్కింపుగా రూ. 36,74,527 నగదు, 73,200 గ్రాముల బంగారం కిలో 220 గ్రాముల వెండి విదేశి కరెన్సీ లభ్యమైంది ఈ కార్యక్రమంలో ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి కె.శిరీష ధర్మకర్తల బొదిలపాటి సత్యరూపవాణి ఆలయ సహాయకార్యనిర్వహణాధికారులు వి.రాంబాబు, కె.తిరుమలేశ్వరరావు, ఆంజనేయస్వామి దేవస్థానం ఈఓ ఏ.జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టం విలువ నాకు తెలుసు

- మండుటెండలో కూలీలతో కలిసి పనిచేయడం నా అదృష్టం

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



7లో



## యలమంచిలి మున్సిపాలిటీలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు ప్రారంభం



యలమంచిలి, మే 20 ప్రభాతవార్త

ఎలమంచిలి పురపాలక సంఘం పరిధిలో శనివారం స్వచ్ఛాభారత్ మిషన్ 2.0మేరా లైఫ్‌మేరా స్వచ్ఛపహర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం ఎలమంచిలి మున్సిపాలిటీలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను వైస్‌చైర్మన్ ఆరేపుగుప్తా, బెజవాడనాగేశ్వరరావు ఇంచార్జికమీషనర్ ప్రభాకర్ సమక్షంలో పాతరైతుబజార్ వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉద్దేశ్యం వినియోగంలో లేనటువంటి ప్లాస్టిక్‌వస్తువులు దుస్తులు పాతపుస్తకాలు అట్టలు అలాగే పాదరక్షలను సేకరించి వాటిని తిరిగి వినియోగించే విధంగా చేయడం పైన తెలిపిన వస్తువులను ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చే విధంగా ప్రోత్సహించడం స్వచ్ఛవాలంట్రీల సహాయంతో వాటిని సేకరించడం తద్వారా పునర్వినియోగ వస్తువులు తిరిగివాడుకలోనికి తీసుకువచ్చే విధంగా చేయడం పర్యావరణాన్ని పరిరక్షించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశంగా తెలియచేసారు. నేడు 20 నుంచి వచ్చేనెల జూన్ 5వ తేదీవరకూ ఈ కార్యక్రమం నిర్వహించడం ఉంటుందన్నారు. శానిటేషన్ ఇన్సుపెక్టర్ పల్లాశ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెప్మాసీఎంఎం పద్మ, మెప్మా సిబ్బంది శానిటేషన్ సెక్రటరీలు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధికుక్కల వీరంగం

### కుక్కల నుంచి కాపాడాలంటున్న ప్రాంతవాసులు

యలమంచిలి, మే 20 ప్రభాతవార్త



యలమంచిలి పాతసినిమాహాలు వెనుకగల నెహ్రూనగర్‌లో వీదికుక్కలు హల్‌చల్‌చేస్తూ ప్రాంతవాసులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. కాలినడకన వెళుతున్న బాటసారులు గుంపులుగా ఉన్న వీదికుక్కలను చూసి హడలిపోతున్నారు. మమ్మల్నిమీరేమిచేయలేరన్నట్లుగా యధేచ్ఛగా సంచరిస్తూ తిరుగుతున్న ఈవీదికుక్కలనుండి రక్షణ కల్పించాలంటూ పదేపదే మున్సిఫల్ చైర్మన్, అధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్ళినా ఎటువంటి స్పందన లేకపోవడంతో ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళల్లో విదులు నిర్వహించి తిరిగి వస్తున్న ఉద్యోగస్థులను వెంబడిస్తుంటే తారెత్తిపోతున్నట్లు చెపుతున్నారు. కక్కులు కరవడం వల్ల వచ్చే రాబిస్‌వంటి వ్యాదుల పట్ల ముందుగా ఊహించుకుంటేనే గొంతు తడారిపోతుందంటున్నారు. కుక్కలు గాయపరుస్థాయోమోనన్న ఆలోచనలకు సగంప్రాణం పైకే పోతుందంటున్నారు. ప్రభుత్వం కుక్కలను పట్టుకునేందుకు గతంలో తీసుకున్న చర్యలు ప్రస్తుతం కానరావడం లేదంటున్నారు. ప్రజలకు కుక్కలవల్ల ఏర్పడిన భయాందోళనలపట్ల పట్టించుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉండిపోతున్నారని అంటున్నారు. ఇప్పటికే అనేకమార్లు కుక్కలబెడద తొలగించాలని విన్నవించుకున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఇక ఉపేక్షించకుండా జిల్లాకలెక్టర్ దృష్టికి సమస్య తెలియచేయనున్నట్లు బాదితులు తెలియజేశారు.

## స్వామివారిని దర్శించుకున్న ఆర్టీఐ కమిషనర్



పెందుర్తి మే 20 ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఆర్టీఐ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఇఓ వి.శ్రీనివాసరావు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చెక్కలమిల్లుల్లో పనిచేసే కార్మికులకు అనారోగ్యం వస్తే బాధ్యులు ఎవరు

**- పట్టించుకోని పారెస్టు అధికారుల నిర్లక్ష్యం - మిల్లుల్లో సేఫ్టీప్రికాషన్సుఎక్కడ- కూలీలకు అంతుచిక్కని వ్యాధులు వచ్చే అవకాశాలు**

పాయకరావుపేట, మే 20 ప్రభాతవార్త



పాయకరావుపేటలో సుమారు 7వరకూ చెక్కల మిల్లులు ఉన్నాయి. ఈమిల్లుల ద్వారా లేబర్సు ఉపయోగించుకుని మిషన్ల సహాయంతో పెద్దపెద్ద దిమ్మలను చెక్కలుగా కోస్తారు. ఈచెక్కలు కోసేటప్పుడు అందులో పనిచేసే కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఈ జాగ్రత్తలు పాటించే విధంగా మిల్లులో యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఫారెస్టు డిపార్టుమెంటు కొన్ని నిబంధనలు విధిస్తుంది. కూలీలు చెక్కలు కోసేటప్పుడు విపరీతంగా ధూళివస్తుంది. ఆధూళి కళ్ళల్లోనికి ముక్కుల్లోనికి శరీరంలోని వేరే అవయవాలకు వెళ్ళకుండా కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈజాగ్రత్తలకు సంభందించిన పరికరాలు యాజమాన్యం అందించాలని తెలిసింది. యాజమాన్యం అందించిన వస్తులో కూలీల ఆరోగ్యం పాడవకుండా ఫారెస్టుడిపార్టుమెంటు తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఫారెస్టుఅధికారులు ఎప్పటికప్పుడు విజిటేషన్ సామిల్లులో పనిచేసే కూలీలు చెక్కదిమ్మలు కోసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా పరిశీలించాల్సిన అవసరం ఉంది.



అయితే మిల్లుల యాజమాన్యంతో ఉన్న ఒప్పందాలతో మిల్లు యాజమాన్యం ఏమీ అనలేక ఫారెస్టుఅధికారులు మౌనంగా ఉండిపోతున్నారు. ఫారెస్టుఅధికారులు మౌనంగా ఉండిపోయిన వారి ఆరోగ్యానికి ఎలాంటిలోటూ ఉండదు. కానీరోజువారి కూలీతో బతికే కూలీ బతుకు చెక్కమిల్లు దుమ్ము ద్వారా వచ్చేదూళి కారణంగా బ్రతుకు ఛిదరమవదానికి అవుపోతుంది. కొంతమందికి ఈదుమ్ము లివర్లో వెళ్లి లివర్ కంప్లైంటు వచ్చి లక్షలు ఖర్చుపెట్టుకున్నా పనిపోతున్నట్లు భోగట్ట. ఆదేవిధంగా మరికొంతమందికి రకరకాల ఆరోగ్యసమస్యలు తలెత్తుతున్నాయి. తక్షణమే ఫారెస్టుఅధికారులు సామిల్లులనుఎప్పటికప్పుడు తనిఖీలుచేసి అందులో పనిచేసే కూలీలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మిల్లుయాజమాన్యాలతో మాట్లాడి వారికి పరికరాలు ఇప్పి తద్వారా మిల్లులో పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మిల్లులో ఎలాంటి అగ్నిప్రమాదాలు సంభవించకుండా ఫైర్‌సేఫ్టీ ప్రీకాషన్స్ తీసుకోవాలి. అటువంటి సేఫ్టీ ప్రీకాషన్సు పాయకరావుపేటలో ఏసామిల్లు తీసుకోలేనట్లు తెలిసింది. చెక్కలు కాబట్టి ఏమాత్రం చిన్నమంట తగిలిన ఇట్టేకాలిపోయి పెద్దఎత్తున మంటలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడున్న సామిల్లులో అన్ని ఇళ్ళమధ్య ఉన్నాయి. ఇప్పటికే ఈసామిల్లుల ద్వారా వచ్చే దూళికల్ల సామిల్లుల పరిసరప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలు దుమ్ముదూళితో ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి మిల్లు పరిసరప్రాంతాలలఖ్యమీదకు దుమ్ముదూళి వెళ్లకుండా మిల్లు యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ అలాంటి జాగ్రత్తలు తీసుకోవడంలేదు. దీంతో పరిసరప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్రక్క ఈసమస్య మరోప్రక్క ఇళ్ళమధ్య ఉన్న సామిల్లులవల్ల సేఫ్టీప్రీకాషన్స్ విషయంలో నిర్లక్ష్యం తదితర కారణాలతో ఏసమయంలో ఏప్రమాదం సంభవిస్తుందో అని ఒకప్రక్క కూలీలు మరోప్రక్క మిల్లు పరిసర ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. ఫారెస్టుఅధికారులు తక్షణమే ఈసమస్యపై దృష్టిసారించి చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వాలంటీర్ ఖాళీల నియామక ప్రక్రియ

పాయకరావుపేట రూరల్, మే 20 ప్రభాతవార్త

పాయకరావుపేట గ్రామపంచాయితీ పరిధిలో ముగ్గురు వాలంటీర్ ఖాళీలకు సంభందించిన నియామకప్రక్రియ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సాంభశివరావు తెలియచేసారు. వీరిలో ఓసి1, బిసి1, ఎస్సీ1గా రిజర్వేషన్‌లవారిగా ఉన్న ఖాళీలు భర్తీచేసేందుకు నిబంధనలు ప్రకారం ఎంపిక చేపట్టడం జరగనుందన్నారు. ఈనెల 23 నుండి 24వ తేదీవరకూ ధరఖాస్తుస్వీకరణ ఉంటుందని తదుపరి 25వ తేదీన ధరఖాస్తుపరిశీలన, 26వతేదీన మౌఖికపరీక్ష, 27వ తేదీన వాలంటీర్ల ఎంపిక వివరాలు తెలియచేయడం 28వ తేదీన వాలంటీర్ల నియామకపు ప్రక్రియ ఉంటుందని ఎంపీడీఓ సాంబశివరావు తెలియచేసారు.

## ఆరోగ్యం పట్ల విద్యార్థులకు యోగాసనాలు



పాయకరావుపేట, మే 20 ప్రభాతవార్త

వేసవివిజ్ఞానశిబిరం శిక్షణాకార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట శాఖాగ్రంధాలయంలో శనివారం విద్యార్థులకు యోగాభ్యాసం క్లాసులు శ్రీనివాసరాజు నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే సూర్యనమస్కారాలు చేయించారు. శరీరంలో భాగాలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన యోగాసనాలను వేయించారు. స్పోకెన్ ఇంగ్లీషుపట్ల సీతారామయ్య అవగాహన కల్పించారు. భగవద్గీత, తెలుగుపద్యాల పట్ల అప్పలనాయుడు విద్యార్థులకు తెలియచేసారు. విద్యార్థులకు జనరల్‌నాలెడ్జ్ పట్ల సీతారామమూర్తి తెలియచేసారు. గ్రంధాలయ ఇంచార్జి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణాశిబిరం కార్యక్రమంలో 30మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో సత్తాచాటిన సువర్ణలక్ష్మి



### స్టేట్ ర్యాంకులో 2349 మెరుగైన ఉత్తీర్ణత

పాయకరావుపేట, మే 20 ప్రభాతవార్త

పాలిసెట్ 2023 ఫలితాలలో పాయకరావుపేట పట్టణ లింగాలకోలనీకి చెందిన కస్తూరి సువర్ణలక్ష్మి స్టేట్‌ర్యాంకులో 2349 మెరుగైన ఉత్తీర్ణతా ఫలితాలు సాధించింది. పదవ తరగతిలో కూడా కష్టపడికాకుండా ఇష్టపడి చదివి 579 మార్కులతో అందరి ప్రశంసలు అందుకుంది. తాను పాలిసెట్‌లో 2349 ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు రాంబాబు పుష్ప ప్రోత్సాహం ఎంతో ఉందని పాలిసెట్ ప్రతిభవిద్యార్థిని కస్తూరి సువర్ణలక్ష్మి తెలిపారు. సువర్ణలక్ష్మి మెరుగైన ఉత్తీర్ణతా ఫలితాలు సాధించడం పట్ల తోటివిద్యార్థులు అభినందించారు.

## రూ.15 కోట్లు విలువైన ఉపాధిహామీ పనులు ప్రారంభం : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త



2023.. 24సం. ఉపాధి హామీ పనుల కల్పనలో భాగంగా రూ.30 కోట్లు విలువైన పనులకు ప్రతిపాదనలు పంపించి మొదటి విడతగా రూ.15 కోట్లు విలువైన 2900 పనులు చేయనున్నట్లు రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ శనివారం తెలిపారు. భూమి అభివృద్ధి పనులు, రాతికట్టడాలు, పంటకాలువలు, చెరువులు, మట్టిరోడ్లు, గృహ నిర్మాణ పనులు, మండలంలో 85 మంది గిరిజన రైతులకు చెందిన 99 ఎకరాల్లో చేపట్టనున్న జీడిమామిడి తోటల పెంపక పనులు వంటివి చేయనున్నట్లు ఏపిఓ అన్నారు. ప్రస్తుతం మండలంలో 70 రకాలు ఉపాధిహామీ పనులు జరుగుతుండగా రోజూ 5వేల మంది వేతనదారులు పనులకు వస్తున్నారని ఏపిఓ వెల్లడించారు.

## రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లును తొలగించిన పోలీసులు



రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త

శనివారం సాయంత్రం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామశివారున చికెన్‌షాపు ప్రాంతంలో 516 ఈ జాతీయ రహదారిపై చెట్లు అడ్డంగా పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలిసిన వెంటనే రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆ ప్రాంతానికి చేరుకుని యువకులు, పోలీసులు కలిసి చెట్టును తొలగించడం జరిగింది. తిరిగి రాకపోకలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, వైకాపా నాయకులు దాట్ల వెంకటేష్‌రాజు, యువకులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవ ఉత్తమ సేవారత్న అవార్డు అందుకున్న రమణ

చింతపల్లి, మే 20, ప్రభాతవార్త




ఆపద్బాందవ సేవ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. మధుసూదనరావు చేతులు మీదుగా అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ధూనబోయిన రమణ అన్నారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ఎవియస్ కళ్యాణ మండపంలో ఈనెల 18 తేదీన సేవ ట్రస్ట్ మూడో వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లికి మండలకేంద్రానికి చెందిన సమాజ సమాజ సేవకుడు, జిల్లా కాపు సంక్షేమ సంఘ అధ్యక్షులు దూనబోయిన రమణకు ఆపద్బాంధవ ఉత్తమసేవా రత్న పురస్కార అవార్డుని ఇచ్చిశాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు విశిష్ట సేవలందించినందుకు తనకు తగిన గుర్తింపు లభించిందన్నారు. ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ రవికిరణ్, పలువురు వైద్యాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

## కేంద్ర, రాష్ట్రాల్లో అభివృద్ధిని విస్మరించిన బాజపా, వైకాపాలు



చింతపల్లి, మే 20, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్రాల్లో బిజెపి వైకాపా ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకరమణ ఆరోపించారు. చింతపల్లిలో పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆపార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలిసిముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ పరిపాలనలో అభివృద్ధి 90 యేళ్ళలో వెనుకబడిందన్నారు. ఆర్.యస్.యస్, బజరంగ్‌దళ్ పేరిట కులమతాల మద్య చిచ్చురగిలించి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుందన్నారు. మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట గిరిజన ప్రాంతం జిల్లా ఏర్పడినప్పటికీ అభివృద్ధి విషయంలో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉందన్నారు. నేటికీ వందలాది గిరిజన గ్రామాలకు రహదారి, రవాణా సౌకర్యం లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అని ఆరోపించారు. మన్యంలో మైనింగ్‌ను కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులు ఇరువాడ దేముడు, సుంకరి విష్ణుమూర్తి, దీసరి బీమలమ్మ, జిల్లా సమితి సభ్యులు కూడా రాధాకృష్ణ, ఇంగువ రామారావు, సతీష్, ఏఐటియుసి నాయకుడు అమర్, జల్లి రాజుబాబు పాల్గొన్నారు.

## పెద్దనోటు పాయె....

నక్కపల్లి పారిశ్రామికం, మే 20 ప్రభాతవార్త



రెండువేల రూపాయల నోట్ల రద్దు గ్రామీణప్రాంతంలో పెద్దగా ప్రభావం చూపించలేదు. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండువేల రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడంతో తమ దగ్గర తక్కువ మొత్తంలో నోట్లు ఉన్నవాళ్లు శనివారం నుంచి బ్యాంకులకు వెళ్లి మార్చుకుంటున్నారు. వాస్తవానికి గత నాలుగేళ్లనుంచి రెండువేల నోట్లు పెద్దగా చలామణిలో లేవు. అరకొర నోట్లతో బ్యాంకుల్లో కూడా లావాదేవీలు జరుగుతున్నాయి. గతంలోవెయ్యి, అయిదువందల నోట్ల రద్దు ప్రకటనలు ఒక సంచలనం. అప్పట్లో వెయ్యి, అయిదువందల నోట్లు బ్యాంకుల్లో జమచేయడానికి జనం పరుగులు పెట్టారు. ఇళ్లవద్ద కోట్లు, లక్షల్లో దాచుకున్న వాళ్లయితే నోట్లను మార్చుకోవడానికి నానా అవస్థలు పడ్డారు. కొంతమంది పెద్దయెత్తున నోట్లను కాల్చివేసారన్న ప్రచారంవిస్తృతంగా జరిగింది. రెండువేల రూపాయల నోట్లు రద్దులో అటువంటి పరిస్థితులు లేవు. రెండువేల రూపాయలనోట్లు చలామణిలో ఉండవన్న ప్రచారం గత నాలుగేళ్లనుంచి ఉంది. దీంతో తమవద్దకు బ్యాంకులు, ఇతర లావాదేవీల్లో వచ్చిన నోట్లను ఆదరాబాదరాగా బ్యాంకులకు వెళ్లి మార్చుకునేవారు. రిజర్వ్‌బ్యాంకు రెండువేలరూపాయల నోట్లు రద్దుచేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ జనంలో పెద్దగా స్పందనలేదు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని బాలదేవ్ విజ్ఞప్తి




అరకులోయ, మే 20, ప్రభాతవార్త

అరకులోయ లో వచ్చే నెల జూన్ 8,9 వ తేదీల్లో జరగనున్న గిరిజన సంఘం 8 వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా గిరిజన సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ , ఉపాధ్యక్షులు పి సూర్యనారాయణ, నాయకులు కె మగ్గన్న కోరారు. శనివారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ అరకులోయ లో గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను వచ్చే నెల 8,9 వ తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు భాగస్వామ్యం చేయాలని బావిస్తూ మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలనుకునే వారు తమ జట్లు పేరును ఈనెల 21 నుంచి 26వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, ఒక్కో జట్టు ఎంట్రీ ఫీజు 1500 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. వివరాలకు టి సూర్యనారాయణ (7989488058), కె మగ్గన్న (9490679179) అనే నెంబర్లు ను సంప్రదించాలని కోరారు. టోర్నమెంట్‌లో మ్యాచ్‌లు జూన్ మొదటి వారంలో ప్రారంభం కానున్నట్లు వారు తెలియజేసారు.

## హాట్ హాట్‌గా ఇంటర్ సీటు...



నక్కపల్లి పారిశ్రామికం, మే 20, ప్రభాతవార్త

మా పెద్దమ్మాయి మీకాలేజీలోనే ఇంటర్ చదివింది..నా కొడుక్కి కూడా సీటివ్వండి..అంటూ ఓ తల్లి కాలేజీ ప్రిన్సిపాల్‌కు వేడుకోలు..లేదమ్మా సీట్లు ఫుల్ ఈ ఏడాదికి ఏదో ఒక కాలేజీలో చదివించేయండి..వచ్చే ఏడాది చూద్దాం. ఇదీ ప్రిన్సిపాల్ సమాధానం. తమపిల్లలను ఇంటర్‌లో చేర్పించడానికి తల్లిదండ్రుల పాట్లివి. ఈ ఏడాది ఇంటర్ పరీక్షల్లో విజయదుంధుభి మోగించిన ప్రైవేట్‌కళాశాలల్లో చేరడానికి విద్యార్థులు పోటెత్తుతున్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్లు నెలరోజుల క్రితమే పూర్తయ్యాయి. ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసీ, ఎంపీసీతో ఇతర కోర్సుల్లో అడ్మిషన్ల కోసం కార్పొరేట్ సంస్థలతోపాటు పలు కాలేజీల్లో ఇప్పటికీ అడ్మిషన్లు నిర్వహించారు. అడ్మిషన్ టెస్ట్‌లో మార్కుల ఆధారంగా కాలేజీల్లో సీట్లను కేటాయిస్తున్నాయి. అడ్మిషన్ టెస్ట్‌లపై యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిసారిస్తున్నాయి. అడి ్మషన్ టెస్ట్‌ద్వారా యాజమాన్యాలకు దండిగానే ఆదాయం వస్తోంది. ఒక్కొక్క విద్యార్థికి అడ్మిషన్ టెస్ట్ నిర్వహించడానికి రు.500ల పైబడే యాజమాన్యాలు వసూలు చేశాయి. ఒక్క అడ్మిషన్ టెస్ట్‌లద్వారా యాజమాన్యాలకు లక్షల్లో ఆదాయం సమకూరుతోంది. ఎంపీసీ గ్రూపులో ఐఐటి, ఐఐటి అడ్వాన్స్‌డ్ విభాగం, బైపీసీ గ్రూపులో నిట్‌కు సంబంధించి ఇప్పటికే అన్ని ప్రైవేట్ కళాశాలల్లో క్లాసులు కూడా ప్రారంభమయ్యాయి. ఇంటర్‌లో అడ్మిషన్ కోసం నిర్వహించిన పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా పలువురు విద్యార్థులు యాజమాన్యాలు రాయితీలు కూడా ఇస్తున్నాయి. అడ్మిషన్ టెస్ట్‌లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు పేరున్న కళాశాలల్లో చేరడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోగా అడ్మిషన్ టెస్ట్‌లో అంతంత మాత్రంగా మార్కులు వచ్చిన తల్లిదండ్రుల అవస్థలు వర్ణనాతీతం. తమ పిల్లలకు మంచి కళాశాలల్లో సీటు దక్కించుకోవడానిక కళాశాలలవద్ద పడిగాపులు పడుతున్నారు. యాజమాన్యాల కాళ్లావేళ్లా పడి తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో చేర్పిస్తున్నారు. ఫీజు ఎంతయినా కట్టేస్తాం. సీటు మాత్రం ఇప్పించండంటూ ప్రాధేయపడుతున్నారు. కాలేజీల్లో సీటు దక్కించుకోడానికి ఆప్రాంతంలో ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను పలువురు తల్లిదండ్రులు ఆశ్రయిస్తున్నారు. పలు కళాశాలల యాజమాన్యాలు మాత్రం తమ కాలేజీల్లో హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టేసాయి. రాష్ట్రవ్యాప్తంగా బ్రాంచిలు ఉన్న కాలేజీ యాజమాన్యాలు మాత్రం ఏదో ఒక బ్రాంచిలో చదువుకోడానికి అవకాశం ఇస్తున్నాయి.

## లోకేష్‌ను సన్మానించిన బైరా దిలీప్ సోదరుడు



నక్కపల్లి, మే 20 ప్రభాతవార్త

పాదయాత్ర ప్రస్థానంలో వందరోజులు పూర్తిచేసుకున్న సంధర్భంగా లోకేష్‌ను కలిసి బైరాదిలీప్ సోదరుడు బ్రహ్మనాయుడు అభినందనలు తెలియజేశారు. నంద్యాల పాదయాత్రలో ఉన్న లోకేష్‌ను అనకాపల్లినుంచి వచ్చిన బ్రహ్మనాయుడు కలిసి సన్మానం చేసారు. ఈ సంధర్భంగా వారికి ఒక మెమొంటోను కూడా అందజేశారు. అనకాపల్లి ఎంపీగా టిడిపి తరుపున బైరాదిలీప్ చక్రవర్తి పోటీచేస్తారని ఇప్పటికే ప్రచారం జరుగుతుంది. ఆయన తరుపున ఆ ప్రాంతంలో బ్రహ్మనాయుడు గ్రౌండ్ వర్కు చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే బ్రహ్మనాయుడు అండ్‌టీమ్ లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్టు సమాచారం. దీంతో అనకాపల్లి రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. బైరాదిలీప్ చక్రవర్తి టీమ్ ఇప్పటికే పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీనియోజకవర్గాల్లో పర్యటించింది. అన్ని సామాజికవర్గాల ముఖ్యులను కలిసి మద్దతు కోరినట్లు కూడా తెలుస్తోంది. తెలుగుదేశంతో పాటు జనసేనవర్గాలను కూడా కలిసి పార్లమెంటు నియోజకవర్గం డైనమిక్సుపై కసరత్తుచేస్తున్నారని సమాచారం. బైరాదిలీప్ కాపుసామాజికవర్గం కావడం అడ్వాంటేజ్, అందుకే టిడిపి ఆయనవైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. పైగా ఎడ్యుకేటెడ్, పారిశ్రామికవేత్త కూడా కావడంతో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులకు కూడా యాడెడ్ అవుతుందని చెప్పుకుంటున్నారు.

## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న జబర్దస్త్ నటి యోద కుటుంబం

నక్కపల్లి, మే 20 ప్రభాతవార్త



ప్రసిద్ధపుణ్యక్షేత్రం నక్కపల్లి మండలం గ్రామంలో గరుడాద్రిపర్వతంపై స్వయంవ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామి వారిని ఈటివి జబర్దస్త్ నటి యోద కుటుంబం శనివారం ఉదయం సందర్శించారు. వీరు ముందుగా కొండపైఉన్న కల్కివేంకటేశ్వరస్వామి మూలవిరాట్‌ను దర్శించారు. అనంతరం కొండదిగువునగల ఆలయక్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఆలయఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, పీసపాటి వెంకటశేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిదిలో అర్చకులు వీరికి ఆశీర్వాదం శేషవస్రాలు స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నటియోద తండ్రి నటుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో ఒకసారి ఉపమాక వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అనంతరం నూతన గృహ నిర్మాణం స్వామిఎరి దయతో పూర్తిచేయడం జరిగి ఇటీవలే నూతన గృహ ప్రవేశం చేసుకోవడం జరగడం కేవలం ఉపమాక వేకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో మాత్రమే జరిగిందని అందువల్ల ఈరోజు మరలా స్వామివారిని కుటుంబసభ్యులత కలిసి సందర్శించడం జరిగిందని చెప్పారు. ఉపమాక వేంకటేశ్వరస్వామి చాలా మహిమగల వార ఆయన ఆశీస్సులు అందరిపై ఉండాలని పార్థించడం జరిగిందన్నారు.

## కేజీహెచ్ చిన్న పిల్లల వార్డును సందర్శించి ఆర్దిక సహాయం చేసిన చెట్టి వికాస్



అరకులోయ, మే 20, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లోని చిన్నపిల్లల వార్డును శనివారం మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చెట్టి వికాస్ సందర్శించారు. అలాగే అక్కడ మూత్రపిండము వ్యాధితో భాదపడుతూ చికిత్స పొందుతున్న అనంతగిరి మండలం వైసిపి పార్టీ యువజన విభాగం అధ్యక్షులు, వాలంటీర్స్ యూనియన్ అధ్యక్షులు, గిరిజన మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్టు కో ఆర్డినేటర్ జన్ని విశ్వనాథం తనయుడు జన్ని మోక్షజ ఆరోగ్య పరిస్థితులను ప్రత్యేకంగా తెలుసుకుని, వారి యొక్క ప్రత్యేక అవసరార్థం ఆర్థిక సహాయాన్ని అందించి తన వితరణను, గిరిజనుల మీద ఉన్న ప్రేమను చాటుకున్నారు. అదే విదంగా అక్కడే చికిత్స పొందుతున్న కొత్తూరు పంచాయతీ డెంసరై గ్రామానికి చెందిన వాలాసి అశ్విన్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, సకాలంలో ఆరోగ్యంగా ఇంటికి చేరుకుంటారని చెప్పారు. కెజిహెచ్ ను సందర్శించిన వారిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం (పిహెచ్‌డి) విద్యార్థి చెండా వన్యాపాల్ ఉన్నారు.

## సాయి స్వాస్థ్య డబ్ల్యూసి ఉచిత ఆరోగ్య సేవలు వినియోగించుకోండి

**ఏఎస్ఆర్ జిల్లా పద్మశాలి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు - గెడ్డం నరసింగరావు**

అరకులోయ, మే 20, ప్రభాతవార్త



విశాఖ లోని ఎంవిపి కాలనీ వద్ద ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్న సాయి స్వాస్థ్య వెల్‌నెస్ సెంటర్ ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని వైసీపీ అల్లూరి జిల్లా పద్మశాలి, చేనేత విభాగం (బిసి) జిల్లా అధ్యక్షులు గెడ్డం నరసింగరావు కోరారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సాయి స్వాస్థ్య వెల్‌నెస్ సెంటర్ ఆరోగ్య కేంద్రం పీడియాట్రిక్ కార్డియాలజీ, ప్రసూతి-తల్లి మరియు బిడ్డ మరియు గర్భిణీ స్త్రీలు పరీక్ష (ఒబెస్ట్రిక్స్ మరియు గైనకాలజీ) అలాగే 2 డి ఎకో, అల్ట్రాసౌండ్, ఈసిజి తదితర సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో సేవలు పొందాలనుకునే వారు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య అపాయింట్ మెంట్ తీసుకోవాలన్నారు. వివరాలకు 8500096850 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## పారిశుధ్య కార్మికుల పోరాటానికి సిపిఎం, సిఐటియు మద్దతు

**సమస్యలు పరిష్కరించాలని రామారావు, పోతురాజు డిమాండ్**



అరకులోయ, మే 20, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గ కేంద్రమైన అరకులోయ ఏరియా ఆసుపత్రిలో న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని పోరాటం చేస్తున్న ఆసుపత్రి పారిశుధ్య కార్మికులకు సిపిఎం పార్టీ, సిఐటియు తమ మద్దతును తెలియజేసాయి. దీనిలో బాగంగా శనివారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌బి పోతురాజు లు కార్మికుల చేపట్టిన సమ్మె శిబిరం వద్ద కు వెళ్ళి తమ సంపూర్ణ మద్దతును తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లును నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులు పొట్ట చేత పట్టుకుని నిరంతరం రోగులకు అనేక రకాల సేవలు అందిస్తున్నారని, అయినా ప్రభుత్వం నుండి రావాల్సిన జీతాలు సక్రమంగా రావడం లేదని వాపోయారు. కాంట్రాక్టు విధానం రద్దు చేసి వైద్య విధాన పరిషత్ ద్వారా జీతాలు చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సమ్యలు పరిష్కారం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జీతంలో కూడిన శెలవులు మంజూరు చేయాలన్నారు. పేసియల్ యాఫ్ రద్దు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కార్మికులు బురిడి మోహన్, వంతల బాలన్న, సుమిత్ర, దీసరి గుణవతి, ద్రౌపతి, రాము, బాలకృష్ణ, కృష్ణ, సూర్య, బురుంద, దీపిక, దోసుద, బుల్లమ్మ, అరుణ, కౌసల్య, జయంతి, మధు, ఉపమ్మ, కిషోర్, గొల్లూరి రఘురాం, దేవి తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర ఆరోగ్య సమస్యలను సెలబ్రిటీలు బయటకు వెల్లడించడం సమాజానికి మేలే చేస్తుందంటున్న ఆరోగ్య నిపుణులు

5వ పేజీ తరువాయి

సూత్రం నేడు ఆధునిక ప్రపంచంలో ప్రముఖులను నడిపిస్తున్నటుల కనిపిస్తోంది పాతిక ముప్పయి సంవత్సరాల క్రితం ప్రాణాంతకమైనదిగా ఒక్కసారి వచ్చిపడిన కొత్త జబ్బు ఎయిడ్స్ సోకిందనే విషయం ప్రముఖులు కూడా వెల్లడించిన తర్వాతే సాధారణ ప్రజలు సైతం దాని గురించి బయటకు చెప్పుకోవడం మొదలైంది ఇప్పటికీ కేన్సర్ సోకిన విషయం చాలా మందికి రహస్యమే మరో బాధాకర విషయం ఏమంటే కొందరు ప్రముఖ వ్యక్తుల కుటుంబ సభ్యులు కేన్సర్ వ్యాధితో కన్నుమూస్తే ఆ విషయం మీడియా లో రాకుండా జాగ్రత్తపడతారు. తీవ్ర అనారోగ్యంతో ఫలానా వ్యక్తి మరణించారని మాత్రమే మీడియాలో వార్తలు వచ్చేలా చూసుకుంటారు కేన్సర్ వంటి ప్రాణాంతక స్వాభావం ఉన్న వ్యాధి దేశాధినేతల నుంచి నిరుపేదల వరకూ ఎవరికైనా రావచ్చు కొన్ని రకాల కేన్సర్లకు బాధ తగ్గించే చికిత్సలు మాత్రమే గాని జబ్బు తగ్గించే ఔషధాలు లేని మాట కూడా వాస్తవమే అలాంటప్పుడు కేన్సర్ వచ్చిందని అది ఫలానా దశలో ఉందని చెప్పడానికి ఇప్పటికీ కొందరు వెనుకాడుతున్నారు. జబ్బును ఆరోగ్య సమస్యలను వైద్యులు ముందు దాచకూడదంటారు. నిజమేసాధ్యమైనంత వరకు ఆరోగ్య స్పృహపెరుగుతుందని ప్రసిద్ధ ఆరోగ్యనిపుణులు సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. తమ వ్యక్తిగత ఆరోగ్య విషయాలను తమ వరకే ఉంచుకునే గోపనీయత హక్కు తమకుందని కొందరు వాదిస్తారు. 1990ల్లో అమెరికాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులు ఆర్థర్ ఏష్ (టెన్నిస్) మేజిక్ జాన్సన్ (బాస్కెట్ బాల్) తమకు ఎయిడ్స్ పరీక్షల్లో పాజిటివ్ అని తేలిందనీ, తీవ్ర అనారోగ్యంతో ఉన్నామని ప్రకటించారు. వింబుల్డన్ చాంపియన్ అయిన ఆర్థర్ ఏష్ 1992లో నా గుండె ఆపరేషన్ సందర్భంగా నాకు ఎయిడ్స్ సోకింది. ఇప్పుడు నేను ఈ విషయం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం లేదు కానీ నేను నా కొచ్చిన కష్టం గురించి వెల్లడిస్తున్నా అని తెలిపారు. ఏడాది తర్వాత 1993లో ఆయన 49 ఏళ్ల వయసులో కన్నుమూశారు. మేజిక్ జాన్సన్ 1991లో తనకు ఎయిడ్స్ సోకిందనే విషయం బాహ్య ప్రపంచానికి తెలిపారు. అయితే వైద్యంతో ఆయనకు జబ్బు నయమైంది. ఎయిడ్స్ కారణంగా బాస్కెట్ బాల్ ఆట నుంచి తప్పుకున్నాగాని ఆయన తర్వాత చాలా కాలం క్రీడా వ్యాఖ్యాతగా పనిచేశారు. ఎయిడ్స్ గురించి ప్రజల్లో సరైన అవగాహన కలిగించడానికి మేజిక్ జన్సన్ ఫౌండేషన్ ప్రారంభించారు. ప్రస్తుతం 21వ శతాబ్దం మొదటి పాతికేళ్ల చివర్లో తమ తీవ్ర ఆరోగ్య సమస్యల గురించి ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా సాధారణ ప్రజానీకానికి వెల్లడించడం వ్ల మేలు జరుగుతోందని అనేక సర్వేలు చెబుతున్నాయి.

## చంద్రబాబు... ఉత్తరాంధ్ర మీద ఎందుకు పగబట్టావు?

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే కాకుండా రాష్ట్రం మీద ప్రజల మీద ముఖ్యంగా విశాఖపట్నం మీద మీకెందుకు అంత కోపం? అని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలా బాగుపడుతుంటే చూడలేని చంద్రబాబునాయుడు పిచ్చిప్రేలాపనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడిని ఎక్కడైనా చూసామా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయుడిగా రాష్ట్రంలో అనేక పోరాటాలు చేశారు. కానీ ఆయన ఎప్పుడూ రాష్ట్రాన్ని పణంగా పెట్టి రాజకీయాలు చేయలేదని అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబునాయుడు అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఉండాలని జనంతో చెప్పించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబునాయుడుకు విశాఖపట్నంపై ఎంత ద్వేషం ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమరావతిపై ఎప్పుడూ పక్కన పెట్టలేదని దానిని కూడా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని స్పష్టం చేశారు. చంద్రబాబుకు అమరావతి ప్రజల మీద ప్రేమ లేదు చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంత ప్రజల మీద అభిమానంతో మాట్లాడటం లేదు. ఆయన ఏర్పాటు చేసుకున్న రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం ఎక్కడ కూలిపోతోందో అన్న భయంతో జనాన్ని రెచ్చగొడుతున్నారని అమర్నాథ్ వ్యాఖ్యనించారు ప్రజలు త్యాగాలు చేస్తే... యోగాలు, భోగాలు అనుభవించే చంద్రబాబునాయుడు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఎప్పుడూ కోరుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల మీద చంద్రబాబు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అమర్నాథ్ చెబుతూ రా ష్ట్రంలోని పేదలకు 2 లక్షల పదివేలు కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని ఇవ్వన్ని కనిపించడం లేదా అని చంద్రబాబును ప్రశ్నించారు. రాష్ట్రమంతా తిరుగుతూ మీటింగులు పెడుతున్న చంద్రబాబునాయుడు 2024లోఏం చేస్తాడో చెప్పకుండా పోతున్నాడని ఆయనకు మేనిఫెస్టో మీద నమ్మకం లేదని మరోసారి నిరూపించుకున్నాడని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పుకోలేక ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పుకోవడం సిగ్గుగా లేదా? అని అన్నారు. చంద్రబాబు తనకు ముందు చూపు ఉందని నిన్న సభలో ముందు చూపు ఉందని నిన్న సభలో చెప్తుంటే విన్నాను. కానీ అది తప్పు ఆయనకున్నది వెనక చూపు మాత్రమే ఆ చూపుతోనే ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచాడు అని మంత్రి అమర్నాథ్ అన్నారు. తమ ప్రభుత్వంలో పేదలకు ఇస్తున్న భూములు గురించి చంద్రబాబునాయుడు చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో ఏ ఒక్కపేదవారికైనా ఒకసెంటు భూమైన పంచి పెట్టావా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి భూమి పంపిణీ చేయడమే కాకుండా అక్కడ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తోందని సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకోవాలనుకున్న వారికి కూడా ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేస్తోందని చెవులు ఉండి వినలేని కళ్ళుండి చూడలేని ఈ చంద్రబాబుకు ఇన్ని మంచి పనులు ఎలా కనిపిస్తాయిని లబ్దిదారుల సంతృప్తికరమైన మాటలు ఆయనకు ఎలా వినిపిస్తాయిని అమర్నాథ్ ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలను సమాధులుగా వర్ణిస్తున్న చంద్రబాబు నాయుడుకి వచ్చే ఎన్నికల్లో లబ్దిదారులే తగిన సమాధానం చెప్తారని అమర్నాథ్ అన్నారు. జీవీఎంసీ పరిధిలో 1,50,000 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తమ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తే చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి ఆ కార్యక్రమానికి అడ్డ తగిలాడని ఇది పేదలపై ఆయనకున్న అభిమానానికి నిదర్శమని అమర్నాథ్ అన్నారు ఇదిలా ఉండగా విస్సన్నపేట గ్రామంలో 609 ఎకరాల భూమిని కబ్జాచేశానని చంద్రబాబు నాయుడు నాపై విమర్శలు చేశారు. అంతేకాకుండా ఆ కబ్జాని నిరూపిస్తారని కూడా సవాలు విసిరారు ఆ సవాలు స్వీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అందులో అరసెంటు భూమి నైనా నేను కానీ నా కుటుంబ సభ్యులు, కానీ ఆక్రమించినట్లు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి వైదొలుగుతాను నిరూపించకపోతే లోకేష్ ను రాజకీయల నుంచి తప్పిస్తావా? అని మంత్రి అమర్నాథ్ చంద్రబాబుకు ప్రతి సవాలు విసిరారు. తప్పు చేయాల్సి వస్తే...తన పీక తీసి పక్కన పెట్టుకుంటానే తప్ప నీలాంటి అవినీతి పరుడుతో మాటలు అనిపించుకోనని చంద్రబాబుకు అమర్నాథ్ స్పష్టం చేశారు. మైకు పట్టుకోడానికి ఓపికలేని చంద్రబాబుకు ఇంకా రాజకీయాలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు తనకు రాజకీయ ఓనమాలు నేర్పారని చెప్పుకోవడం తనను విస్మయానికి గురిచేసిందని అమర్నాథ్ అన్నారు. తన తాత, తండ్రి విలువైన రాజకీయాలు చేశారని వారి వంశం నుంచి వచ్చిన మూడోతరం నాయకుడిని తానని నీ కొడుకు లాగా దొడ్డి దారిన వచ్చిన మంత్రిని కానని అన్నారు. నోట్ల రద్దు గురించి చంద్రబాబు నాయుడు నోటికొచ్చిన మాటలు చెబుతూ సభలో కామెడీ చేశారని, సభ ముగిసిన తర్వాత బాబు చేసిన కామెడీ గురించి జనం కథలు కథలుగా చెప్పుకుంటున్నారని తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీలో మూసివేత గురించి మాట్లాడడానికి చంద్రబాబు నాయుడుకి అర్హత లేదనిఆయన హయాంలోనే షుగర్ ఫ్యాక్టరీలకు తాళాలు వేశాడని అమర్నాథ్ గుర్తుచేశారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్‌కు అవసరమైన చెరుకు లభ్యత లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గుర్తించి దాని స్థానే ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయంచినట్లు ఆయన చెప్పారు. అలాగే విద్యుత్ చార్జీల పెంపు గురించి చంద్రబాబునాయుడు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉన్నాయని అతని హాయంలో భారీగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రశ్నించిన వారిని తుపాకీలతో కాల్చి చంపిన ఘటనను ఆయన మర్చిపోయినా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు మర్చిపోలేదని అమర్నాథ్ న్నారు. రాష్ట్రంలో తన ప్రభ తగ్గుతోందని గమనించిన చంద్రబాబునాయుడు ఎన్టీఆర్‌ను మళ్లీ తెరమీదకు తీసుకువస్తున్నారని అన్నారు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన దెయ్యాలన్నీ అతనికి శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం బాధాకరంగా ఉందని అన్నారు. ఎన్టీఏ కన్వీనర్‌గా కేంద్రంలో చక్రం తిప్పానని చెప్పుకుంటున్న చంద్రబాబు ఆసమయంలో ఎన్టీఆర్‌కి ఎందుకు భారతరత్న ఇప్పించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీసం ఒక్క జిల్లాకైనా ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ప్రశ్నించారు.

## కష్టం విలువ నాకు తెలుసు

ఎస్.రాయవరం, మే 20, (ప్రభాతవార్త)

కష్టం విలువ నాకు తెలుసు పేదరికం నుంచి వచ్చిన వాడినని, చిన్నప్పటినుంచి నా తల్లిదండ్రులు కష్టం విలువ తెలిసేలా నన్ను పెంచారని, కష్టపడి నా తల్లిదండ్రుల రెక్కలను ముక్కలు చేసుకుని నన్ను చదివించిన రోజులు మిమ్మల్ని చూస్తుంటే గుర్తు కొస్తున్నాయని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు పేర్కొన్నారు. ఈమేరకు మండలంలోని దార్లపూడి వద్ద జరుగుతున్న ఉపాధి పనుల్లో భాగంగా కూలీలు కలిసి నాయన ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో కలిసి మండుటెండలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఉపాధి హామీ కూలీలతో కలిసి వారికి ఏం అవసరం అడగ్గా వారు మాకు టెంట్లు ఏర్పాటు చేయాలి, ప్రమాదం జరిగితే వెంటనే స్పందించే మెడికల్ కిట్లను ఏర్పాటు చేయాలి. అలాగే మంచి నీళ్లు ఏర్పాటు చేసి మాకు కూలీ పెంచాలని శాసనసభ్యులు గొల్ల బాబూరావుకు తెలుపుగా ఆయన స్పందించి పంచాయితీరాజ్ కమిషనర్‌తో మాట్లాడి కూలి 600 చేయాలని తక్షణమే టెంట్లు, ప్రథమ చికిత్స చేసే ఆసుపత్రి సిబ్బందిని మంచినీళ్లు ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూలీలంతా మళ్లీ జగన్ మన ముఖ్యమంత్రి, మన ఎమ్మెల్యే గొల్ల అంటూ నినాదాలు చేయడంతో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆనంద సంతోషాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటే కొంతమంది నచ్చినవారు విమర్శలు గుప్పిస్తున్నారని, వారు ఎంత విమర్శలు చేస్తే జగన్మోహన్‌రెడ్డికి అన్ని దీవెనలని, మళ్లీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించేది జగన్మోహన్‌రెడ్డినని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాతా గురునాథరావు, వైఎస్సార్ పార్టీ పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకనాయుడు, నీలాద్రి ఈశ్వరరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## ప్రతీ పేదవాడికి ఇల్లు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాయాంలోనే ఇస్తాం:ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, మే 20, ప్రభాతవార్త

ప్రతీ పేదవాడికి ఇల్లు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాయాంలోనే ఇస్తామని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పేదవాళ్లకి ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పాత గాజువాక కూడలిలో వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన చేశారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యేతిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి ఇచ్చిన ఇంటి స్థలంను శవాన్ని పూడ్చే స్థలంగా వర్ణించడానికి చంద్రబాబుకు నోరు ఎలా వచ్చిందని ఆయన అన్నారు. వైసీపీ అధి ఆరంలోకి వచ్చిన నాటి నుండి సంక్షేమాన్ని అడ్డుకునేందుకే బాబూ ప్రయత్నిస్తున్నారన్నారు. పేద వాడికి ఇచ్చే ఇల్లుల పై కోర్టుకు వెళ్లింది కూడా చంద్రబాబు నాయుడేనన్న విషయాన్ని ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని చెప్పారు. ఇక పై తమ నాయకుడి గురించి గాని, వైసీపీ పాలన గురించి విమర్శిస్తే ప్రజలే తిరగబడతారని అన్నారు. చంద్రబాబు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, 86వ వార్డు వైసీపీ ఇంచార్జి దామా సుబ్బారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి,నాయకులు మార్టుపూడిపరదేశి, గంగులూరి రోజారాణి, మెడికల్ బాబు, బొడ్డ గోవింద్ పాల్గొన్నారు.

## పూర్ణానందశర్మకు 87వ వార్డు నాయకుల శుభాకాంక్షలు

గాజువాక, మే 20, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పూర్ణనందశర్మని 87వ వార్డు వైసీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం మార్యదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిత్రాడ వెంకటరమణ, ఎన్నెటి రమణ, పిన్నింటి సంతోష్, ద్వారంపూడి రామారెడ్డి, గెద్దాడ నాగరాజు, ఎల్ఐసి నాయుడు, చిత్రాడ రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లకు 39 లక్షల జరిమానా

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో ఫుడ్ ఓట్ లెట్స్ బాగా పెరిగాయని ఎడిబులే ఐటమ్స్ వాడకం పెరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ అన్నారు. ఆయన శనివారం కలెక్టరేట్‌లో గల తన ఛాంబర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన టీపీసీ మీటర్స్ ద్వారా హోటల్స్‌లో ఆయిల్ తనిఖీలు జరుగుతున్నాయి అని తెలిపారు. ఆహార శాంపుల్స్ లాబ్‌కి పంపుతున్నాము అన్నారు. కొంతమంది వెజ్ అని చెప్పి నాన్‌వెజ్ వంటకాలు అమ్ముతున్నారు అని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో విశాఖ జిల్లాలలో 62 కేసులు నమోదు ద్వారా 39 లక్షలు జరిమానా విధించారు అని తెలిపారు. సాధారణంగా ఆయిల్ లో టీపీసీ 25 లోపు వుండాలి. కాని కొన్ని హోటళ్లలో 30 నుంచి 39 వరకు రీడింగ్ గుర్తించామన్నారు. ఈ నూనెతో చేసిన ఆహారం ఆరోగ్యానికి హానికరమని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాటికి రెండు లక్షలు జరిమానా విధించాము అన్నారు. అలాగే రెస్టారెంట్లుకి జరిమానాలు విధించాము అని తెలిపారు. ప్రజలు ఎక్కడైనా ఆహారం బాగోకున్నా కల్తీ అని అనుమానం వున్నా సరే ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేయడండి అని కోరారు. మీడియా సమావేశంలో ఆహార భద్రత శాఖ సహాయ అధికారి నందాజీ, ఫుడ్ ఇనె స్పెక్టర్ జివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు కమిటీ

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటుచేసి రెండు నెలలకు ఒకసారి విశాఖపట్నం విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి సిఐఐ ఆధ్వర్యంలో స్థానిక మ్యారియట్ హోటల్ శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు వారి వారి సమస్యలను తెలియజేస్తూనే పారిశ్రామిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధించిన వివిధ అంశాలను లేవనెత్తారు. షీలానగర్ నుంచి గాజువాక మీదుగా అనకాపల్లికి విస్తృతమైన రహదారిని నిర్మించాలని షీలానగర్ నుంచి లంకెలపాలెం ఫార్మసిటీకి మరొక ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిని చేపట్టాలని కోరారు. అదేవిధంగా పారిశ్రామిక అవసరాలు కోసం భూమిని తీసుకున్న సమయంలో వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించడం భారమవుతోందని పారిశ్రామికవేత్తలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమయంలో మంత్రి అమర్నాద్ జోక్యం చేసుకొని దీనిపై క్షుణంగా చర్చించి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రతి ఇండస్ట్రియల్ ఏరియాలో పిహెచ్‌సి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సులో ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్ర పారిశ్రామిక విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చనుందని ఇందుకు పారిశ్రామికవేత్తల సహకారం కూడా ఎంతైనా అవసరమని అన్నారు. పారిశ్రామిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసి విశాఖలో విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో రెండు నెలలకు ఒకసారి సమావేశమై పారిశ్రామిక వేత్తల అవసరాలు పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇక విశాఖ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అధగమించి నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతామని చెప్పారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులు 15రోజుల్లో మొదలుపెట్టే అవకాశం ఉందని అమర్నాథ్ వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐఐ ప్రతినిధులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి కొరకు ఏర్పాట్లు

5వ పేజీ తరువాయి

ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా నియమింపబడిన విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ వారిచే టెండర్లు పిలవబడి పనులు ప్రారంభించబడినవి హార్బర్ ఆధునీకరణలో కొన్ని అంశాలు పొందుపరచాలని ఫిషింగ్ హార్బర్‌లో ఉన్న మత్స్యకార అసోసియేషన్స్ వారు కోరగాజిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో హార్బర్ హైలెవెల్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సదరు సమావేశమునకు కమిటీలో మెంబర్లుగా ఉన్న మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు విశాఖపట్నం, పోర్టు అధికారులు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ శాఖలో అధికారులు ఫిషింగ్ హార్బర్ అసోసియేషన్ ప్రెసిడెంట్లు, ఇతర సభ్యులు హాజరు అయ్యారు. సమావేశంలో కింద విషయాలు చర్చిండం జరిగింది. అసోసియేషన్ పెద్దలు, బోటు ఓనర్లు కోరిన విధంగా ఫ్లొంటింగ్ జెట్టీ బదులు పర్మినెంట్ జెట్టీని ఏర్పాటుకు కమిటీ వారి సిపారుస మేరకు పోర్టు అధికారులు ఆమోదం తెలిపారు ఫిషింగ్ హార్బర్ జెట్టీలలో మునిగియున్న బోట్లను 10 రోజులలో సంబంధిత బోటు ఓనర్ల ఆమోదంతో తీసివేయుటకు సంబంధిత బోటు ఓనర్లు రానియెడల పోర్టు అధికారులే బయటకు తీసివేయుటకు చట్టపరమైన పద్ధతులు ద్వారా ఆఓన్ వేయటకు నిర్ణయించుట జరిగింది. రిపేరులో ఉన్న బోట్లు పైకి లాగుకొనుటకు శాశ్వతంగా క్రెయిన్ సదుపాయము కల్పించమని హార్బర్ కమిటీ వాళు కోరగా జిల్లా కలెక్టర్ ప్రస్తుతము శ్వాశత క్రెయిన్ సదుపాయం కల్పించుట అవకాశం లేదని తదుపరి దీనిపై చర్యలు తీసుకొనబడునని తెలిపారు. 2వ ఆక్షన్ హాల్ నిర్మాణంలో ఉన్న సమస్యలకు జాయింట్ కలెక్టర్ బృందము పరిశీలించిన తదుపరి నిర్ణయము తీసుకొనుట జరుగునని తెలిపారు. ఎండు చేపలు వ్యాపారం చేసుకొను వారికి తగిన ప్రత్యాన్మయ స్థలాలు కోరిన మేరకు తిమ్మాపురం నందు గల డ్రైయింగ్ ప్లాట్ ఫారమ్స్ ప్రారంభించ పిదప వారికి అక్కడకు తరలించి మిగిలిన వారికి స్థలములు కేటాయించుటకు మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు, విశాఖపట్నం వారికి ఆదేశములు జారీ చేశారు. ప్రస్తుతం నిలిపివేసిన ఫిషింగ్ హార్బర్ ఆధునికరణ పనులు తక్షణమే ప్రారంభించుట అందుకు అసోసియేషన్‌లకు సహకరించుటకు అంగీకరించారు. మత్స్యకారులు కొత్త బీచింగ్ పాయింట్ కోరగా జిల్లా కలెక్టర్ విశాఖపట్నం అటువంటి ప్రతిపాదన డిపిఆర్ నందు లేనందున ప్రస్తుతము ఉన్న బీచింగ్ పాయింట్‌ను మరలా పునర్నిర్మించుటకు అక్కడ ఉన్న బోట్లను వేరొక బోటుకు తరలించి పనులు చేపట్టుటకు తీర్మానించడము జరిగింది. హార్బర్ నందు సిసి కెమెరాలు, లైట్లు డిపిఆర్ నందు పొందుపరిచినవే కాకుండా అదనంగా సిసి కెమెరాలు లైట్లను ఏర్పాటు చేయమని పోర్టు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హార్బర్ నందు డ్రైనేజ్ సదుపాయము కొరకు రెండు ఏప్లింట్ ట్రీట్‌మెంట్ ప్లాన్ ఏర్పాటు చేయచున్నారని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు విశాఖ వారు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులందరూ ఆ అంశములపై ఏకగ్రీవంగా తీర్మానించి తక్షణమే పనులను ప్రారంభించుటకు అందరూ సహాయ సహకారములను అందించెదరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జునరావు జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ పోర్టు అధికారులు, ఫిషింగ్ హార్బర్ మత్స్యకార అసోసియేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ డీఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఏపీ రాష్ట్ర డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏసిబి 14400 కాల్ సెంటర్, ఏసిబి యాప్ ద్వారా అవినీతి అధికారులపై వచ్చిన ఫిర్యాదులతో ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన అధికారి పైన ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని ఏస్తున్న కోట్ల సన్నిదాంబాబు అక్రమాస్తులు కూడబెట్టారని ఫిర్యాదులు రావడంతో ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోట్ల సన్ని రాంబాబు ఇల్లు, కార్యాలయము, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించి భారీగా అక్రమ ఆస్తులను గుర్తించారు. ఈ సోదాల్లో గాజువాక లో 11 ఫ్లాట్ లతో కూడిన అపార్ట్మెంట్, గాజువాక లో జీ ప్లస్ 3 బిల్డింగ్, శివాజీపాలెంలో ఫ్లట్, మల్కాపురం లో జీ ప్లస్ 3 బిల్డింగ్, జీ ప్లస్ 2 బిల్డింగ్, భోగాపురంలో 11 సెంట్ల భూమి, స్కోడా కార్, సుమారు 927.08 గ్రాముల బంగారు ఆభరణాలు, దాదాపు 2156 గ్రాముల బరువున్న వెండి వస్తువులు, రూ. 2,51,130లు నగదు స్వా స్కూటీ, పల్సర్ బైక్, వివిధ బ్యాంక్ పాస్ బుక్ లను గుర్తించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోట్ల సన్ని రాంబాబు ఇంటితో పాటు అతని బంధువుల ఇళ్ళల్లో ఇప్పటివరకు జరిపిన సోదాలలో మొత్తం రూ. 2,51,130లు నగదుతో పాటు బంగారం, వెండి, విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా సోదాలను కొనసాగిస్తున్నారు.

**అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి...**

అవినీతి అధికారులపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు14400 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటు లో ఉంచినట్టు ఎసిబి అధికారులు వేధింపులకు పాల్పడితే ప్రజలు ఈ నెంబర్ ద్వారా అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించవచ్చని డీజీపి రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

## కాటేసిన వివాహేతర సంబంధం

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

వివాహేతర సంబంధం.. ఇది అనైతికమని తెలిసినా మగవాళ్లు, ఆడవాళ్లు ఈ బంధం కోసం వెంపర్లాడుతూనే ఉంటారు. వీటి మూలంగా కాపురాలు కూలిపోయి, నేరాలు జరుగుతున్నాయని తెలిసినా సమాజంలో ఇవి మాత్రం ఆగడం లేదు. పెళ్లయిన భర్త మరో మహిళతో సంబంధం పెట్టుకొంటాడు. వివాహం చేసుకున్న మహిళ మరొకరితో స్నేహంగా ఉంటోంది. దీంతో వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. తాజాగా విశాఖలో ప్రియురాల్ని హత్య చేసే లొంగిపోయాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం సాయంత్రం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రెడ్డి తుంగ్లంకి చెందిన గాజువాక, పెదగంట్యాడలో నివాసం ఉంటున్న శ్రీపెరుంబదూర్ గోపాల్ (26) పెయింటింగ్ పనులు చేసుకుంటున్నాడు. కొత్తవలసకు చెందిన శ్రావణి కుమారి (28) జగదాంబ వద్ద చెప్పుల షాపులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తుంది. ఇదిలా వుండగా రెడ్డి తుంగ్లంలో ఉంటున్నప్పుడే శ్రావణితో గోపాల్‌కి పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత శ్రావణి కుటుంబం కొత్తవలస వెళ్లిపోయి అక్కడ నుంచి బతుకు తెరువు కోసం గోవాకు వెళ్లిపోయారు. శ్రావణికి గోవాలో ఉన్నప్పుడు గుంటూరుకి చెందిన వ్యక్తితో పెళ్లి జరిగింది భర్తతో జరిగిన గొడవలు కారణంగా శ్రావణి కొత్తవలసలో తన అమ్మ వాళ్ళతో కలిసి ఉంటుంది. పాత పరిచయం కారణంగా శ్రావణి, గోపాల్‌తో తరచూ ఫోన్ మాట్లాడుతూ, తిరుగుతూ, సన్నిహితంగా ఉండే ఉండేది. ఆ సన్నిహితం కాస్తా ఒకరినొకరు ప్రేమించుకొని పెళ్లి చేసుకోవాలని అనుకున్నారు. ఈ క్రమంలోనే పరవాడలో ఓ రూమ్ తీసుకొని సహజీవనం కూడా చేస్తూ వచ్చారు. అదే సమయంలో గోపాల్ తన స్నేహితుడు వెంకటేష్‌ను ప్రియురాలు శ్రావణికి పరిచయం చేశాడు. గోపాల్ లేని సమయంలో ఎక్కువగా వెంకటేష్‌తో శ్రావణి ఫోన్ మాట్లాడుతూ ఉండేది. ఈ విషయంలో గోపాల్‌కి అనుమానం రావడంతో పలుసార్లు శ్రావణిని ప్రశ్నించాడు. ఇదిలా వుండగా ఈనెల 18న ఉదయం 10 గంటల సమయంలో గోపాల్ శ్రావణి ఇంటి వద్దకు వెళ్లి తనతో వచ్చేయమని, పెళ్లి చేసుకుంటానని గొడవ చేశాడు. దానికి శ్రావణి తనకు పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని చెప్పగా గోపాల్ అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. ఈనెల 19న శ్రావణి డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో అక్కడికి గోపాల్ వెళ్లి ఆమెను వెంటబెట్టుకొని గోకుల్ పార్క్ బీచ్ వద్దకు తీసుకుని వెళ్లి తనని పెళ్లి చేసుకోమని శ్రావణితో గొడవపడ్డాడు. దానికి శ్రావణి నిరాకరించింది. ఆ సమయంలో గోపాల్ అతని స్నేహితుడు వెంకటేష్ కూడా వారితో ఉన్నాడు. ఆ తర్వాత మేమిద్దరం పర్సనల్‌గా మాట్లాడుకొంటామని తన స్నేహితుడు వెంకటేష్‌కు చెప్పగా అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. ఆ తర్వాత కలిసి మాట్లాడుకుందామని శ్రావణిని సీ పెరల్ దగ్గర నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వెనుక ఉన్న బీచ్ ప్రాంతానికి తీసుకెళ్లాడు గోపాల్, ఇద్దరు చనువుగా ఉన్న సమయంలో తన స్నేహితుడు వెంకటేష్‌తో ఉన్న సాన్నిహిత్యం గురించి శ్రావణిని ప్రశ్నించాడు. దీంతో మాటా మాటా పెరగడంతో ఆవేశంలో గోపాల్ ఆమె గొంతు నులిమి వేయగా, శ్రావణి అపస్మారక స్థితిలోనికి వెళ్ళింది. దీంతో భయంతో ఆమెను అక్కడే వదిలి, గోపాల్ గాజువాక పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి లొంగిపోయాడు.

**ప్రియుడు స్నేహితుడితో సాన్నిహిత్యమే కొంప ముంచింది...**

మృతురాలు శ్రావణి గొడవలు కారణంగా భర్తతో విడిపోయి వేరేగా ఉంటూనే ప్రియుడు గోపాల్‌తో సహజీవం సాగిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే అదే సమయంలో ప్రియుడు స్నేహితుడు వెంకీతో శ్రావణి సన్నిహితంగా ఉండడాన్ని గోపాల్ భరించలేకపోయాడు. పెళ్లి చేసుకొందామని అడిగితే నిరాకరించడంతో పాటుగా వెంకీని పెళ్లి చేసుకొంటానని ప్రియుడితో మృతురాలి ఖరాఖండిగా చెప్పేనట్టు తెలుస్తోంది. దీంతో భరించలేకపోయిన గోపాల్ నమ్మించి ప్రియురాలిని బీచ్‌కు తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేశాడు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కొనేస్తా: కెఏ పాల్



### -రూ.4వేల కోట్లుసిద్ధం -కేంద్రం స్పందిస్తే 72 గంటల్లో డబ్బు చెల్లిస్తా -విశాఖలో కెఏపాల్ సంచలన వ్యాఖ్యలు

జగదాంబ, మే 20, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కొనడానికి డబ్బు సిద్ధమయ్యిందనికేంద్రం సానుకూలంగా స్పందిస్తే రూ.4వేల కోట్లు చెల్లిస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా.కెఏ పాల్ స్పష్టం చేసారు. అలాకాని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఆయన విశాఖనగరంలో మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడేందుకు కావాల్సిన రూ.4వేల కోట్లు తన వద్ద సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ సొమ్మును తాను అమెరికా వెళ్ళి సమకూర్చుకున్నానని కేంద్రానికి ఇప్పటికే ఈవిషయం తెలియచేసానని, గతంలో నేను జూన్ 4వ తేదీ వరకు సమయమిచ్చానని పాల్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ అపామన్న విషయాన్ని తెలుగుప్రజలకు తెలియాలన్నారు. కేంద్రం తనప్రతిపాదనకు అనుకూలంగా స్పందిస్తే కేవలం 72గంటల్లోగానే ఆ రూ.4వేల కోట్లు వైట్‌మనీ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తాను మాట తప్పితే తన పాస్‌పోర్ట్ సీజ్ చేసుకోవచ్చుని,ఈ నాలుగువేల రూపాయలు స్టీల్‌ప్లాంట్‌తర్డ్‌ఫేస్ కొనసాగించవచ్చన్నారు. ఇది 16వేల కుటుంబాలకు శుభవార్తని తెలిపారు. నిజానికి ప్రధాని మోడీ దగ్గర స్టీల్‌ప్లాంట్ పోరాటకమిటినేతలు 27 మందిని కూర్చోబెడదామనుకున్నానని, ఏం జరిగిందో తెలియదుకానీ, వారు రాలేకపోయామన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై ఏదో పెద్ద కుట్ర జరుగుతుందని కెఏపాల్ అనుమానం వ్యక్తం చేసారు.మరోసారి ప్రయత్నించి కార్మిక సంఘాల నేతలతో మోడీని కలిసే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా బిజెపి అవినీతి చేస్తుంటే, ఎపి పాలకప్రతిపక్ష పార్టీల నేతలు ప్రశ్నించలేకపోతున్నాయని మరో సారి జగన్ సిఎం జగన్ అయితే లాభం ఏమిటనిపాల్ ప్రశ్నించారు. జనసైనికులు తనతో కలిసి రావాలని రాష్ట్రంలో రెండు కులాలు ఆధిపత్యాన్ని అడ్డుకోవాలన్నారు.వాలంటీర్లుకు నెలకు ఇచ్చే ఐదు వేలజీతంతో తిండి ఎలా దొరుకుతుందని, వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని తనను గెలిపిస్తే తొలిదశలోనే లక్ష మంది వాలంటీర్లను పర్మినెంట్ చేస్తానని, జెడి లక్ష్మీనారాయణ మాదిరి జనసైనికులు ప్రజా శాంతి పార్టీలోనికిరావాలని కెఏ పాల్ పిలుపునిచ్చారు.

## కలెక్టరేట్ సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్



పాడేరు, మే 20, ప్రభాతవార్త

రెండు రోజులు అల్లూరి సీతా రామరాజు జిల్లా పర్యటనలో బాగంగా విధ్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాలు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ చాంబర్ ను పరిశీలించి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి అభిషేక్ లతో విధ్యా కార్య క్రమాల అమలు పై చర్చించారు. అల్లూరి సీతా రామరాజు విగ్రహం పట్ల ఆకర్షితులై విగ్రహం వద్ద ఫోటోలు తీయించుకున్నారు. అంతకు ముందు చింతపల్లి, జి మాడుగుల మండలాల్లో పర్యటించి నాడు నేడు పనులు, జగనన్న విధ్యా కానుక కిట్ల స్టాక్ పాయింట్లు ను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓపి అంబేద్కర్, డీఈవో సలీం భాష, డిడి కొండలరావు, ఏటిడబ్ల్యూ ఎల్ రజిని, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాల పంపిణీకి రీ సర్వే వేగవంతం

పాడేరు, మే 20, ప్రభాతవార్త:

భూ హక్కు ప త్రాలు పంపిణీ కి భూముల రీ సర్వే వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జె శివ శ్రీనివాస్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో పాడేరు డివిజినల్ తహసీల్ధారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా భూముల రిజిష్టరు పూర్తి చేసి 13 నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. రీ సర్వే, వెక్టరైజేషన్, డేటా ఎంట్రీ ప్రక్రియలకు లక్ష్యాలు నిర్ధేశించుకుని ఆదిశగా పనులు గడువు లోపు పూర్తి చేయాలని స్పష్టం చేసారు. జిల్లా వ్యాప్తంగా 2676 గ్రామాలకు సర్వే చేయడానికి లక్ష్యాలను నిర్దేశించగా ఇప్పటి వరకు 637 గ్రామాలలో 2 లక్షల 56 వేల 488 ఎకరాల భూములను సర్వే పూర్తి చేసారని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే వేగంగా పూర్తి చేసి గ్రామ సర్వేయర్లు డేటా ఎంట్రీ , వి ఆర్ ఓ లు డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో సర్వే సహాయ సంచాలకులు వై మోహనరావు, సర్వే ఇన్‌స్పెక్టర్ ఎస్ నాగేశ్వర రావు, 11 మండలాల తహసీల్ధారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### ఐటిడిఏ పి ఓ వి అభిషేక్

పాడేరు, మే 20, ప్రభాతవార్త



2023-2024 విధ్యా సంవత్సరమునకు గాను అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో నడపబడుచున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. డుంబ్రిగుడ (బాలురు మరియు బాలికలు) ముంచంగిపుట్టు (బాలురు మరియు బాలికలు) జిఎ వీధి (బాలురు మరియు బాలికలు) లలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశమునకు గాను 2022-2023 విధ్యా సంవత్సరములలో పదవ తరగతి చదివిన విధ్యార్ధుల నుండి ఆన్‌లైన్ లో దరఖాస్తులు కోకబడుచున్నవని తెలిపారు. దరఖాస్తులు మరియు ఇతర వివరాలకు కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపిటిడబ్ల్యూజియు ఆర్‌యుకెయుఎల్ఏఎం.ఏపి.జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ ను చూడగలరని చెప్పారు. పూరి చేసిన దరఖాస్తులు ఈ నెల 31 వ తేదీ లోపు సమర్పించాలన్నారు. ఆన్‌లైన్ లో బైపిసి, ఎంపిసి, హెచ్‌ఈసి గ్రూపులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సమాచారం కొరకు కన్వీనర్ ప్రిన్సిపాల్,జికె వీధి, (9908595435) మరియు గురుకులం సెల్ ఓఎస్‌డి 9493758072 అనే నెంబర్లును సంప్రదించాలని చెప్పారు.

## మండలంలో మంచినీటి సమస్య లేకుండా చూస్తాం

### -సర్వసభ్య సమావేశంలో ఎంపిపి వెంకటపద్మలక్ష్మి



పరవాడ,మే20, ప్రభాతవార్త

వేసవి సందర్భంగా మండలంలో మంచినీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అద్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపిపి మాట్లాడుతు మండలంలో వేసవి దృష్ట్యా మంచినీటి సమస్య లేకుండా అన్ని బోర్‌లు, మంచినీటి పధకాలువినియెగంలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అన్నారు. పంచాయితీల్లో నిధులు లేకపోయిన మండల పరిషత్ నిధుల నుండి మంచినీటి బోర్‌లు, పధకాలకు ఖర్చు చేస్తామని అన్నారు.సర్పంచ్‌లు, ఎ ంపిటిసి సభ్యులు మండలంలో ఏ గ్రామంలోనైనా మంచినీటి సమస్య ఏర్పడితే మండల పరిషత్‌కు సమాచారం అందించాలని కోరుతున్నానని అన్నారు.ఈసమావేశంలోజెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, ఎంపిటిసి పైల శ్రీనువాసరావు, సర్పంచ్‌లు కన్నూరు దేవి, సిరపురపు అప్పలనాయుడు,చింతకాయాల సుజాత ముత్యాలు,పెదిశెట్టి పూజ శేఖర్, మెటూరిసన్యాసినాయుడు, శివలంక లక్ష్మి, అధికారులు సునీత,గండి రామారావు, షణ్ముఖ, పద్మజ, లలితకుమారి, లలిత, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

### డిఇ కార్యాలయంలో -ఎసిబి తనిఖీలు

పరవాడ,మే20, ప్రభాతవార్త



స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటిలోగల తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో శనివారం ఎసిబి అధికారుల దాడులు కళకళం రేపాయి.విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో డిప్యూటి ఎగ్జ్క్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కోట్ల సన్ని రాంబాబు ఆదాయానికి మంచి ఆస్తులు కలిగి ఉన్నారని 14400 కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు ఎసిబి అధికారులు గాజువాకలో ఉంటున్న రాంబాబు ఇళ్లు, వారి భంధువుల ఇళ్లతో పాటు ఫార్మాసిటిలో గల కార్యాలయంలో కూడా తనిఖీలు చేస్తున్నామని అన్నారు. వీటిలో భాగంగానే ఇక్కడి కారా ్యలయంలో గల రికార్డుల్లో అవసరమైన డాక్యుమెంట్లును, కంప్యూటర్‌లను పరిశీలించారు.ఈ విషయమై ఎసిబి అధికారులు గాజువాకలో డిఇ రాంబాబు ఇంటి వద్ద అధారాలు సేకరించి అన్ని వివరాలు తెలుపుతామని అన్నారు.

## గొర్లివానిపాలెంలో ఉచిత వైద్యశిబిరం

పరవాడ, మే 20, ప్రభాతవార్త

జుగామంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేయడం ష ంతోషకరమని సర్పంచ్ గొర్లి అమ్మలు అన్నారు. శనివారం గొర్లివానిపాలెం జెన్‌యన్‌యుఆర్‌యం కాలనీలో గల కళ్యాణమండపంలో స్ఫూర్తి హెల్తు అండ్ ఏడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఉచితంగా కంటి వైద్య శిభిరం, దంత వైద్యశిభిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు 352 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లి అమ్మలు, వైసిపి నాయకులు గొర్లి గోపి, ఉపసర్పంచ్ గొర్లి రామారావు,వార్డు మెంబర్లు పైల అప్పారావు, పోలిరెడ్డి అప్పారావు, నాయకులు రొంగల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటీర్లకు వందనం అంటున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ, మే20, ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థలో ప్రజలకు అధికారులకు వారధిగా వాలెంటీర్లు ఉంటున్నారని వారికి వందనం అంటు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. శనివారం పరవాడ గ్రామ సచివాలయాల పరిధిలో గల వాలెంటీర్లలో ఉత్తమ వాలెంటీర్లను ఎంపిక చేసి వారికి సేవ రత్నా,సేవ వజ్ర,ఆవార్డులు ప్రధానం చేసారు. ఈసందర్భంగా వారికి శాలువాలు కప్పి ప్రభుత్వం అందజేసిన మెడల్స్, సర్టిఫికెట్‌లు అందజేసారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు,వైసిపి సిఇసి సభ్యులు ఎంపిటిసి2 పైల శ్రీనువాసరావు, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, ఎండిఓ హేమసు ందరరావు, ఇఓఆర్‌డి పద్మజ,పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు పలువురు వాలెంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం ఎంపీడీవోగా శ్రీనివాసరావు



కూనవరం, మే20, ప్రభాతవార్త

కూనవరం ఎంపీడీవోగా శ్రీనివాసరావు శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు. రంపచోడవరం డీఎల్పిఓగా పనిచేసి బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలను సమన్వయ పరిచి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాలు, మీడియా సహకరించాలని కోరారు.

## విశాఖ జిల్లా బిజెపి ఇన్‌చార్జిగా పుట్టా గంగయ్య



మాడుగుల, మే 20, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంటు జిల్లా బిజెపి ఇన్చార్జిగా సీనియర్ బిజెపి నాయకులు, పార్టీ శిక్షణ తరగతుల త్రిసభ్య కమిటీ సభ్యుడైన పుట్టా గంగయ్య నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 19న కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకం చేపట్టినట్టు గంగయ్య శనివారం ఇక్కడ విలేకరులు తెలిపారు. మాడుగులకు చెందిన గంగయ్య సీనియర్ బిజెపి నాయకునిగా వున్న ఆయన గతంలో రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా, రెండుసార్లు ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షునిగా, ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జిగా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఇంకా పార్టీలో అనేక పదవులను చేపట్టారు. 1983లో మాడుగుల నుంచి ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు. తాజాగా ఈయన సీనియార్టీని సేవలను గుర్తించిన పార్టీ విశాఖ పార్లమెంటు జిల్లా ఇన్చార్జిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ పార్లమెంటు జిల్లా ఇన్‌చార్జిగా తనను నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు సోమ వీర్రాజుకి కృతజ్ఞతలు తెలిపారు.

## బెండవోలులో గడపగడపకు మన ప్రభుత్వం



చోడవరం, మే 20, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం చోడవరం మండలం బెన్నవోలు గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మండల పొందుతున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తికి రానున్న రోజుల్లో అండగా నిలిచి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పన అత్యవసర పనులు చేపట్టేందుకు తక్షణ నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా బెన్నవోలు గ్రామంలో కాలువలు నిర్మాణానికి పంచాయతీ భవనం మరమ్మతుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే పర్యటించారు. అలాగే సంక్షేమ పథకాలపై విడుదల చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శంకర్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసులమ్మ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు మూడెడ్ల సుధీర్ అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్ పరిశీలించిన ప్రత్యేక అధికారి



మాడుగుల, మే 20, ప్రభాతవార్త

హౌసింగ్ డే పురస్కరించుకొని శనివారం మండలం కే వల్లాపురం గ్రామంలో జగనన్న హౌసింగ్ లేఔట్‌ను మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు మండల స్థాయి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఇంకా నిర్మాణాలు ప్రారంభించన వారు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని, తడి పొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సచివాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీఎస్ఎల్వీ మీనా కుమారి, ఎల్ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 50 పశువులకు రాబిస్ వ్యాక్సినేషన్



మాడుగుల, మే 20, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని జైతవరం సింగవరం మెట్ట వద్ద ఉన్న లాలం వారి కల్లాలుదగ్గర శనివారం 50 పాడి పశువులకు రాబిస్ వ్యాక్సిమేషన్ టీకాలు వేశారు. చిడికాడ పశు వైద్య అధికారిని డాక్టర్. జి గాయత్రి దేవి ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి పశువులకు సోకకుండా వాటిని రక్షించడానికి ముందస్తు టికాలు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు ఆదేశాల మేరకు వేస్తున్నామని పశు వైద్య అధికారిని చెప్పారు. పశుసంవర్ధక సహాయకులు మార్తా శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ లాలం నాగేశ్వరరావు, లాలం సత్యం కురచా అప్పలనాయుడు, పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళల అధిక అభివృద్ధి స్టేట్ బ్యాంకు లక్ష్యం: డీజీఎం



చోడవరం, మే 20, ప్రభాతవార్త

మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా స్టేట్ బ్యాంక్ మహిళలను ప్రోత్సహిస్తుందని స్టేట్ బ్యాంక్ డీజిఎం చెప్పారు. శనివారం బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలతో నిర్వహించిన సమావేశంలో విశాఖపట్నం డీజీఎం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలని, మీ కుటంబంలో అందరూ చదవాలని, మీ పిల్లలకు ఎడ్యుకేషన్ లోన్స్ అందిస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళలకు లోన్స్ 10లక్షలు నుండి 20లక్షలు అందిస్తామని, అందరు వినియోగించుకోమని తెలిపారు. స్టేట్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎంఐ కొండలరావు మాట్లాడుతూ ఈ ప్రాంతం వ్యవసాయంపై ఆధార పడింది అని గుర్తించాము కావున డైరీ ఫామ్స్ లోన్స్ అందిస్తామని,యువత రైతులు ముందుకు రావాలని కోరారు. రాక్ సీఎం శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఎస్‌బిఐలో ఇన్సూరెన్సు సదుపాయం వినియోగించుకొని మరణం తరువాత కుటుంబం కి భరోసా కల్పించాలని కోరారు. బ్యాంకు సేవలు వినియోగించు కోవాలని కోరారు. స్థానిక బ్యాంకు మేనేజర్ ఎమ్ రాజశేఖర్ మాట్లాడుతూ మా బ్రాంచ్ పరిధిలో 600గ్రూప్స్ కలవని, 2మండలాల నుండి ఖాతా దారులు కలరని 100 శాతం రికవరి జరుగుతుందని, బ్యాంకు వ్యవసాయ, డ్వాక్రా రుణాలు ఎక్కువని తెలిపారు. ఈ బ్యాంకు పరిధిలో పీఎంజేజేబి వై ఇన్సూరెన్స్ ద్వారా ఆక్సిడెంట్ జరిగిన కుటుంబాలికి 2లక్షలు చొప్పున 8 కుటుంబాలకు అందించమన్నారు. సీసీలు గణేష్, దేముడుబాబు, సిఎలు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యాన కేంద్రం 5వ వార్షికోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ




మునగపాక, మే 20, ప్రభాతవార్త

మండలంలో నాగులపల్లి చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యానకేంద్రం మీద వార్షికోత్సవ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు.బుద్ధ సీఈవో పులమరిసెట్టి చంద్ర వాని, ప్రెసిడెంట్ శానా త్రినాథ్ కార్యదర్శి పెంటకోట రాజేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధ్యాన గురువు సుజాత మాట్లాడుతూ నాగులపల్లిలో చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఐదో వార్షికోత్సవం 22వ తేదీన ఘనంగా జరుగుతుందని అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరమ్మ, రోటరీ ప్రతినిధులు పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాడుపెద్దు పాలుకొలుపు మహొత్సవ గోడపత్రిక ఆవిష్కరించిన బొడ్డేడ

### వాడ్రాపల్లిలో 26,27 తేదీల్లో పాలుకొలుపు



మునగపాక మే 20 ప్రభాతవార్త

ఈనెల 26,27 తేదీల్లో వాడ్రాపల్లిలో జరిగే పాలు కొలుపు మహొత్సవానికి సంబంధించిన గోడపత్రికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కోయి లాడ దశావతారం, పెతకంశెట్టి భాస్కరరావు మాట్లాడుతూ ఈ పాలు కొలుపు కార్యక్రమానికి 12 గ్రామాలు నుండి సేవ గరిడీలు వస్తాయని 27వ తేదీన భారీగా అన్న సమారాధన ఉంటుందని తెలిపారు. జిల్లా నలుమూల నుండి సేవాదాసులు వస్తారని భక్తులు తరలివచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

## ఎంపీ నిధులు 67 లక్షలతో చూచుకొండలో అభివృద్ధి పనులు



మునగపాక, మే 20, ప్రభాతవార్త

మండలంలో చూచుకొండ గ్రామంలో 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణానికి శనివారం ఎంపీ డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి,ఎమ్మెల్యే కన్నబాబు రాజు శంకుస్థాపన చేశారు.అలాగే 12 లక్షలతో నిర్మించిన దోబిఖాను, 5 లక్షలతో నిర్మించిన రుద్రభూమి ప్రహరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, డాక్టర్ విష్ణుమూర్తి, ఎంపీపీ మళ్ల జయమ్మ, జడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, చూచుకొండ గ్రామ సర్పంచ్ సూరి అప్పారావు, గణపర్తి గ్రామ సర్పంచ్ చదరం నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, చూచుకొండ ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్ కుమార్,తిమ్మరాజుపేట గ్రామ ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, పిఏసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు, బొడ్డేడ లిల్లీ, సరిసా శ్రీను,అన్ని శాఖ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటరీలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొక్సో చట్టంపై వాడ్రాపల్లి గ్రామస్తులకు అవగాహన



మునగపాక, మే 20, ప్రభాతవార్త

మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో శనివారం పొక్సో చట్టం,బాల్య వివాహాలు, స్త్రీలపై జరుగు గృహహింస, వరకట్న వేధింపులు, యాసిడ్ దాడులు తదితర నేరాల నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రైమ్ పోలీసులు, సచివాలయ మహిళా పోలీసులు ఇక్కడ మహిళలకు పొక్సో చట్టం-2012 గురించి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల ప్రభావం దానివలన కలిగే ఇబ్బందులను వివరించారు. వివిధ అంశాలను వీడియో ప్రజంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. అదేవిధంగా వేసవిలో ఎక్కువగా నేరాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మేడలపై పడుకునే వారంతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కోలనీల్లో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యా లింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎఎస్పీ



హుకుంపేట, మే 20, ప్రభాతవార్త

హుకుంపేట మండలం మఠం పంచాయతీ లోగల మత్స్యా లింగేశ్వర స్వామిని అల్లూరి జిల్లా ఎఎస్పీ ధీరజ్ కుమార్(ఐపీఎస్) దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఆలయ కమిటీ సభ్యులతో ఏఎస్పి ధీరజ్ కుమార్



హుకుంపేట, మే 20, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణిలకు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారిణి గుడిసేల భూలోకమ్మ అన్నారు. శనివారం మండలంలోని పర్యటనలు భాగంగా డీ చింతలవీధి, ఉరాడబొడ్డపుట్టు అంగన్వాడి కేంద్రాంలో ఆకాశ్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాంలో రికార్డులు పరిశీలించారు. ఈ నేపధ్యంలో అంగన్వాడి కేంద్రాంలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాలను గర్భిణిలకు సక్రమంగా అందించాలని అన్నారు. గ్రామల్లో సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గర్భిణిలు సుఖ ప్రసవాలు జరిగేందుకు వైద్యా సిబ్బంది అవహాహన కల్పించాలన్నారు. గర్భిణిల ఆరోగ్యంపై ఎన్ఎంలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంపు మండలాల్లో మెరుగైన వైద్య సేవలకు చర్యలు

### జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి: డా. శంకర ప్రసాద్-చింతూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు భేష్



మోతుగూడెం/చింతూరు, మే20, ప్రభాతవార్త

ముంపు మండలాల్లో ఉన్న చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు భేష్ గా ఉన్నాయని పాడేరు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్. శంకర ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన చింతూరు ఆసుపత్రిని సందర్శించి అక్కడ పేదలకు అందుతున్న వైద్య సేవల గురించి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు సమీపంలో ఏజెన్సీలో ఉన్న చింతూరు ఆసుపత్రిలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ వైద్య సేవలు పేదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఇద్దరు గైనకాలజిస్టులను, ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, పిడియాట్రియన్, జనరల్ మెడిసిన్ ఇతర స్పెషాలిటీ వైద్యులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో సిజేరియన్ ఆపరేషన్‌లతో పాటు ఎముకల శస్త్రచికిత్సలు కూడా రెగ్యులర్‌గా జరగం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. అలాగే చిన్న పిల్లలకు సంబంధించిన ఎన్ఆర్‌సీ, ఎస్ఎన్‌సీయు వైద్య సేవలు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే డయాలసిస్ కేంద్రం ద్వారా కూడా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ యూనిట్లను ఆయన పరిశీలించారు. అంతేకాకుండా బ్లడ్ బ్యాంకు, ల్యాబ్, ఫార్మసీ గదులను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులలతో పాటు సిబ్బంది పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే చింతూరు ఏరియాలో ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. అనంతరం వైద్యాధికారులు సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అంతకు ముందు గతంలో పని చేసిన సీనియర్ అసిస్టెంట్‌కు సంబంధించిన దానిపై విచారణ చేపట్టారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎంవీ కోటిరెడ్డి, గైనకాలజిస్టులు డా.రమణారావు, డా.శశికళ, ఆర్థోపెడిషియన్ డా.కౌశిక్, జనరల్ మెడిసిన్ డా.సాయి కిశోర్ పిడియాట్రిషియన్ డా.హర్షవర్ధన్, ఎన్ఆర్‌సి డాక్టర్ చంద్రబాబు, సీనియర్ సిస్టర్ నూపా శశిరేఖ దేవి, సీనియర్ అసిస్టెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### గిరిజనులకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న డా కంట స్వాతి -నిత్యం గిరిజనుల అవసరాలు తీరుస్తూ గిరిజనులకు అన్ని విధాలా తోడుగా నిలుస్తున్న డా.కంటా స్వాతి



రంపచోడవరం, మే 20, ప్రభాతవార్త

రంపచోడవరం మండలం ఆకురు పంచాయతీ కింటుకురు గ్రామంలో ఆమె పర్యటించారు. అక్కడ గిరిజనులకు బట్టలు నిత్యవసరసరుకులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, మెడిసిన్, సోలార్ లైట్లు, పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గిరిజనుల జీవితాలు చాలా ఘోరమైన స్థితిలో ఉన్నాయని ఆమె ఆవేదన చెందారు. రంపచోడవరం ఐటీడీఏ సమీపంలో ఉన్న గ్రామాలలో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటే దూర ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. కనీసం నేటికి రోడ్డు సదుపాయం కూడా లేకుండా కాలినడకనే మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అనారోగ్యంతో బాధపడుతున్న వారు, గర్భిణులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సదుపాయం మంచినీటి సౌకర్యం గిరిజనులకు అందాల్సిన కనీస మౌలిక వసతులు అందేలా చూడాలని కోరారు.

## శ్రీరామగిరి రాజులు స్వామి కొలుపు జాతరకు ఏర్పాట్లు పూర్తి



వి.ఆర్.పురం, మే 20, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో 21 ఆదివారం నుండి తొమ్మిది రోజులపాటు అత్యంత నియమ నిష్టలు, భక్తి శ్రద్ధలతో జరుగనున్న రాజుల స్వామి వారి కొలుపు జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం రాజులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉత్సవ కమిటివారు ముస్తాబు చేశారు. జాతరకు సంభందించిన ఏర్పాట్లు పూర్తైనట్లు జాతర కమిటీ సభ్యులు ఆత్మకూరు కాంతారావు తెలిపారు. ఈ జాతర నాయికపోడు గిరిజనులు, గ్రామస్థులు సంయుక్తముగా నిర్వహించటం ఇక్కడ అనువాయితీ. ఎంతో నియమ, నిష్టలతో ఇక్కడ జరిగే జాతరకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు. రాజులు స్వామివారి జాతరకు అదికారులు, ప్రజా ప్రతినిధులు, పత్రికేయులందరికి ఆహ్వానిస్తున్నట్లు, నిర్వాహక కమిటి సభ్యులు ఆత్మకూరి కాంతారావు, రాజుల జాతర గిరిజనులు తెలిపారు. స్వామివారి జాతరలో, భక్త జనులు పాల్గొని, స్వామీ కృపా కటాక్షాలు పొంది, మొక్కులు చెల్లించుకోవాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యలపై జరిగిన పోరాటాల్లో శిరమయ్య అగ్రభాగాన నడిచేవారు



విఆర్ పురం, మే 20, ప్రభాతవార్త

గిరిజనుల పోడు భూముల సమస్య నుండి మొదలుకొని మండలంలో జరిగిన అనేక పోరాటాల్లో శిరమయ్య అగ్రభాగాన నిలిచేవారని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్య నారాయణ గుర్తుచేశారు. శనివారం వి.ఆర్.పురం మాజీ ఎంపిపి కారం శిరమయ్య రెండవ వర్ధంతి వేడుకలను చిన్నమట్టపల్లి గ్రామంలో సిపిఎం శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. శిరమయ్య స్మారక స్థూపం వద్ద శిరమయ్య సతీమణి ముత్తమ్మ, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణలు శిరమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపిపి కారం లక్ష్మి స్మారక స్థూపం వద్ద సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి, ప్రజా నాట్యమండలి కళాకారులు ఆసు లక్ష్మయ్య, చినమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్‌లు మాట్లాడారు. శిరమయ్య సిపిఎం ఉద్యమ నిర్మాణానికి అందించిన సేవలను గుర్తుచేసుకొని నెమరవేసుకున్నారు. అమర వీరుల స్ఫూర్తితో ప్రజా సమశ్యల పట్ల పోరాటాలను ఉధృతం చేస్తామని, పునరుద్ఘటించారు. సిపిఎం నాయకులు కారం సుందరయ్య, వాళ్ళ కృష్ణా రెడ్డి, వడ్లాది రమేష్, గూటాల శ్రీనివాస్ రావు, పోడియం శ్రీరామూర్తి, గుండిపూడి లక్ష్మణ రావు, సీలం తాతబాబురెడ్డి, ఆత్మకూరు కాంతారావు, సోడి మల్లయ్య, కుంజా కన్నయ్య, చిక్కల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్పాత్‌పై ఆక్రమణలు తొలగింపు



మాధవధార, మే 20, ప్రభాతవార్త

కంచరపాలెం నుండి ఊర్వశి జంక్షన్ వరకు ఉన్న ఫుట్పాత్లను, కంచరపాలెం రైతుబజార్ రోడ్డు ను మరియు తాడిచేట్లపాలెం నుండి బర్మా జంక్షన్ వరకు ఉన్న ఎన్‌హెచ్- 16 రోడ్డులో ఉన్న సర్వీస్ రోడ్డులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తు, రోడ్డులపై వాహనాలు నిలిపి ఉంచి పాదచారులు, వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా ట్రాఫిక్‌కి అంతరాయం కల్గిస్తున్నట్లుగా పలువురు స్థానిక ప్రజలు ట్రాఫిక్ సి.ఐ.మళ్ళా అప్పారావు దృష్టికి తీసుకువెలడంతో తన సిబ్బంది ఎస్ఐ పాపారావు, హెచ్‌సీ సుబ్బారావు, సెక్రటేరియట్ సిబ్బందితో ఈరోజు ఉదయం ప్రత్యేక డ్రైవ్ ద్వారా రోడ్ల పై ఉన్న ఆక్రమణలను తొలగించారు. రాంగ్ పార్కింగ్ ఉన్న వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా సి.ఐ. మల్ల అప్పారావు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రతిఒకరు సహకరించాలని పాదచారులు, వాహనదారులు వెళ్లేందుకు వీలుగా ఫుట్పాత్లను ఖాళీచేయాలని, ఫుట్పాత్లు ఆక్రమించడంతో పాదచారులు విద్యార్థులు రోడ్లపై నడుస్తూ యాక్సిడెంట్ బారిన పడుతున్నారని తెలిపారు. రోడ్లపై రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపై ప్రత్యేక్ డ్రైవ్ ద్వారా ట్రాఫిక్కి అడ్డంగా ఉన్న తోపుడు బళ్ళు తొలగించడం జరిగింది అని, రోడ్డు పై ట్రాఫిక్ కి అడ్డంగా ఉన్న వాహనాలపై కేసులు నమోదు చెసి జరిమాణ విధించామని సీఐ చెప్పారు.

## హనుమంతువాక జంక్షన్‌లో డ్రంక్, డ్రైవ్‌పై ప్రత్యేక కార్యక్రమం



మాధవధార, మే 20, ప్రభాతవార్త

యునైటెడ్ నేషన్ రహదారి భద్రత వారోత్సవంలో భాగంగా నిన్న హనుమంతువాక జంక్షన్‌లో మద్యం సేవించి వాహనం నడుపరాదని, హెల్మెట్ ధారణపై అవగాహన కార్యాక్రమం జరపడం జరిగింది. అనంతరం రహదారి భద్రతకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యాక్రమంలో డి.టి.సి రాజ రత్నం, ఆర్.టి.ఓలు రాం కుమార్, ఐ వేణుగోపాలరావు, మోటారు వాహన తనిఖీదారులు ఎం.బుచ్చి రాజు, సహాయక మోటారు వాహన తనిఖీదారులు శ్రీనివాస్ యాదవ్, సుమస్ కుమార్ తదితరులు, ద ఎబిలిటి పీపుల్ అధినేత దిలీప్ కుమార్ పాత్రో కూడా పాల్గొన్నారు. అనంతరం డ్రంక్, డ్రైవ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి నడుపుతున్న ఇద్దరుపై కేసులు నమోదు చేయడం జరిగింది.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మే 20, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు విద్యుత్ నగర పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వంచాలని ఆదేశించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టిటి అందజేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించి డా.సలహా మేరకు నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్టు ప్రోత్సహించాలని కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికీ తెలియజేసి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని,ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ హాజరు రిజిష్టర్‌లో కూడా సంతకాలు ఆయన ఆదేశించారు. ఈ సమీక్షలో పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## 21న అఖిల భారత ఆదివాసీ సదస్సు

జగదాంబ,మే20,ప్రభాతవార్త

అఖిల భారత ఆదివాసీ సదస్సు విశాఖలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరగనుందని ఆదివాసీ అఖిలభారత సదస్సు నిర్వహణ కమిటీ , ఆహ్వాన సంఘ కమిటీలు తెలిపాయి. ఈ సదస్సులో జార్ఖండ్ రాష్ట్ర పూర్వ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ వాసవికిరో ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు.ముఖ్య అతిధిగా రపముఖ న్యాయవాది పల్లాత్రినాధరావు, ముఖ్యవక్తగా ఎఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడనున్నారు. దాదాపు పది రాష్ట్రాల నుండి ఆదివాసీ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.కార్యక్రమానికి అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజలంతా చంద్రబాబునాయుడు పాలనను కోరుకుంటున్నారు

### -సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు -మాజీ ఎమ్మెల్యే పీలా గోవివంద సత్యనారాయణ

అనకాపల్లి,మే20,ప్రభాతవార్త

నిన్నటి అనకాపల్లి పట్టణంలో నిన్న జరిగినరోడ్‌షోకు వచ్చిన జనసము ద్రాన్ని చూసి వైకాపానాయకులకు ఓటమి భయం పట్టుకుందని మాజీ శాసనసభ్యులు నియోజకవ్గ టిడిపి ఇన్‌చార్జి పీలాగోవింద సత్యనారాయణ అన్నారు. ప్రజలందరూ చంద్రబాబునాయుడు పాలనను కోరుకుంటున్నారు అనడానికి నిన్నటి సభ నిదర్శనం అన్నారు. బాబు వస్తేనే జాబు సవస ఉతందనియువత నమ్మారు అని అందుకే యువత స్వచ్ఛందంగా తరలివచ్చారు అని అన్నారు. నిన్నటి రోడ్‌షో, సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసారు. టిడిపి అధికారంలోకిరాగానే అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేస్తామని , నల్లబెల్లంపై నిషేధం ఎత్తివేస్తామని హామి ఇచ్చారని, తమ ప్రభుత్వం రాగానే తప్పకుండా అమలుచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మళ్ళసురేంద్ర,కాయల మురళీ,బిఎస్ఎంకె జోగినాయుడు, పోలరాపు త్రినాథ్, సబ్బవరపు గణేస్, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోటరాము,వేగి గోపిసత్తిబాబుకృష్ణ, ఎంఎస్ఎన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్

కశింకోట,మే20,ప్రభాతవార్త

కశింకోట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలను విదా్యశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలకు పంపిణి చేసి నాలుగో విడత జగనన్న కిట్లను పరిశీలించారు. పిల్లలకు ఇచ్చే బూట్లను నాణ్యతను పరిశీలించారు. అలాగే సిఆర్పిలు పార్ట్‌టైం ఇన్‌స్పెక్టర్ పనివిధానం గురించి ఆరా తీశారు. విద్యార్డులకు ఇచ్చే కిట్లలో నాణ్యతాలోపం ఉంటేతనకునేరుగా తెలియచేయాలని చెప్పారు. అధికారులు అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ఎవరైతే సరిగా పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుక వెనకాడబోనని హెచ్చరించారు. కశింకోటలో ఏర్పాటు చేసిన విదా్యర్థుల మెటీరియల్‌లను ఎక్కడ ఎంఇఒ సిఆర్పిలు ఎమ్మెస్ కో ఆర్డినేటర్ పార్ట్‌టైం ఇన్‌సె్పక్టర్‌లు ఐఇఆర్టి ఉపాధ్యాయులు చేసిన పని విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తంచేసారు.



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ జిల్లా మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ ప్రోగ్రామ్ ముగించుకొని నారా చంద్రబాబునాయుడు గారు విమానాశ్రయంలో 51వ వార్డు స్వర్గీయ సనపల సీతారామాంజనేయులు కుమారుడు సనపల కీర్తి బాబుని కలిసి సాలువ కప్పి సంపంగి పూలు దండ వేసి బాబుని సత్కరించుకొని ఆయనతో వాళ్లు నాన్న స్వర్గీయులయ్యారని బాబుతో ముచ్చటించారు. (మాధవధార, ప్రభాతవార్త)

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
ఆదివారం, 21 మే 2023

# నాడు-నేడు పనుల పరిశీలించిన కలెక్టర్



**బలిజిపేట, మే 20 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ దశలో జరుగుతున్న నాడు-నేడు పనుల పరిశీలనలో భాగంగా మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికముగా సందర్శించారు. కళాశాలలో జరుగుతున్నటువంటి టాయిలెట్స్ నిర్మాణం, తరగతి గదులలో గ్రానైట్స్ గచ్చులు, లేబరేటరీల మరమ్మతు తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలకు కోటి 20 లక్షల రూపాయలు మంజూరైనట్టుగా అందులో భాగంగానే ఈ పనులను చేపడుతున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు.

# ఆసుపత్రి రోగులకు సౌకర్యాలు కల్పించాలి

## - మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు



**సాలూరు, మే 20 ప్రభాతవార్త :** సాలూరు పట్నణ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఉదయం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు అక్కడ రోగులకు సౌకర్యాలు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించారు. రోగుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని వారికి సరైన సదుపాయాలు అందుతన్నాయో లేవో అని ఆసుపత్రి డాక్టర్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని వారికి పలు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా సరైన భోజన సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల హాస్పిటల్‌ను పరిశీలించారు. వైసీపీ నాయకులు కర్రి అప్పలస్వామి, తాడ్డి శంకర్రావు, బీసరపు బాలకృష్ణ, పాలవలస మధుసూదన్ రావు, కర్రి మహేష్ మునిడిబిల్లి అప్పారావు, పతివాడ శివ, కొల్లి వెంకటరమణ, దాసరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మళపాలెంలో వడ దెబ్బపై అవగాహన



**కొత్తవలస, మే 20 ప్రభాతవార్త :** పీహెచ్‌సి వియ్యంపేట పరిధిలో గల నిమ్మళపాలెం ఉపాధి హామీ వేతనదారులుకి వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు ఉపాధి హామీ ఏపిఓ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ గొంప శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ చేసి వడ దెబ్బపై అవగాహనా కల్పించినట్లు హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. సర్పంచ్ కొట్యాడ నిర్మలా సాయి, శ్రీనివాసరావులు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.జ్వరం, తలనొప్పి, వాంతులు అవడం, కళ్ళు తిరగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే నీడ ఉన్న ప్రదేశంలో ఉంచి బట్టలు వదులు చేసి గాలి తగిలేటట్లు చూడాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ గాని, నిమ్మకాయనీళ్లు, కొబ్బరి నీళ్లుగాని పడితే డీ హైడ్రేషన్‌కి గురికాకుండా ఉంటారని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్న వాళ్లు రెగ్యులర్‌గా మందులు వేసుకోవాలని తెలిపారు. పని చేసేటప్పుడు ఖైనీ, గుట్కా, పొగాకు త్రాగరాదని తెలిపారు. జ్వరం, జలుబు, వాంతులు, విరోచనాలకు హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో మందులు అందుబాటులో ఉన్నాయని ఎంఎల్‌హెచ్, ఎఎన్ఎం, ఆశ వర్కర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కొట్యాడ శ్రీనివాసరావు, ఏపిఓ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏఎన్ఎమ్ లక్ష్మి, ఆశ వర్కర్ ఈశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, మేట్లు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో కథలపై అవగాహన



**రామభద్రపురం, మే 20 ప్రభాతవార్త :** రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులచే శనివారం గ్రంథాలయంలో ముందుగా చందమామ కథలు, అక్బర్ బీర్బల్ కథలు వంటి వినోద దాయకమైన కథలు చదివించిన అనంతరం లైబ్రేరియన్ బి.సత్యవాణి విద్యార్థులకు గణితంలో మెలకువలు గురించి విపులంగా ఒక్కొక్కరికీ తెలియజేసి ఒక్కొక్కరినీ అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు



**బలిజిపేట, మే 20 ప్రభాతవార్త :** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పెద్ద పెంకి గ్రామంలో నేతాజీ గ్రంథాలయం వ్యవస్థాపకులు ఈర్ల సంజీవ నాయుడు చేతుల మీదుగా మజ్జిగ చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికులు మరియు ప్రజల యొక్క దాహార్తిని తీర్చేందుకు పెద్ద ఎత్తున ఎన్టీఆర్ అభిమానులు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కొత్తపేట సత్యనారాయణ స్వామి ఆలయంలో

# ప్రత్యేక పూజలు, అన్నసమారాధన



**నెల్లిమర్ల, మే 20 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ సువ్వాడ వనజాక్షి దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండలంలోని కొత్తపేటలోని రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో వనజాక్షి, రవిశేఖర్ దంపతుల పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సుమారు 350 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్‌తో పాటు కొత్తపేట మాజీ సర్పంచ్ గురాన అసిరినాయుడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, పార్టీ నాయకులు కలిశెట్టి శ్రీనివాసరావు, పంచాది కిరణ్, రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ చేతుల మీదుగావాలంటీర్లకు సన్మానాలు



**దత్తిరాజేరు, మే 20 ప్రభాతవార్త :** మండలంలోని షికారుగంజి, రామచంద్రపురం సచివాలయంలో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లకు ఎంపిపి సింహాద్రి అప్పలనాయుడుచేతులు మీదుగా శనివారం సన్మానాలుచేసి. సేవామిత్ర పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ప్రజలు ఏ ఆఫీసు చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సచివాలయాలను నిర్మించి అందులో 50 కుటుంబాలకు ఒక వాలంటరీ నియమించారని వారి కష్టపడి పనిచేసినందుకు వాలంటీరీలకు వందన కార్యక్రమం కింద సేవా వజ్రం సేవా రత్నం సేవా మిత్రులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాలంటీర్లకు సన్మానం చేసి సేవా మిత్రులకు 10 వేలు చొప్పున నగదు బహుమతులు అందించామన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాలు ఏ ముఖ్యమంత్రి చేయలేదని మీరు గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని ప్రతి కుటుంబం జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉన్నారని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు ఓటు ద్వారా రుణం తీర్చుకోవాలని వాలంటీర్లు అందరూ కష్టపడి పనిచేసి. పార్టీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని తెలియజేశారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు.బమ్మిడి అప్పలనాయుడు. మిత్తి రెడ్డి రమేష్ నాయుడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ పనేంద్ర. ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సర్పంచ్ బేత శ్రీదేవి సుంకరి వెంకటరమణ. గ్రామ పెద్దలు. ఆల్తి గణపతి. గోపి పాల్గొన్నారు.


# భూ సర్వేతో శాశ్వత సమస్యలకు పరిష్కారం

## - నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు



**నెల్లిమర్ల, మే 20 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం సర్వే కార్యక్రమం వల్ల భూసరిహద్దు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో సర్వే ఏర్పాట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ సర్వేకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సర్వే ద్వారా దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ప్రధానంగా జరజాపుపేటలోని 103 సర్వే నంబర్‌లో ఐదు సబ్ డివిజన్‌లకు సంబంధించి 1.5 ఎకరా మాత్రమే దేవస్థానం భూమికాగా, మొత్తం 103 సర్వే నంబర్ భూమిని దేవస్థానం భూమిగా రిమార్కు చేయడం వల్ల జిరాయితీ భూములు గల రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సర్వేలో ఈ తరహా సమస్యలకు పరిష్కారం లబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు,వైసిపి నాయకులు నల్లి శ్రీను,తుమ్మ నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్,తుమ్మ వెంకటరమణ, సిపిఐ సీనియర్‌నాయకుడు తాలాడ సన్నిబాబు, అవనాపు మురళీకృష్ణ, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్,టిపిఓ జనార్ధనరావు, మండల సర్వేయర్ టి.దివ్య మానస , విఆర్ఓ వెంకటలక్ష్మి, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి



**పార్వతీపురం, మే 20 ప్రభాతవార్త :** ఈ నెల 24 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో పరీక్ష ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులతో వైద్య శిబిరాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగు నీరు అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ చేసి, బ్లీచింగ్ వేయాలని, జిల్లా వైద్య శాఖ అధికారి ప్రతీ కేంద్రంలో ప్రథమ చికిత్సకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో వుండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 వరకు జరుగు తాయని ఆ సమయంలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇద్దరు మహిళా పోలీసులు, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను నియమించాలని పోలీసుశాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్లు, సూపర్వైజర్లు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు తీసుకురాకూడదని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్‌టిసి బస్సులు నడపాలని ఆయన ఆదేశించారు. ఆర్‌టిసి బస్సులలో ప్రయాణానికి ప్రభుత్వ మార్గ దర్శకాలు అనుసరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఏడ్యుకేషన్ అధికారి డి.మంజులా వీణ, బోర్డు అఫ్ ఇంటర్ ఇంటర్మీ డియట్ రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఎం.ఆదినారాయణ, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు డి.రవి, విద్యా శాఖ సహాయ సంచాలకులు పి.వెంకటేశ్వర రావు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్. సుధాకర్, మున్సిపల్ సహాయ ఇంజినీర్ ఆనంద్, సిఐ ఎ.వి.ప్రభాకర రావు పాల్గొన్నారు.

# చంద్రబాబు బీసీలకు చేసిందేమిటి?

## కురుపాంలో వైసీపీ నాయకులు నిరసన



**కురుపాం, మే20, ప్రభాత వార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బీసీలకు చేసింది శూన్యమని కురుపాం నియోజకవర్గ వైసీపీ నాయకులు అన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో రావాడ జంక్షన్ వద్ద నియోజకవర్గ వైసీపీ శ్రేణులు చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నినాదాలు చేశారు. 9 సంవత్సరాలు చేయలేని అభివృద్ధి పనులు, పేదలకు ఇవ్వలేని ఇల్లు, 4 సంవత్సరాలలో బీసీలకు ఎన్నో అభివృద్ధి పథకాలను వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి మండలానికి అర్హత గల ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేరిందన్నారు. ఈ కలను నెరవేర్చిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబు సెంటు భూమి శవం పూర్చడానికి కూడా సరిపోదనడాన్ని తప్పుపడుతూ చంద్రబాబు దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మిపురం, కొమరాడ, గరుగుబిల్లి ఎంపీపీలు శెట్టి పద్మావతి, శ్యామల, దీనమయ్య, నియోజకవర్గ అన్ని మండలాల జడ్పిటిసిలు, సర్పంచులు, జిల్లా అధికార ప్రతినిధ నాగేశ్వరరావు, అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు,, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌డిజి సర్వేను త్వరితగతిన పూర్తి చేయండి : ఎంపీడీఓ



**వీరఘట్టం, మే 20 ప్రభాతవార్త :** మండలంలో ఎస్‌డిజి సర్వేను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని ఎంపిడిఓ వై.వెంకటరమణ ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. మహిళా, గర్భిణీలకు సంబంధించి ఇంకనూ 276 ఎఎన్ఎంలు సర్వేను పూర్తి చేయాల్సి ఉందన్నారు. మహిళా పోలీస్, ఎఎన్ఎంలు కలిపి మరో 27 సర్వేలను పూర్తి చేయాలన్నారు. అలాగే 0-5 సంవత్సరాల్లోపు వారికి1278 మందికి మహిళా పోలీసులు సర్వే చేయాల్సి ఉందన్నారు. అలాగే 6-19 సంవత్సరాల వయస్సు వారికి వెల్ఫేర్ అసిస్టెంట్‌లు సర్వే పూర్తి చేసి జిల్లాలో ముందంజలో నిలవాలన్నారు. వారివారి ఆరోగ్య సమస్యలను పూర్తిగా గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి చేయాలన్నారు. వైద్యులతో సంయుక్తంగా ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చినట్లు ఎంపిడిఓ గుర్తు చేశారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆడుగులు వేయాలి

## రాగోలులో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**గుర్ల, మే 20 ప్రభాత వార్త :** బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ ఆడుగులు వేయాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు పేర్కొన్నారు. రాగోలులో గ్రామ సర్పంచ్ చందక బంగారునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంజీవరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికో, మతానికో చెందినవారు కాదని, అంబేద్కర్ అందరివాడని తెలిపారు. ఆయన సిద్ధాంతాలు దేశానికి ఎంతో ఉపయోగ పడుతున్నాయిని వివరించారు. బాడుగూ బలహీన వర్గాలకు హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తరువాత జిల్లా ఎయిమ్ ఇంచార్జి అడ్డూరి సీతాబాబు మాట్లాడుతూ వ్యసనాలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న ఈనాటి యువతీ, యువకు అంబేద్కర్ భావజాలలను అలవరుచుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ కెల్లా భీమారావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భీమారావు మాట్లాడుతూ ఆడవాళ్ళకి సమాన హక్కులు కేటాయించలేదని భావోద్వేగానికి గురైన బాబాసాహెబ్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అంతకముందు గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ముందుగా సాహితీ రమణ అభ్యుదయ గీతాలను ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ గడె సుదర్శనరావు, బి.వి.రమణ, తలే నారాయనప్పడు, ఏపీటీఎఫ్ గుర్ల మండల అధ్యక్షుడు మైలిపల్లి పైడిరాజు, రాగోలు ఎయిమ్ కన్వీనర్ చెర్రి రమణలు, అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు, కార్యకర్తలు దాన రాంబాబు, ఎల్.లక్ష్మణరావు, వెలుగు ఏపీఎంలు డి.సూర్య నారాయణ, సత్యన్నారాయుడు, పాతూరి ఆదినారాయణ, శంకాబత్తుల ఆదినారాయణ, పొట్నూరు రామన్న, ఎస్.రాము, రేగిడి శివ, నూకరాజు, శ్రీరాము, పి.గురుమూర్తి, రాజేష్ పాల్గొన్నారు.

## అటవీ భూ హక్కులు కలిగిన

# రైతులకు రుణ సౌకర్యం కల్పించాలి

## - ఏఏబి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్



**విజయనగరం, మే20 (ప్రభాత వార్త) :** విజయనగరం, మన్యం రెండు జిల్లాలోనున్న అటవీ భూ హక్కులు కలిగిన రైతులకు డిసిసిబి నుండి పంట రుణాలను అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ తెలిపారు. బోర్డ్ సమావేశంలో పెట్టి తీర్మాణం చేసి వచ్చే ఖరీఫ్‌కు తప్పకుండా రుణాలు అందించాలని డిసిసిబి అధికారులకు సూచించారు. కనీస మొత్తాలనైనా ఇవ్వాలన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు నుండి జూన్ మొదటి వారంలో నీటిని విడుదల చేయాలని, అందుకు ప్రాజెక్ట్ ఇంజనీర్లు సిద్ధంగా ఉండాలన్నారు. మిగిలిన జలాశయాల నుండి కూడా అవసరాల మేరకు విడుదల చేయడానికి సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ లోపలే గండ్లు ఉంటే పూడ్చుకొని సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 26 నుండి 29 వరకు యంత్ర సేవా క్రింద యంత్ర పరికరాలను పెద్ద సంఖ్యలో అందించడానికి అవసరమైన ఏర్పాట్లను, లబ్ధి దారుల ఎంపికను వేగవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ విత్తనాల పంపిణీ సక్రమంగా జరిగేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ జెడి తారకరామారావుకు సూచించారు. అదేవిధంగా పచ్చి రొట్ట ఎరువుల పంపిణీ కూడా ఆర్.బి.కెలను సన్నద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాట్లు వేయడానికి లేబర్ సమస్య ఉందని, కొన్ని చోట్ల సకాలంలో ఉడుపులు జరగడం లేదని, ఇందుకోసం యంత్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు మాట్లాడుతూ ఎరువులను, పురుగుమందులు స్ప్రే చేయడానికి మండలానికి 3 డ్రోన్స్ చొప్పున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం కరదీపికను, ప్రకృతి వ్యవసాయంలో నవ ధాన్యాల సాగు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెసి మయూర్ అశోక్, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ డా.అవనాపు భావన, డిసిసిబి చైర్మన్, నాబార్డ్ డీడీఎం నాగార్జున, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలకు పురస్కారం



**శృంగవరపుకోట, మే 20 ప్రభాతవార్త :** జామి మండలం కుమరాం గ్రామంలో జరిగిన గ్రామ వలంటీర్ల సేవలకు పురస్కారాల ప్రధానోత్సవ సచివాలయ వ్యవసాయ కార్యక్రమంలో పాల్గొన్న గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థవైపు దేశం మొత్తం చూడటం మనందరికి గర్వకారణమన్నారు. వివక్ష, లంచం, అవినీతికి తావులేకుండా కులమత రాజకీయాలు పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం మన ముఖ్యమంత్రి కలగన్నారని, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సకారమైందన్నారు. తాము ఎంత సేవ చేస్తున్నామో చూసుకుని పేదల కళ్లలో సంతోషాన్ని, సంతృప్తిని చూడటానికి వలంటీర్లు కష్టపడుతున్నారన్నారు. గ్రామాల్లో ప్రతి యాభై ఇళ్లకు వలంటీర్లను నియమించి వివక్షకు తావులేకుండా పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదని, ప్రభుత్వ పనుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాలన్న భ్రమను తొలగించి, లంచాలిస్తే తప్పపనులు జరగవనే అపవాదుకు పాతర వేసి పారదర్శకమైన పాలన అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి దక్కుతుందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించి సేవామిత్ర అవార్డు పొందిన గ్రామ వలంటీర్లకు శాలువతో సత్కరించి, సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జామి ఎంపిపి సబ్బవరపు అరుణ, జడ్పీటీసీ గొర్లె సరయు, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సత్యారావు, డిసిసిబి ఛైర్మన్ పాండ్రంకి సంజీవి, మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎంపిటిసి పద్మావతి, మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఎంపిడిఒ, తహశీల్దార్, గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బొబ్బిలిలో రైల్వే స్టేషన్‌లో స్లీపర్ తత్కాల్ ప్రారంభం



**బొబ్బిలి, మే20 (ప్రభాత వార్త) :** బొబ్బిలిలో స్లీపర్ తత్కాల్ ప్రారంభం అయ్యాయి. ఉదయం 10 గంటల 3ఏసీ తత్కాల్, ఉదయం 11 గంటలకు స్లీపర్ తత్కాలు ప్రారంభమవుతాయని బొబ్బిలి చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ విగ్నేష్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రిజర్వేషన్ టైమింగ్స్‌లో మార్పు చేశారని, ఉదయం 8 గంట నుండి 12 గంటలు వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 4గంటల వరకు ఉంటాదని తెలిపారు. ప్రతి ఆదివారం 8 గంటల నుండి 12 గంటల రిజర్వేషన్ కౌంటర్ ఉంటాదని విగ్నేష్ గుప్తా తెలిపారు.

# గిరిజన సంఘం జిల్లా మహా సభలు పోస్టర్లు విడుదల




**కురుపాం, మే 20 ప్రభాతవార్త :** మన్యం జిల్లా గిరిజన సంఘము మహా సభలను కురుపాంలో నిర్వహిస్తున్నట్లు గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు. శనివారం దీనికి సంబంధించి గోడ పోస్టర్లును విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 16 17 తేదిలలో నిర్వహించిన మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.గిరిజన హక్కులను, చట్టాలను కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ఎత్తివేస్తున్నారని జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దుచేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. 1/70చట్టాన్ని ఎత్తివేసి గిరిజనుల భూములు అడవుల్ని కార్పొరేట్ పెట్టుబడుదలకు అప్పజెప్పడానికి చూస్తున్నారని అన్నారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు తీసుకొచ్చి గిరిజనులను అడవిలో కి వెళ్ళనివ్వకుండా బ్రిటిష్ కాలం నాటి చట్టాల కంటే ఘోరమైన చట్టాలను తీసుకువచ్చి అటవీ ఉత్పత్తులు గాని కర్రలు గాని జీవనోపాధికి సంబంధించిన ఏ ఆధారాన్ని గిరిజనులు అడవి నుంచి పొందకుండా పటిష్టమైన చట్టాలు చేస్తున్నారని అన్నారు అలాగే నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి గిరిజనులకు చదువు లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పన్నాగం పన్నుతున్నారని దానికి రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి సహకరిస్తున్నాడని అన్నారు మైనింగ్ పేరుతో కొండలన్నీ కార్పొరేట్ పెట్టు బడి దారులకు అప్పజెప్పి గిరిజనులని కొండల మీద లేకుండా చేయడానికి చూస్తున్నారని ఈ దుర్మార్గాలన్నిటిని జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందని అన్నారు కాబట్టి గిరిజనులు అంతా గిరిజనులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించి జూన్ 16, 17 తేదీల్లో కురుపాంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మండంగి రమణ, జిల్లా కార్యదర్శులు మండల శ్రీనివాసరావు, మరణం లక్ష్మణరావు, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కూర్ని సీతారాం, తిరుపతిరావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సేవా దృక్పథం ఉండాలి



**పార్వతీపురం, మే 20 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి సేవా దృక్పథం ఉండాలని అలాగే సేవా సంస్థల ద్వారా, అందుబాటులో ఉన్న పేదలకు వస్తు, వస్త్ర రూపంలో చేసే దానం కొంతలో కొంత పేదలను ఆదుకుంటుందని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ (డిఐఒ) డా. టి.జగన్మోహన్ రావు స్పష్టం చేశారు. శనివారం ఆయన 23 మంది ఒంటరి నిరుపేదలకు, పార్వతీపురం గ్రామ శివారున లెప్రసీ కాలనీ గల రోగులకు తన తండ్రి తెర్లి గౌరి నాయుడు (డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 17వ వర్ధంతి సందర్భంగా తన సోదరి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డా.టి.హేమాక్షితో కలసి రెడ్ క్రాస్ లైఫ్ మెంబెర్ బోటు రామకృష్ణ ఆధ్వర్యంలో దుప్పట్లు, బిస్కెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తన తండ్రి వృత్తిరీత్యా రోగులకు 25 సంవత్సరాలు సేవలందించారని వృత్తిలో ఉండగానే స్వర్గస్తులయ్యారని అన్నారు. రానున్న శీతాకాలంలో ఎంతో మంది అనాథలకు, ఆపన్నులకు, మనం చేసే కొద్ది సేవ కూడా ఆదుకొనే అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా చాలా మంది వస్త్రాలు ఏ మాత్రం సరిపడక పోయినా, నిరుపయోగం ఐనా, చెత్తలో పడేయడం సాధారణమన్నారు. కరోనా వల్ల ఉపాధి కరువై, అన్న, వస్త్రాలు సైతం లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని. అలాంటి వారికి ఏ చిన్న సాయం అందినా దానికి ప్రయోజనం ఉంటుందన్నారు. లెప్రసీ కాలనీ రోగులు డా. జగన్మోహన్ రావు తండ్రి గౌరినాయుడు ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బివి దుర్గాప్రసాద్, సాలాపు అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా కేంద్రాల్లో

# నమోనా క్షేత్రాలు ప్రణాళిక తయారు సిద్ధం చేయాలి



**పాచిపెంట, మే 20 ప్రభాతవార్త :** రైతు భరోసా కేంద్రం పరిధిలో ప్రతి పంటపై ఒక నమూనా క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు అన్నారు. మండలంలో శనివారం పనుకువలస రైతు భరోసా కేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖర్చు తగ్గి దిగుబడి పెంచే విధంగా నమూనా పంటల క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని దీనికిగాను ప్రకృతి సేద్య సిబ్బందితో సమన్వయం ఏర్పాటు చేసుకుని రైతులకు మేలైన సాగు పద్ధతులు గురించి తెలిసేలా క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.

**పత్తి పంట నమూనా క్షేత్రం :** పత్తి పంట చుట్టూ రెండు వరుసలలో జొన్న వేసుకుని గట్ల మీద ఆముదం మొక్కలు నాటుకోవడం ద్వారా పొగాకు లద్దె పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చని రసం పీల్చు పురుగుల ఉనికిని తెలుసుకునేందుకు అక్కడక్కడ నేలచిక్కుడు నాటుకోవాలని పత్తి పంట వరుసల మధ్య కలుపు రాకుండా అంతర పంటలుగా ఉల్లి అపరాలు చిరుధాన్యాలు వంటివి సాగు చేసుకోవాలని దీని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని అంతేకాకుండా అక్కడక్కడ బంతి మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యం పెరిగి మిత్ర పురుగుల వృద్ధి జరుగుతుందని పత్తి పంటలో రిఫ్యూజీ నాటించడం ద్వారా బీటీ ప్రభావాన్ని పెంచవచ్చని పూత దశలో మెగ్నీషియం బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలను వేయించడం ద్వారా దిగుబడి పెంచవచ్చని కాబట్టి పత్తి పంట పండిస్తున్న గ్రామాలలో తప్పనిసరిగా పత్తి పంట నమూనా క్షేత్రాన్ని ఏర్పాటు చేయించాలని తెలిపారు

**వరి పంట నమూనా క్షేత్రం:** వరి పంటను వరుసలలో నాటించడం లేదా డ్రం సీడర్ పద్ధతి లేదా శ్రీ పద్ధతిలో వరి పండించడం గట్ల మీద అదనపు ఆదాయం కోసం కంది కూరగాయలు వంటి పంటలు సాగు చేయించడం కలుపు రాకుండా అజోల్ల వాడటం వలన పంటకు నత్రజని అందడమే కాకుండా పాడి పశువులకు మేతగా వేయడం వలన పాలలో వెన్న శాతం పెరుగుతుందని పక్షిస్తావరాల ఏర్పాటు జిగురు పల్లెలు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే చోడి పంట పండించే చోట తప్పనిసరిగా గులి పద్ధతిలో మాత్రమే పండించేటట్టుగా చూడాలని దీని ద్వారా ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరుగుతాయని కాబట్టి నమూనా పంటల క్షేత్రాలుగా ఎంపిక చేసిన పంట పొలాలలో తప్పనిసరిగా నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలు వేయించాలని తెలిపారు. ఇప్పటినుండే నమూనా పంటల క్షేత్రాల కోసం ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం కొత్తవలస రైతు భరోసా కేంద్రం వద్ద నవధాన్యాల కిట్ల ఆవశ్యకతను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు ప్రకృతి సేద్య అధికారులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను

# మర్యాద పూర్వకంగా కలిసిన మద్రాపు



**విజయనగరం టౌన్, మే20 (ప్రభాత వార్త) :** గజపతినగరం నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృషికి ఆ పార్టీ నేత మద్రాపు సురేష్ తీసుకెళ్లారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజపతినగరం నియోజకవర్గ సమస్యలతో పాటు విజయనగరం జిల్లా వ్యాప్తంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు, మౌలిక సదుపాయల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని అధ్యక్షులకు వివరించారు. జిల్లా సమస్య లపై పార్టీ అధ్యక్షులతో చర్చించారు. అనంతరం పవన్ కళ్యాణ్‌ను శాలువాతో సత్కరించారు.

# గ్రంథాలయంలో వ్యక్తిత్వం వికాసంపై తరగతులు



**గుర్ల, మే20 (ప్రభాత వార్త) :** స్థానిక గ్రంథాలయంలో వ్యక్తిత్వం వికాసంపై ప్రముఖ వాఖ్యాత అరవింద్ కుమార్ యాదవ్ విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రమాణాలు మెరుగు పడాలంటే ఆత్మస్థైర్యంతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. నిత్యం సాధన చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని ఆయన చెప్పారు. కృషి పట్టుదలతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చునని వివారించారు. ఈ కార్యక్రమాన్ని 50 మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. అలాగే స్థానిక పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొని ఇంగ్లీష్ కథలపై తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయం మాస్టర్ రామారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర్ బాలికల భవిష్యత్ బాగు కోసమే సఖిగ్రూపులు



**తెర్లాం, మే 20 ప్రభాతవార్త :** కిశోర్‌బాలికల భవిష్యత్ బాగు చేసేందుకు సఖి గ్రూపుల లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి వానపల్లి లక్ష్మణరావు అన్నారు. శనివారం స్థానిక మండలపరిషత్ సమావేశ భవనంలో మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిశోర్‌బాలికల భవిష్యత్ కోసం వారిని విద్యావంతులుగాను, ఆరోగ్యవంతులుగాను, తీర్చిదిద్దడానికి స్వశక్తితో ఎదగడానికి స్వావలంబన సాధించడానికి అవసరమైన అవకాశాలను అందించడమే సఖీ గ్రూపు ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. 9 నుంచి 19 ఏళ్ళు మధ్య ఉన్న బాలికలను గుర్తించి, ప్రతి గ్రామంలో కనీసం ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని, ఈగ్రూప్‌ను ముందుండి నడిపించడానికి మహిళా పోలీస్, ఎఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కేంద్రాలలో నెల వారీగా లేదా అవసరం పడినప్పుడు సఖి సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం, పోషకాహారం, మహిళా రక్షణ, ముందుస్తు పెళ్లిళ్లు తక్కువ వయస్సు గర్భం వల్ల కలిగే నష్టాలు, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతలపై అలవగాహన కలిగించాలని తెలిపారు. కిశోర్‌బాలికలకు శిక్షణ నిచ్చుటకు సాఫ్ట్‌స్కిల్స్, వృత్తి నైపుణ్యత కోర్స్‌లలో డిఆర్‌డిఎ, మెప్మద్వారా శిక్షణలను అందించడం జరుగుతుందని తెలిపారు. మొబైల్‌ఫోన్, సోషల్‌మీడియా అనవసర వినియోగం, దీనివల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కలిగించాలని, గ్రామాల్లో మార్పును తెచ్చే సైనికుల్లా కిశోర్ బాలికలను తయారు చేయడంలో ముఖ్య భూమిక వహించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలను, టీనేజ్ గర్భాలను నిరోధించడానికి గ్రామస్థాయి కన్వర్జెన్సీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్మమంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శంబంగి రామకృష్ణ, పంచాయతీ విస్తరణ అధికారి రేగు రాంబాబు, మండల విద్యాశాఖ అధికారి జానా త్రినాధరావు వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

### అప్రకటిత విద్యుత్ కోతలతో

# ప్రజలను ఇబ్బందికి గురి చేయడం తగదు

### బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బేబినాయన



**బొబ్బిలి, మే20 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలపై బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బేబినాయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటికి ఎన్నోసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ రాబడి కోసం ప్రజలపై భారం మోపుతూ విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిన ఈ ప్రభుత్వం ప్రజలపై ఏమాత్రం కనికరం లేకుండా అర్ధరాత్రిలో కూడా కరెంటు తీసివేసి ప్రజలందరినీ చాలా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులతో అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరమన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం తక్షణమే ఈ అప్రకటితో విద్యుత్ కోతలను నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టి మండు వేసవిలో ప్రజలందరినీ ఈ ఉక్కపోతల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.

# కొట్యాడలో వాలంటీర్లకు ఘన సన్మానం



**ఎల్.కోట, మే20 (ప్రభాత వార్త) :** మండలంలోని కొట్యాడ గ్రామంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమం గ్రామ వార్డు వాలంటీర్లను ప్రజలకు వారు చేస్తున్న సేవలకుగాను ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం రాష్ట్రంలో వున్న వాలంటీర్లలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారికీ సేవా వజ్ర, సేవా రత్న, సేవ మిత్ర అవార్డ్స్‌ను ప్రకటించింది. ఈ అవార్డ్స్‌ను సచివాలయ వారి అందజేస్తున్నారు. శనివారం కొట్యాడలో అవార్డ్స్ పొందిన వారికీ ఎంపీపీ ఎంపీడీఓ తహాసిల్దర్‌ల సమక్షంలో అవార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పథకాలను వాలంటీర్లు ఎంతో బాధ్యతగా ప్రజల ఇంటి వద్దకు వెళ్లి అందజేస్తున్న తీరును ప్రశంసించారు పెన్షన్స్ ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి అందిస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే అని ఈ పెన్షన్స్ పంపిణీ ఇంత పకడ్బందీగా అమలు కావడంలో వాలంటీర్ల పాత్ర మరవ లేనిదని కొనియాడారు. ఇలా ఒకటేమిటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు బాధ్యతగ అందిస్తున్న వీరి సేవలను సీఎం జగన్ గుర్తించి ఇలా సన్మానించడం ద్వారా వాలంటీర్లలో మరింత ఉత్సహం నింపినట్లయ్యిందని, ఇది మంచి ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానేస్వర రావు, తహాశీల్దార్ కె.రామకృష్ణ, కొట్యాడ సర్పంచ్ కొట్యాడ దేవి, ఏఎంసి డైరెక్టర్ యర్రా శ్రీనివాసరావు, సతీష్ వైస్ సర్పంచ్, స్థానిక నాయుకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిళ్లా విజయకుమార్ జన్మదిన వేడుకలు




**విజయనగరంటౌన్, మే20 (ప్రభాత వార్త) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిళ్లా విజయకుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు, తూర్పు కాపు యువసేన నాయకులు రౌతు శ్రీనివాసరావు (చంటి) ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 21, 22 డివిజన్ల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కోరుబిల్లి శంకరరావు, సంతోష్, బమ్మిడీ బాల, హంసా శ్రీను, మూర్తి, రౌతు రమేష్, యాగంటి వెంకటేష్, ధర్మవరపు దినేష్, రామేశ్వరపు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# జాలర్ల కుటుంబాలను ఆదుకోవాలి : సిపిఎం




**పాచిపెంట, మే 20 ప్రభాతవార్త :** పెద్ద గెడ్డ రిజర్వాయర్‌లో శుక్రవారం మధ్యాహ్నం వేటకు వెళ్లికి రిజర్వాయర్లో గల్లంతై మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నిర్వాసితులైన మడవలస ఎర్రల్లవలస, గ్రామాలకు చెందిన నిర్వాసి జాలర్లు వేట కొరకు ధర్మకోల్డు సీటును పడవగా ఉపయోగించుకుని చేపల వేట కు వెళ్లి రిజర్వాయర్లో గల్లంతయ్యారు.. మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కోరాడ ఈశ్వరరావు నిర్వాసితుల సంఘం నాయకులు మంచాల పారమ్మ కొండలరావు పెద్దగేడ్డ జలాశయంలో చేపలు పట్టేందుకు వెళ్లిన ఇద్దరు గిరిజన మత్స్య కారులు అని తెలిపారు. 19వ తేదీ సాయంత్రం పెద్దపెద్ద వీధులు సుడిగాలుల్లో ఏర్పడి గల్లంతు గల్లంతయ్యారని గల్లంతయినవారిలో మడ వలస గ్రామానికి చెందిన బంటు జోగయ్య ఎర్రల్లవలస గ్రామానికి చెందిన పుంగారి సీతారాం ఇద్దరు గిరిజనులు చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతవ్వడం కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుతో వినిపిస్తున్నారనీ రిజర్వాయర్లో స్థానిక గిరిజన జాలర్లు ప్రయత్నం చేసిన ఒక్క శవం దొరికిందని మరొకరు ఎంత వెతికినా జాడ దొరకలేదని ఆయన అన్నారు. జిల్లా ఫైర్ సిబ్బంది, విపత్తు విభాగం నుంచి అధికారులైనా వచ్చి తగిన సూచనలు సలహాలతో వారిని వెలికి తీయాలని కోరారు. పెద్ద గేడ్డ జలాశయంలో ఆస్తులు సర్వం కోల్పోయి ఎటువంటి భద్రతలేని కుటుంబాలు వారివి అందుకే ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని అంకితభావంతో ఆ కుటుంబాలకు చేయూతనిచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికన అధికారులు వారిని వెలికి తీయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తవిట్రాజు నిర్వాసితుల సంఘం నాయకులు యస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంకులో పడ్డ కుక్కను రక్షించిన ఫైర్ సిబ్బంది



**గుమ్మలక్ష్మీపురం, మే 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని భద్రగిరి గ్రామంలో గల హాడ్కో కాలనీలో ఓ ఇంటి ఆవరణలో గల సెప్టిక్ ట్యాంక్‌లో ప్రమాదవశాత్తు పడిన కుక్కను గుమ్మలక్ష్మీపురం అగ్నిమాపక సిబ్బంది శనివారం సహాయం అందించి కుక్కను ప్రాణాలతో సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు సుమారు పది అడుగుల లోతు గల సెప్టిక్ ట్యాంకులో ఉదయం వేళలో పడిన కుక్కను కాపాడేందుకు స్థానికులు సాయంత్రం వరకు ప్రయత్నించిన ఫలించలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు, చెత్త నిండు ఉన్న ట్యాంకులో పడిన కుక్క ప్రాణాలతో పోరాడుతుండగా ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది కుక్కను తాళ్ల సహాయంతో ట్యాంకులో దిగి కుక్కను ప్రాణాలతో కాపాడారు. ఈ ఘటనలో కుక్కను ప్రాణాలతో కాపాడిన ఫైర్ ఎస్సై ఎస్ఎఫ్ డి.శ్రీరాములు, ఎల్ఎఫ్ఆర్ ఏర్నిబాబు, డిఓపి ఎన్.రవి, ఎఫ్ఎం పి.ఈశ్వరరావు సిబ్బందికి స్థానికులు అభినందనలు తెలిపారు.

# మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించండి : ఎమ్మెల్యే కళావతి



**వీరఘట్టం, మే 20 ప్రభాతవార్త :** నిరుద్యోగులు పోటీపరీక్షల్లో నెగ్గి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. సీతంపేట ఐటిఐలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో మొత్తం 549 మంది అభ్యర్థులు హాజరు కాగా 223 మంది 14 కంపెనీలలో వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థులకు శనివారం మండలంలోని వండువ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి నిరుద్యోగ యువతకు సరైన కంపెనీలో వారి అర్హతకు తగిన ఉద్యోగాలు ఇప్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇకమీదట పాలకొండ నియోజకవర్గం మొత్తం మీద కూడా నిర్వహిస్తామని, నిరుద్యోగులు అందరూ ఇలాంటి అవకాశాలని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను పొందాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగులు తమ విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించి అందరి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఓ సాయికుమార్, ఐటిఐ ప్రిన్సిపాల్ టి.వి.గిరి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికం

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరంటౌన్, మే20 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో అమలవుతున్న వాలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్లాఘించారు. శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఉత్తమ పౌర సేవలు అందించడంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవ వజ్రా, సేవా రత్న పురస్కారాలను ప్రధానం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో 61 సచివాలయాలలో ముగ్గురు సేవ వజ్ర, 20 మందికి సేవ రత్న, 957 మందికి సేవ మిత్ర అవార్డులకు ఎంపికయ్యారు. 2022-23 సంవత్సరంలో సచివాలయాలలో 79,797 పౌరసేవలు అందించగా 2023 జనవరి నుండి ఇప్పటివరకు 65,014 పౌరసేవలు వాలంటీర్ల ద్వారా అందాయి. ఉత్తమ సేవలు అందించి ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా పురస్కారాలను ప్రధానం చేస్తుంది. ఇందులో భాగంగా అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు శనివారం పురస్కారాలను ప్రధానం చేసి, దుస్సాలువతో సత్కరించారు. ప్రతిభా మెడల్‌ను, బ్యాడ్జిని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ఉత్తమ పౌర సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ వాలంటీర్లు తమ సేవలను అందించడమే కాకుండా కుటుంబ సభ్యులుగా ప్రజలతో మమేకమవుతున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము పర్యటిస్తుంటే వాలంటీర్ల ద్వారా అందుతున్న పథకాలు పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. లంచగొండి, అవినీతి లేకుండా పూర్తి పారదర్శక పాలన నేడు రాష్ట్రంలో కొనసాగడం విశేషమన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు పట్ల ప్రజలలో రోజురోజుకీ ఆదరణ పెరుగుతుందన్నారు. మరింతగా ఉత్తమ సేవలు అందించి అటు ప్రజాప్రతినిధులకు, ఇటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమన్నారు. ఒకటో తేదీ ఉదయానికల్లా అవ్వాతాతలకు పింఛన్లు మంజూరు చేయడంలో వాలంటీర్లు చెబుతున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. మరింత చురుకైనా సేవలను అందించి ఉత్తమ పౌర సేవలు కొనసాగే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం



**మక్కువ, మే 20 ప్రభాతవార్త :** శనివారం కాశీపట్నం గ్రామ పంచాయతీలో గ్రామ వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమంలో భాగంగా మక్కువ జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న నవరత్నాలు, సంక్షేమ కార్యక్రమాలను ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిస్వార్థంగా నేరుగా గడపగడపకు అందిస్తున్న గ్రామ వాలంటీర్లకు వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని వారికి ప్రతిభా పురస్కారాలను అందిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రజలకు వారిధిగా ఉంటూ ఇంకా పేరు ప్రఖ్యాతలు సంప్రదించుకోవాలని అన్నారు. సేవా రత్నం పురస్కారం కాశీపట్నం పంచాయతీకి చెందిన కోనంగి మంగమ్మకు 20 వేలు రూపాయలు అందేయడం జరిగింది. అనంతరం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి మండల పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంపిడిఒ దేవకుమార్, సర్పంచ్ మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన భూముల రీసర్వే



**వేపాడ, మే 20 ప్రభాతవార్త :** వేపాడ మండలం నీలకంఠరాజపురం గ్రామంలో శనివారం వీఆర్వో ఎం.గౌరీ శంకరరావు ఆధ్వర్యంలో రీసర్వే ప్రారంభమైంది. రైతుల యొక్క భూముల హద్దుల నిర్ధారణ విస్తీర్ణము బట్టి రోవర్ సహాయంతో రీసర్వే జరిపారు. ప్రస్తుతం రైతులు వారి వద్ద ఉన్న రికార్డులతో హాజరు కావడంతో మొదటిరోజు సర్వే కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సర్వే డిటి అర్జునరావు రెవిన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# జవాబుదారీతనం అవినీతి లేని సంక్షేమం

### – గడపగడపలో ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



**వీరఘట్టం, మే 20 ప్రభాతవార్త :** జగనన్న పాలనలో జవాబుదారితనం, అవినీతి లేనిసంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసి చూపిస్తున్నారని ప్రజలు కూడా గమనించారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శనివారం మండలంలోని నీలానగరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజలు చెప్పిన సమస్యలు విని పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. గతంలో మాదిరిగా అర్హత ఉన్నవారు సంక్షేమ పథకాలు కోసం ఏ ఒక్కరి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మీ గడపకే ప్రభుత్వం ఇచ్చిన లబ్ధి వస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ విక్రాంత్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఒక సంక్షేమ పథకం అందాలంటే ప్రజలు ఆపసోపాలుపడే దుస్థితి ఉండేదని, నేడు ఆ పరిస్థితి లేదని, అందుకే మన జగనన్నను మరల గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. అలాగే సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందివ్వడంలో దేశంలో ఏదైనా ప్రభుత్వం ఉందంటే అదే మన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఎఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, సర్పంచ్ వావిలపల్లి పురుషోత్తం నాయుడు, వైస్ సర్పంచ్ ముంగపూడి రాంబాబు, వైఎస్సార్‌సీపీ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ అభిమానులు, వీరఘట్టంమండల ప్రభుత్వ అధికారులు, స్థానిక గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులపై ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక దృష్టి



**రేగిడి, మే 20 ప్రభాతవార్త :** మండలం ఉంగరాడ యూనిట్‌లో సోమరాజుపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెంనాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, స్థానిక ఎంపీడీఓ కాశీ విశ్వనాధరావుల చేతుల మీదుగా 25మంది రైతులకు నవధాన్యాలు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న పలు సంక్షేమ పథకాలతో పాటు రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అన్నారు. రైతుభరోసా కేంద్రాలు ప్రతిగ్రామంలో ఏర్పాటు చేయడం రైతులకు పెద్దపీట వేశారని తెలిపారు.రైతులకు వ్యవసాయపట్ల మరింత మక్కువ పెంచే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి.రమాదేవి మాట్లాడుతూ భూమి సారవంతం చేసుకోవడానికి తొలకరి వర్షాలు ముందు పొలంలో నవధాన్యాలు వేసుకోవడం ఉత్తమమైన మార్గమని అన్నారు. ప్రతి ఒక రైతు తప్పనిసరిగా తమకున్న విస్తీర్ణంలో నవధాన్యాలను 20 నుంచి 30 వివిధ రకాల విత్తనాలు ఒక ఎకరానికి 13 కేజీలు చొప్పున వేసుకోవాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలను ఏ విధమైన రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకుండా సహజసిద్ధంగా లభించే వనరులను పుష్కలంగా వినియోగించుకుని పంట పండించుకునే విధంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క రైతు కూడా రైతు భరోసా కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విహెచ్‌ఎ అసిరినాయుడు, పార్వతి, సురేష్, వరలక్ష్మి, ఐఆర్‌సిపి రవి, రమణ, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## చినగోగాడ గ్రామంలో 737 మందికి సంక్షేమ ద్వారా 2.47 కోట్ల లబ్ది

### గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి సచివాలయం పరిధిలోని చినగోగాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీరాజ్ మంత్రి, రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటులో భాగంగా ఇప్పటికే 210 కొళాయిలు గాను 152 కొళాయిలు నిర్మాణం జరిగిందని పాఠశాల వాటర్‌ట్యాంక్ స్థానంలో 30 వేల లీటర్ల నీటి సామర్ధ్యం గల నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 52 లక్షల రూపాయలను మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ప్రభుత్వ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 737 మందికి సంక్షేమం ద్వారా 2.47 కోట్ల రూపాయల లబ్ధిని చేకూర్చామని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పనులలో గాయపడిన మహిళను పరామర్శించి వైద్య ఖర్చులకు అందవలసిన వైద్య ఖర్చులు మంజూరు



చేయాలనీ అధికారులకు సూచన చేశారు. గ్రామంలో 4.05 లక్షల రూపాయలతో నూత నంగా ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని చిన్నారులతో మంత్రి ముత్యాలనాయుడు ప్రారంభించారు. పింఛను పొందుకుంటున్న దివ్యాంగురాలైన రేష్మ అనే బాలిక సమస్యను అధికారులతో సంయుక్తంగా కలిసి పరిష్కరించారు. విద్యుత్ డ్రైనేజీ సిసి రోడ్లకు మరమ్మత్తులకు కావలిసిన నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లాలం శారద జానకిరామ్, ఎంపిపి కురచ జయమ్మ మండల గ్రామస్థాయి అధికారులు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదోళ్ళను అవహేళన చేసిన చంద్రబాబుకు పుట్టగతులుండవ్



గోపాలపట్నం, మే 20, ప్రభాతవార్త

సెంటు స్థలం పేరిట పేదవాళ్ళను అవహేళన చేసినట్టు వ్యాఖ్యానాలు చేసిన చంద్రబాబు నాయుడుకు పుట్టగతులుండవని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమర్శలు గుప్పించారు. శనివారం స్థానిక పెట్రోల్‌బంకు చౌరస్తాలో చంద్రబాబు వ్యాఖ్యానాలను నిరసిస్తూ రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్.ఏ.రహ్మాన్ మాట్లాడుతూ రెండు ఎకరాల నుంచి వందల కోట్ల ఆస్తులు అక్రమ మార్గాన వెనకేసుకున్న చంద్రబాబు నాయుడుకు పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. జీవిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించటానికి డిపాజిట్లు కట్టించుకుని మోసం చేసిన చంద్రబాబుకు తగిన శాస్తి జరుగుతుందన్నారు. జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ నిలువ నీడ లేని వారందరికి గూడు కల్పించేందుకు చర్యలు చేపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారని, దీనిని జీర్ణించుకోలేని చంద్రబాబు అవాకులు చవాకులు పేలుస్తున్నారని విమర్శించారు. కార్య క్రమంలో కార్పొరేటర్ ముర్రు వాణి, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు ఆల్ల కృష్ణ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఎసిపి అన్నపు నర్సింహమూర్తి, సివాలు నర్సింహారావు, ప్రసాదరావు సిబ్బంది సాయంతో బందోబస్తు పర్యవేక్షించారు.

## 23న ఎన్‌టీఆర్ కృష్ణ చిత్ర గీతాలు

### పోస్టర్ ఆవిష్కరించిన ఎం.వెంకటరావు



విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

ఈనెల 23న నటరత్న ఎన్టీఆర్ సూపర్ స్టార్ కృష్ణ చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు భూషన్ (బ్రదర్స్) సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బి ఫణిభూషన్ తెలిపారు. ఈమేరకు రూపొందించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఉదయం డాబాగార్డెన్స్‌లో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎం వెంకటరావు తన చాంబర్లో ఆవిష్కరించారు అనంతరం ఫణిభూషణ్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు, కృష్ణల పుట్టిన రోజులు ఇదే నెలలో కావడంతో భూషన్ (బ్రదర్స్) సంస్థ 31వ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 23వ తేదీన సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో వేడుక చేసిన మనుమల్లాల శిరీషన సంగీత విభావరి నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో రమేష్ పట్నాయక్ శేఖరభషణ్, భూపతిరావు, భాగ్యలక్ష్మీ, యమున, విహారి, గిరిజా శివరంజనీ, తదితరులు ఎన్టీఆర్ కృష్ణ నటించిన చిత్రాల్లోని గీతాలు ఆలపిస్తారని కోబోర్డు సోమేశ్ బృందం సంగీతాన్ని అందిస్తారన్నారు. కార్యక్రమంలో కళానంద్న గౌరవ అధ్యక్షుడు కొంతాల రాజు, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమల రావు, మెలోడీ క్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూములు స్థలముల మార్కెట్ విలువ పెంపు విషయం

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

ఇప్పటికే భవన నిర్మాణ రంగం ఎన్నో సమస్యలతో సతమతమౌతోంది. దానికితోడు యావత్ ప్రపంచాన్ని పట్టి పీడించిన మహమ్మారి కరోనా సమస్య దాని తదనంతరం పరిణామాల వల్ల పరిస్థితులు మరింత జటిలమయ్యాయి నిర్మాణాలు ఎక్కడి కక్కడ ఆగిపోయాయి కార్మికులు వలస వెళ్లిపోయారు ఇలాంటి ఎన్నో సమస్యలతో నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైపోయింది. అందుమూలాన ఇప్పటికీ నిర్మాణ రంగం పూర్తి స్థాయిలో నిర్మాణాలు కొనసాగించే సాధారణ పరిస్థితి ఇంకా చేరుకోలేదు మన రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తారీఖు నుంచి భూములు మరియు స్థలాల యొక్క భూములు స్థలాల యొక్క మార్కెట్ విలువలను పెంచే నిర్ణయం తీసుకోంటోంది. దానివల్ల నిర్మాన రంగం పై అదనపు భారం పడుతుంది అంతిమంగా కొనుగోలు దారుడిపై కూడా భారం పడుతుంది. కాని ఇప్పటికే ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న నిర్మాణ రంగం కోలుకోవడానికి మరింత సహాయం పడుతుంది పైన ఉదహరించిన కారణాలను పరిగణనలోనికి తీసుకొని మన ప్రియతమ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచకుండా నిర్మాణ రంగానికి రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇవ్వాలన్నారు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సంవత్సరానికి భూములు, స్థలాలపై మార్కెట్ విలువల పెంపుదలను వాయిదా వేసి యధా స్థితిని కొనసాగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న భవన నిర్మాణ రంగాన్ని రియల్ ఎస్టేట్ రంగాన్ని పైన పేర్కొన్న తగు చర్య ద్వారా తోడ్పాటు నిచ్చి కాపాడవలసిందిగా మన ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి క్రెడాయి విశాఖ చాప్టర్ తరుపున మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

## సత్యనారాయణపురం లేఅవుట్ టిడ్కో ఇల్లును పరిశీలించిన కమిషనర్



జగదాంబ, మే 20, ప్రభాతవార్త

సత్యనారాయణపురంలో నిర్మిస్తున్న టిడ్కో ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తి కావస్తున్నాయని జివిఎంసి కమిషనర్ సిఎంసాయికాంత్‌వర్మ పేర్కొన్నారు. శనివారం ఆయన అనకాపల్లి సత్యనారాయణ పురంలో నిర్మించిన టిడ్కోఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సత్యనారాయణపురంలో మొత్తం 2,744 టిడ్కోఇళ్ళు నిర్మించడం జరిగిందని, మౌలిక వసతులు డ్రైనేజి, కాలువలు, విద్యుత్ తదితర పనులు పూర్తయ్యాయని, ఇంకా రోడ్లు నిర్మించాల్సి ఉందని, అలాగే 116 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరుచేయాల్సి ఉందని, 123 మంది లబ్ధిదారులకు రిజిష్ట్రేషన్ ప్రక్రియ చేయాల్సి ఉందని, వాటినన్నింటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కమిసనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ డైరెక్టర్ యుసిడి పాపునాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్‌రావు, జోనల్ కమిషనర్ ఎస్వీరమణ, ఎసిబి అరుణవల్లీ, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ పాల్గొన్నారు.

## పెదగదిలి జంక్షన్‌లో మానవహారం

### బాబుపై మండిపడ్డ వైసీపీ శ్రేణులు



ఆరిలోవ, మే 20, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు నిర్వహించిన బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వెనెక్కితీసుకుని క్షమాపన చెప్పాలని తూర్పు నియోజకవర్గం పరిధిలోగల పెదగదిలి జంక్షన్‌లో వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు ఆద్వర్యంలో మానవహారంతో కూడిన నిరసన వ్యక్తం చేసి వైసీపీ శ్రేణులు మండిపడ్డారు. బహిరంగ సభలో పేదలను, బడుగు బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా మీకు ఇచ్చే సెంటుభూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ చంద్రబాబు చేసిన అనుచిన వ్యాఖ్యలు, మాట్లాడిన తీరును ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. ఆయన హాయంలో చేయని అభివృద్ధిని చేసినట్లుగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్,



11వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, 10వ వార్డు ఇంచార్జు జగ్గుపిల్ల అప్పలరాజు, సత్తి మందారెడ్డి, కన్నెటీ సుబ్బారెడ్డి, బొని శ్రీను, ధూళి రఘు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన్మయి క్రియేటివ్స్ చోటు సాధించడం అభినందనీయం



జగదాంబ, మే 20, ప్రభాతవార్త

బాలీవుడ్ సంగీత దర్శకుడు బప్పిలహరి వంటిం ప్రఖ్యాత కళాకారులను విశాఖకు రప్పించి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించిన ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ తన్మయిక్రియేటివ్స్ సంస్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు పొందడం ఆనందదాయకమని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ పద్మశ్రీ ఆచార్య కూటికుప్పల సూర్యారావు, స్టార్ మేకర్ ఎల్.సత్యానంద్ ప్రశంసలు కురిపించారు. శనివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో తన్మయి క్రియేటివ్ సంస్థ 108 మంది అతిధులతో కూడిన ప్రత్యేక మదర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో నమోదై సంబంధిత రికార్డుపత్రంను విశాఖ ఇన్‌చార్జి భాస్కరాచారి సమక్షంలో జరిగిన ఈ రికార్డు నిర్వహణ రికార్డు అందచేత కార్యక్రమంలో జీవిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ డెయిరీ ఎండి శరగడం వెంకటరమణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణలు తన్మయి అధ్యక్షులు అక్షర సారథి బిఎస్ చంద్రశేఖర్‌కు అందచేసారు. కార్యదర్శి సిహెచ్.వి.సత్యనారాయణ, పీలాఖాన భానుశారద, నట్టిశ్రీనివాసరావు, కొణతాల రాజు, యు.రఘు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, గ్రంధి సతీష్‌కుమార్, బాదంగీర్‌సాయి, ఎన్‌ఎస్‌ఆర్, రాజప్రవీణతదితరులు ఈ రికార్డును అందుకున్నవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ 36 ఏళ్ళగా తన్మయిక్రియేటివ్స్ కార్యక్రమాల్లో తాను మమేకమై ఉన్నానన్నారు. ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలోను, మంచి వేదికలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడంలో తన్మయి క్రియేటివ్స్ సంస్థ అనేక రంగాలవారికి వారధిగా నిలిచి ప్రతిభావంతమైన కార్యక్రమాల నిర్వహణతో సాగుతుండడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ మరింత మందికి స్ఫూర్తినిచ్చే మరిన్ని రికార్డులు నెలకొల్పాలని ఆకాంక్షించారు. జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ చంద్రశేఖర్ సీనియర్ జర్నలిస్టు మాత్రమే కాదని, విశాఖ ఉత్సవ్‌వంటి ప్రఖ్యాత కార్యక్రమాలకు తొలి నుంచి యాంకర్‌గా, నిర్వాహకుడిగా తనకు తెలుసన్నారు. మదర్స్‌డే సందర్భంగా నిర్వహించిన అమృతమయి అమ్మపేరుతో 108 మంది అతిధులతో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆర్యక్రమాన్ని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు వారు నమోదుచేసి గుర్తించడం అభినందనీయమన్నారు. విశాఖ డెయిరీ ఎండి శరగడం వెంకటరమణ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు విశాఖకు ఎంతో పేరుప్రఖ్యాతులు తెచ్చిపెట్టా యన్నారు. సీనియర్ జర్నలిస్టుగానే కాకుండా కొత్త తరానికి స్ఫూర్తినిచ్చే వైవిధ్య భరిత సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలోను టాప్ 36 ఏళ్ళుగా నిర్వహిసుతండడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో పోడిపిరెడ్డి వాసు, శ్రీధర్, కృష్ణవేణి శఠకోపన్, ఎస్వీ పద్మజ, బి.పద్మలత, ఎం.హరిమెహార్, డాక్టర్‌కెవిఎస్ శర్మ, గణేష్ పినగాడి, దేవేంద్ర కుమార్ హిరావత్, కె.కాంతరాజు (చిన్ని) తదితరులు కార్యక్రమ నిర్వహణలో మమేకమయ్యారు. అతిధులుగా హాజరైన వక్తలలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వివిధ రంగాల్లో శ్రేష్టులు పాల్గొన్నారు.

## రైల్వే డాక్టర్ విజయ్‌కుమార్‌పై దాడిచేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

### సూపరింటెండెంట్‌కు విదసం ఐక్యవేదిక విజ్ఞప్తి



జగదాంబ, మే 20,ప్రభాతవార్త

రైల్వే డాక్టర్ విజయ్‌కుమార్ ఇంటిపైదాడిచేసిన డాక్టర్లు కాశిపతి, లక్ష్మణరావు,రమేష్‌బాబుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భాధితుడు డాక్టర్ విజయ్‌కుమార్ విధుల్లో రక్షణ కల్పించాలని విదసం ఐక్యవేదిక ప్రతినిధులు రైల్వే డివిజనల్ ఆసుపత్రి ముఖ్య వైద్యఅధికారిని తిరుమల జ్యోతిని కలిసి వినతిపత్రంను అందచేసారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ గత నెలలో అట్రాసిటీ కేసులో అరెస్టు అయి స్టేషన్‌బెయిల్‌పై ఉన్న రైల్వే డాక్టర్లు వైఖరిలో ఏమాత్రం పశ్చాత్తాపంలేదుకదా ఇంకా కుల వేధింపులు కొనసాగిస్తూ సాటి ఉద్యోగుల ముందు అవమానిస్తు భాధిత డాక్టర్ విజయ్‌కుమార్ విధులకు ఆటంకం కల్పిస్తున్నారన్నారు.అది తట్టుకోలేక భాధితుడు గుండె నొప్పితో ఆసుపత్రి చేరి మానసిక ఒత్తిడికి గురయ్యాడని, రైల్వే ఉన్నతాధికారులు భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అధికార దుర్వినియోగంతో కేసులో సాక్షులను బెదిరించి బదిలీలు చేస్తు మహిళా స్బిందిపై కూడా నిందితులు అసభ్యంగాప్రవర్తించిన డాక్టర్ కాశిపతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో సోడదాసి సుధాకర్,కోల హరిబాబు, కొల్లా బత్తుల ప్రసాదరావు, తొట్రపూడి శ్రీనివాస్,కస్తూరి వెంకటరావు, బంటుకృష్ణారావు, కె.సాధురావు,జిసిహెచ్ అప్పలరాజు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ పరిశోధకురాలికి యోగా శిరోమణి పురస్కారం

ఏయూ, మే 20, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగ విభాగం పరిశోధకురాలు చిట్టూరి శ్రావణిప్రతిష్టాత్మక యోగా శిరోమణి పురష్కరం లభించింది ఈసందర్భంగా శ్రావణిని ఏయూ ఉపకులపతిఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తన కారా ్యలయంలో అభినందించారు. నెల రోజులు పాటు ఉత్తరకాశీలో యోగ వేదాంత యోగ వేదాంత ఫారెస్ట్ అకాడమి శివానంద యోగ వేదాంత ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని కఠోర యోగ శిక్షణ పొందారు. యోగాకు విస్తృత ప్రాచుర్యం తీసుకురావడానికి చిట్టూరి శ్రావణి చేస్తున్న కృషిని గుర్తిస్తూ శివానంద యోగ వేదాంత ఆశ్రమం యోగ శిరోమణి పురష్కారంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, చిట్టూరి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో బీమా బలోపేతానికి ఐఆర్‌డిఏఐ కృషి

విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త

బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డిఏఐ భారతదేశంలో బీమా వ్యాప్తిని విస్తృతం చేయడానికి దేశంలోని ప్రతి మూలకు బీమా ను తీసుకోవడానికి ప్రతీ బీమా సంస్థకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేటాయించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన శతాబ్ధి సంవత్సరం 2047 నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఐఆర్డిఏఐ విజన్ 2047 ప్రణాళికకు అనుగుణంగా ఈ నిర్ణయం ఉంది. ఈ కార్యక్రమం కింద, యూనివర్సల్ సోంపో యూనివర్సిల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స కంపెనీ స్టార్‌హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ప్రధాన బీమా సంస్థలుగా పనిచేయించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యక్తులందరికీ సమగ్ర బీమా కవరేజిని అములు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో బీమా వ్యాప్తిని విస్తృతం చేయడంపై చర్చించడమైందిమే 19న సమావేశమయ్యారు. విశాఖలో జరిగిన సమావేశం లక్ష్యం కంపెనీల మధ్య సహకారాన్ని పెంపొందించడం, ఏపీ ప్రభుత్వ సహకారాంతో సమగ్ర బీమా కవరేజీ ప్రాముఖ్యత, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వార్గలును చేరుకోవడానికి వినూత్న వ్యూహాలను అన్వేశించడం వంటి అంశాలు సమావేశంలో చర్చకు వచ్చాయి.

## శ్రీస్వామి వివేకానంద సంస్థలో అల్పాహారం పంపిణీ



జగదాంబ, మే 20,ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద సంస్థలో శ్రీమజ్జి రామచంద్రరావు సతీమణి మజ్జి చిన్నమ్మలు జ్ఞాపకార్థం ఆశ్రమంలోని వృద్దులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థతో పాటు సీతమ్మధారలో గల పాపాహోంలో కూడా చిన్నారులకు భోజన వసతి కల్పించారు. ఈ కార ్యక్రమంలో మజ్జిచిన్నమ్మలు కుమార్తె నాగలక్ష్మి, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయం

### రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టిఎస్ఆర్ ప్రసాద్



ఆరిలోవ, మే 20, ప్రభాతవార్త

వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టిఎస్ఆర్ ప్రసాద్ అన్నారు. ఈమేరకు స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆరిలోవ సిఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొంటున్నారు. ఈమేరకు శనివారం మైదానంలో క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసే కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడాలపై కూడా దృష్టి సారించాలని, కోచ్‌లను గౌరవించి వారు చెప్పినవి పాటించి క్రీడాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా పిల్లలు చెడు అలవాట్లుకు దూరంగా ఉండి క్రీడాలుపై క్రమశిక్షణతో



నేర్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడాల్లో ప్రతిభ కనబరిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తారని తెలిపారు. సుమారు 300 మంది పిల్లలకు ప్రోత్సహించి వేసవి శిక్షణ శిబిరంలో వివిధ ఆటల్లో శిక్షణ అందించే ఏర్పాటు చేసిన సీఐ సోమశేఖర్ ను ప్రత్యేకంగా అభినంధించారు. అనంతరం చిన్నారులకు ఆట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా జోన్ ఎసీపీ ఆర్‌విఎస్‌ఎన్ మూర్తి, శాంతిభద్రత ఎస్ఐలు సూర్య నారాయణరావు, అనిల్‌కుమార్, కానిస్టేబుల్ అప్పారావు, హనుమంతరావు, కోచ్‌లు బాక్సర్ రామారావు, జి. మీనా, ఎల్లాజీ, అప్పలరాజు, జాన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


**ఇండియన్ బ్యాంక్** — సీతమ్మధార శాఖ
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాటు నెం.ఎంఐజి-23, సీతమ్మధార, ఎస్‌ఇ లేఅవుట్, విశాఖపట్నం-530013, ఫోన్: 0891-2723300, మెయిల్ ఐడి: seethammadhara@indianbank.co.in

(Appendix IV) రూలు 8(1) ప్రకారం
**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002,సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి ఇండియన్ బ్యాంక్‌కు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీత: మెస్సర్స్ వెర్‌టెక్స్ కన్‌స్ట్రక్షన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్: శ్రీ గాదిరాజు శ్రీనివాసరాజు (మేనేజింగ్ పార్టనర్)**, తండ్రి: రామభద్రి రాజు, ఫ్లాట్ నెం.102, వుడ్ స్టోన్ అపార్ట్‌మెంట్స్, మసీదుబండ, కొండాపూర్, గచ్చిబౌలి, హైదరాబాద్-500084, **శ్రీమతి గాదిరాజు లక్ష్మీకళ (పార్టనర్)**, భర్త: గాదిరాజు శ్రీనివాసరాజు, ఫ్లాట్ నెం.102, వుడ్ స్టోన్ అపార్ట్‌మెంట్స్, మసీదుబండ, కొండాపూర్, గచ్చిబౌలి, హైదరాబాద్-500084 **మరియు శ్రీ దండు రవికుమార్ రాజు (పార్టనర్)**, తండ్రి: వెంకట సూర్య కేశవ భగవాన్ రాజు, ఎ-301, శివాజీ నగర్, ప్యాలెస్ హైట్స్, కూర్మనపాలెం, అగనంపూడి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530046 వారు నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము మొత్తం **రూ.11,35,315/-** (అక్షరాల పదకొండు లక్షల ముప్పై అయిదు వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే)మరియు వడ్డీతో కలిపి ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా **తేది.01-02-2023న ఋణగ్రహీతకు డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.16-05-2023న స్వాధీనతలోకి** తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 15-05-2023 నాటికి** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.11,97,206/-** (అక్షరాల పదకొండు లక్షల తొంభై ఏడు వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే) మరియు **తేది:16.05.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ గాదిరాజు శ్రీనివాసరాజు గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, యలమంచిలి యస్ఆర్ఓ, అచ్యుతాపురం మండలం, ముడుతూరు గ్రామం మరియు పంచాయితీ, డైరక్టర్ టౌన్ ప్లానింగ్ వారి ఎల్.పి.నెం.9/2006/విశాఖపట్నం ప్రకారం సర్వే నెం.208 మరియు 209/1, ప్లాటు నెం.11లోని 365.55 చ॥గ॥లు లేదా 304.80 చ॥మీ॥ల స్థలం. టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేసిన మూడవ పార్టీ (other than the borrower) సంతకం చేయడానికి మీ మేనేజింగ్ పార్టనర్ డి34 రశీదు లేఖను అమలు చేసారు. **హద్దులు: తూర్పు:** 33 అ॥ల రోడ్డు, **దక్షిణం:** 60 అ॥ల గోర్జ **పడమర:** ప్లాటు నెం.8, **ఉత్తరం:** ప్లాటు నెం.10. **కొలతలు: తూర్పు:** 48.00 అ॥లు లేదా 14.63 మీ॥లు, **దక్షిణం:** 64.00 అ॥లు లేదా 19.50 మీ॥లు, **పడమర:** 48.50 అ॥లు లేదా 14.78 మీ॥లు, **ఉత్తరం:** 72.00 అ॥లు లేదా 21.94 మీ॥లు.

**శ్రీమతి గాదిరాజు లక్ష్మీకళ గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, యలమంచిలి యస్ఆర్ఓ, అచ్యుతాపురం మండలం, ముడుతూరు గ్రామం మరియు పంచాయితీ, డైరక్టర్ టౌన్ ప్లానింగ్ వారి ఎల్.పి.నెం.9/2006/విశాఖపట్నం ప్రకారం సర్వే నెం.208 మరియు 209/1, ప్లాటు నెం.19లోని 266.66 చ॥గ॥లు లేదా 222.962 చ॥మీ॥ల స్థలం. టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేసిన మూడవ పార్టీ (other than the borrower) సంతకం చేయడానికి మీ పార్టనర్ డి34 రశీదు లేఖను అమలు చేసారు. **హద్దులు: తూర్పు:** 33 అ॥ల రోడ్డు, **దక్షిణం:** ప్లాటు నెం.20, **పడమర:** ప్లాటు నెం.25, **ఉత్తరం:** ప్లాటు నెం.18. **కొలతలు: తూర్పు:** 40.00 అ॥లు లేదా 12.19 మీ॥లు, **దక్షిణం:** 60.00 అ॥లు లేదా 18.29 మీ॥లు, **పడమర:** 40.00 అ॥లు లేదా 12.19 మీ॥లు, **ఉత్తరం:** 60.00 అ॥లు లేదా 18.29 మీ॥లు.

తేది : 16-05-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సీతమ్మధార — ఇండియన్ బ్యాంక్



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** — Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను దిగువ పేర్కొన్న తేదిన "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ఋణగ్రహీత / హామీదారులకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

**ఋణగ్రహీత పేరు :** మెసర్స్ శ్రీ రత్నజ్యోతి ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం. 43-5-37, శ్రీ సాయి రెసిడెన్సీ-II, రైల్వే న్యూ కాలనీ, టిఎస్ఎన్. కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. **సహ ఋణగ్రహీత / తనఖాదారులు : (2) శ్రీ తీగల రత్నజ్యోతి,** భర్త. శ్రీ టి.వి.అప్పయ్య, డోర్ నెం. 43-5-37, శ్రీ సాయి రెసిడెన్సీ-II, జిఎఫ్-2, రైల్వే న్యూ కాలనీ, టిఎస్ఎన్. కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. **(3) టి.వి. తిమ్మయ్య,** డోర్ నెం. 7-20ఎ, గాయత్రినగర్, కొత్తవలస, విజయనగరం జిల్లా, **(5) టి.సూర్యారావు,** డోర్ నెం. 7-20ఎ, గాయత్రినగర్, కొత్తవలస, విజయనగరం జిల్లా. **(5) టి.వరలక్ష్మి,** డోర్ నెం. 7-20ఎ, గాయత్రీనగర్, కొత్తవలస, విజయనగరం జిల్లా. **(6) టి.వి.అప్పయ్య,** డోర్ నెం. 43-5-37, రైల్వే న్యూ కాలనీ, శ్రీ సాయి రెసిడెన్సీ-II, జిఎఫ్-2, టిఎస్ఎన్. కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.

**తేది. 30-04-2023 నాటికి బకాయి మొత్తం : రూ॥ 1,34,08,844.00 (అక్షరములా ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు**

**స్థిరాస్థి వివరములు :** ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, రైల్వే న్యూ కాలనీ, అల్లిపురం వార్డు (దొండపర్తి ఏరియా), ప్లాట్ నెం. 130 పార్టు, టి.పి.నెం. 5/59, బ్లాక్ నెం. 20 & 21, సర్వే నెంబర్లు 320, 321, 322 మరియు 325లలో డోర్ నెం. 43-5-37/2 కలిగిన మొత్తం 395 చ॥గ॥లు లేదా 330.25 చ॥మీ॥ల స్థలంలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలంతో శ్రీ సాయి రెసిడెన్సీ -II లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. GF-2 శ్రీమతి తీగల రత్నజ్యోతి గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : శ్రీ పాణిగ్రహి గారికి చెందిన స్థలం, దక్షిణం : 33 అడుగుల రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 17, ఉత్తరం : టి.యస్.నెం. 324 లోని ఆస్థి. **శ్రీ సాయి రెసిడెన్సీ -II లోని ఫ్లాట్ నెం.GF-2కు హద్దులు :** తూర్పు : డోర్ నెం. 43-5-38 లోని నివాస భవనం, దక్షిణం : ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1, పడమర : డోర్ నెం. 43-5-36 లోని నివాస భవనం, ఉత్తరం : డోర్ నెం. 43-34-50 లోని నివాస భవనం.

రిజర్వుధర : రూ॥ **28,17,000/-** (అక్షరములా ఇరవై ఎనిమిది లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ **2,81,700/-** (అక్షరములా రెండు లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ **30,000/-** (అక్షరములా ముప్పై వేలు మాత్రమే)
**ఇ-వేలం తేది. : 14-06-2023,** సమయం : ఉ॥ 11గం॥ల నుండి సా॥ 4గం॥లవరకు (10 ని॥లు అపరిమిత పొడిగింపుతో)

**ఋణగ్రహీత పేరు : (1)** మెసర్స్ సింహాద్రి సివిల్ టెక్నాలజీస్, డి.నెం. 46-22-44, ఫ్లాట్ నెం. 3-బి, 2వ అంతస్తు, కళ్యాణ్ ఎస్టేట్స్, దొండపర్తి, విశాఖపట్నం. **కో-అప్లికెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : (2) శ్రీ సూరిశెట్టి సత్యనారాయణ (మేనేజింగ్ పార్టనర్)** తండ్రి పట్టాలయ్య, డి.నెం.29-17-2, లలితానగర్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. **(3) శ్రీమతి సూరిశెట్టి నీరజ (పార్టనర్),** భర్త సూరిశెట్టి సత్యనారాయణ, డి.నెం.29-17-2, లలితానగర్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. **(4) శ్రీ సూరిశెట్టి సత్యనారాయణ (మేనేజింగ్ పార్టనర్)** తండ్రి పట్టాలయ్య, డి.నెం.29-17-2, లలితానగర్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. **(5) శ్రీ ఇల్లిపిల్లి నరసింగరావు,** తండ్రి లేటు ఇల్లిపిల్లి అప్పలస్వామి, డి.నెం. 2-3-4/4, నేరేళ్ళవలస కాలనీ, భీమునిపట్నం, విశాఖపట్నం. **(6) శ్రీ ఇల్లిపిల్లి రాములు,** తండ్రి ఇల్లిపిల్లి అప్పలస్వామి, డి.నెం. 2-3-6/2, నేరేళ్ళవలస కాలనీ, భీమునిపట్నం, విశాఖపట్నం. **(7) శ్రీ ఇల్లిపిల్లి తాత,** తండ్రి లేటు అప్పలస్వామి, డి.నెం. 2-3-6/2, నేరేళ్ళవలస కాలనీ, భీమునిపట్నం, విశాఖపట్నం.

**తేది. 30-04-2023 నాటికి బకాయి మొత్తం : రూ॥ 39,43,467/-(అక్షరములా ముప్పై తొమ్మిది లక్షల నలభై మూడు వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు**

**స్థిరాస్థి వివరములు : (1)** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, కాపులుప్పాడ పంచాయితీ, మధురానగరపాలెం, ఎస్.నెం. 268/03, 268/10, పట్టా నెం. 647కలిగిన 484 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ ఇల్లిపిల్లి రాములు, శ్రీ ఇల్లిపిల్లి తాత మరియు ఇల్లిపిల్లి నరసింగరావు గారికి చెందినది. **హద్దులు :** ఉత్తరం : మార్గం, తూర్పు : ఐ.అప్పలస్వామి గారి భూమి, దక్షిణం : ఐ.అప్పలస్వామి గారి భూమి, పడమర : మరుపిల్లి చిన్నపిల్లి గారి భూమి.

(2) విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, కాపులుప్పాడ పంచాయితీ, మధురానగరపాలెం, ఎస్.నెం. 268/03, 268/10, పట్టా నెం. 647కలిగిన 484 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ ఇల్లిపిల్లి రాములు, శ్రీ ఇల్లిపిల్లి తాత మరియు ఇల్లిపిల్లి నరసింగరావు గారికి చెందినది. **హద్దులు:** ఉత్తరం : ఐ.అప్పలస్వామి గారి భూమి, తూర్పు : మరుపిల్లి చిన్నపిల్లి గారి భూమి, దక్షిణం : మార్గం, పడమర : మరుపిల్లి తాతయ్య గారి భూమి.

రిజర్వుధర : రూ॥ **70,47,000/-** (అక్షరములా డెబ్బై లక్షల నలభై ఏడు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ **7,04,700/-** (అక్షరములా ఏడు లక్షల నాలుగు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ **70,000/-** (అక్షరములా డెబ్బై వేలు మాత్రమే)
**ఇ-వేలం తేది. : 14-06-2023,** సమయం : ఉ॥ 11గం॥ల నుండి సా॥ 4గం॥లవరకు (10 ని॥లు అపరిమిత పొడిగింపుతో)

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. : 18-05-2023 — అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## ఆచార్య ఎన్జీ రంగా డిప్లమో కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

నర్సీపట్నం, మే 20, ప్రభాతవార్త

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో డిప్లొమా కోర్సుల్లో చేరేగోరు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి. రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో చేరేగోరు విద్యార్థుల నుండి 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఎలాంటి ప్రవేశపరీక్ష లేకుండా పదవ తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నర్సీపట్నం ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలసిందిగా రిషి పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్, కరస్పాండెంట్ కోన సతీష్ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు నేనున్నాను : నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, మే20, ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం, అమలాపురం గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ సూర్య చంద్ర నిర్వహించారు. అమలాపురం చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు మండుటెండలో పని చేస్తున్నారని వారికి కనీసం వసతులు కూడా కల్పించలేదని అన్నారు. ఈ సందర్భంగా వారు చాలా దూరం నుంచి ఐదు రోజులు మాత్రమే వేతనం ఇస్తున్నారని తెలిపారు. అధికార వైసిపి పార్టీ అక్రమాలను ఎండగట్టేందుకు జనసేన పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. వేసవి అలవెన్సులు ఇవ్వడంలేదని వేసవి అలవెన్సులు ఇవ్వకపోతే తాము వదిలేది లేదని స్పష్టం చేశారు. కూలీల పక్షాన తాము పోరాటం చేస్తామని వేసవి అలవెన్సులు ఇచ్చేవరకు తాము వదిలేది లేదని స్పష్టం చేశారు. కూలీల పక్షాన తాము పోరాటం చేస్తున్నామన్నారు. వేసవి అలవెన్సుపై జిల్లా అధికారులతో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలిశెట్టి శ్రీను, పాలుపర్తి సూరిబాబు, మాకవరపాలెం, జనసేన మండల నాయకులు సంతోష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా నాయకులు సత్తిబాబు గుండెపోటుతో మృతి

నర్సీపట్నం, మే20, ప్రభాతవార్త



సీపీఎం జిల్లా నాయకులు ఉద్యమ కారులు డి సత్తిబాబు గుండె పోటుతో బాధపడుతుండగా స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం అందిస్తుండగా కొద్ది క్షణాల క్రితం ఆయన మృతి చెందారని తెలిసింది. గత ఎన్నో సంవత్సరాలుగా బడుగు బలహీనవర్గాల పక్షాన ఉద్యమాలను నిర్వహించి న్యాయబద్ధమైన కార్మికుల కోసం ప్రభుత్వంపై తిరుగు బాటు ఉద్యమాన్ని నడిపిన నేత ప్రజల పక్షాన నిలిచిన సత్తి బాబు మరణ వార్త విన్న స్థానిక ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మరణ వార్త విన్న సిపిఎం సిపిఐ ఇతర పార్టీల నాయకులు సంతాపం ప్రకటిస్తు ఉన్నారు. స్థానిక ప్రజలు వ్యాపారస్తులు. ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు.

## అడ్డురోడ్డు నూతన లయన్స్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు

ఎస్.రాయవరం, మే 20, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు కేంద్రంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా గవర్నర్ ఉషారాజు పాల్గొన్న ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అడ్డురోడ్డు లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా ఎస్.రాయవరం మండల టీడీపీ మాజీ అధ్యక్షులు నల్లపరాజు వెంకటరాజు, సెక్రటరీగా డాక్టర్ పి.అనిల్ వర్మను ఎంపిక చేసిన అనంతరం మాజీ గవర్నర్ ఆలపాటి సుబ్బారావు నూతన కార్యవర్గంతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పరంగా సుమారు రెండువందల దేశాల్లో తమ సేవా కార్యక్రమాలు చేపడుతుందని, ప్రపంచం నలుమూలలా తన విశిష్ట సేవలను అందిస్తూ ప్రశంసలు పొందుతుందని, ప్రతి ఒక్కరు నిస్వార్ధ సేవను అందించడం వల్ల సమాజానికి మేలు చేసిన వారమౌతామని, ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా సుమారు పద్నాలుగు లక్షల యాభై వేలమంది సభ్యులు కలిగిన సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని ఆయన అన్నారు. అడ్డురోడ్డు లయన్స్ క్లబ్‌లో ఏడుగురు సభ్యులతో ఒక కార్యవర్గం ఏర్పడటం చాలా ఆనందంగా ఉన్నదని, ఈ విధమైన ఏర్పాటు చేసిన డాక్టర్ అనిల్ వర్మను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ లయన్స్ క్లబ్ సెక్రటరీ బగ్గం సత్య ప్రకాష్, ట్రెజరర్ బండి వెంకట్రావు, శ్రీపతి రాజు, గణపతి రాజు, శరత్, క్రాంతి కుమార్ వర్మ, సత్యన్నారాయణ రాజు, ఇతర క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎయిడ్స్ వ్యాక్సిన్ డే సందర్భంగా గర్భిణులకు అవగాహనా సదస్సు

ఎస్.రాయవరం, మే 20, ప్రభాతవార్త



వరల్డ్ ఎయిడ్స్ వ్యాక్సిన్ డే సందర్భంగా మండలంలోని సర్వసిద్ధి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్-ఎస్వి శక్తిప్రియ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ అనే వ్యాధి ముఖ్యంగా కలుషిత సూదులు, సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాప్తి చెందుతుందని, వ్యాధి సోకిన వారికి రెండు నుండి ఆరు వారాల తర్వాత కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, అప్పుడు ఏదేని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి పరీక్షను చేయించుకుని మందులు వాడుతూ అప్రమత్తంగా ఉండి తరచుగా చికిత్స పొందుతూ మందులు వాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌కు హాజరైన గర్భిణీ స్త్రీలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, బాలింతలు, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు చేసి మందులు పంపిణి చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.అనూష, జి.కొండబాబు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇన్‌చార్జి నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ పి.శ్రీరాములు, పి.నూకరత్నం, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొరుప్రోలు వాలంటీరుకు సేవారత్న అవార్డు

ఎస్.రాయవరం, మే 20, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు గ్రామానికి చెందిన వాలంటీరు మలిరెడ్డి రజని సేవారత్న అవార్డు పొందినట్లు కార్యదర్శి రామలక్ష్మి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె స్థానిక విలేఖరులకిచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వం గ్రామాలలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా వాలంటీరు వ్యవస్థ ప్రవేశపెట్టిందన్నారు. యాభై కుటుంబాలకు ఒక వాలంటీరు ఏర్పాటు చేసిన ప్రభుత్వం వారు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు అందించడంలో వాలంటీరుది కీలకపాత్ర. అలాంటి వ్యవస్థలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందిస్తూ నిరంతరం ప్రజలతో మమేకమయ్యే వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి సేవా వజ్ర, సేవారత్న వంటి అవార్డులను ప్రధానం చేస్తుంది. దానిలో భాగంగా కొరుప్రోలు గ్రామానికి చెందిన వాలంటీరు మలిరెడ్డి రజని అవార్డు సొంతం చేసుకుంది. ఆమెను సచివాలయ సిబ్బంది, తోటి వాలంటీర్లు అభినందించారు.

## నరాల బలహీనత బాబుకి స్వచ్ఛంద సంస్థలు ఆర్థిక సాయం

ఆనందపురం, మే 20, ప్రభాతవార్త



పుట్టుకతోనే నరాల బలహీనత జన్మించిన బాబుకి స్వచ్ఛంద సంస్థల ఆసరాగా నిలిచి ఆర్థిక సాయం అందజేశాయి. మండలంలోని బోయపాలెం ఓఎస్సీ జి ఫౌండేషన్ మరికొన్ని ఆ సంస్థలు విశాఖట్నం జిల్లా ఆనందపురం మండలం బోయిపాలెంకు చెందిన స్వచంద సమస్త పది రోజుల బాబు శ్రీకాకుళం జిల్లా ఏచర్ల మండలం, చిన్న కొంగ్రామ్ గ్రామనికి చెందిన ఢిల్లేశ్వరరావు అనే వక్తి చాలా పేద కుటుంబ రోజు వారి పనిగా వెల్డింగ్ షాపులోలి పనిచేసుకుంటు ఉండగా భార్య డెలివరీకి ఆరోగ్య శ్రీ ఉందని శ్రీకాకుళం జిల్లా కిమ్స్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయగా వీరికి ఒక మగ పిల్లవాడు జన్మించినాడు బాబు. పుట్టినప్పటి నుండి న్యూరో డిసార్డర్ కనిపించటంతో హాస్పిటల్ సిబ్బంది వైద్యం కోసం విశాఖపట్నం జిల్లా కీ తీసుకొని వెళ్లామన్నారు. వెంటనే వారు విశాఖపట్నం జిల్లా అరీలోవ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. హాస్పిటల్ యాజమాన్యం వారు వెంటనే ఒక లక్ష రూపాయలు కట్టమన్నరు బాధితులు వద్ద అంత అమౌంట్ లేకపోవడంతో ఊరులో అప్పు చేసి ఒక లక్ష రూపాయలు కట్టారు ట్రీట్‌మెంట్ కోసం ఇంకా అమౌంట్ ఖర్చు అవుతోంది అని చెప్పడంతో అతనకి ఏం చేయాలో తెలియక సోషల్ మీడియాలో షేర్ చేయడం జరిగింది. ఇది చూసిన కొన్ని స్వచ్ఛంద సంస్థలు హాస్పిటల్‌కి వెళ్లి వాళ్లతో మాట్లాడి మేము ఉన్నాము అని ధైర్యం చెప్పి ప్రతి ఒక్కరి దగ్గర తోచినంత సహాయం చెయ్యాలి అని ఎన్జీవోస్ అందరూ కలిసి ఓఎస్జి ఫౌండేషన్, మై బెస్టి టీమ్, జై జవాన్ ఫౌండేషన్, ఏఎస్ఆర్ఆర్ ఫౌండేషన్, యరాడ హెల్పింగ్ హాండ్స్, భగత్ సింగ్ చారి ట్రబుల్ ట్రస్ట్, ఎన్ఎస్ఆర్ఐటీ కాలేజ్, రీచ్ఇంగు హ్యాండ్స్, గివ్ బ్లడ్ సేవ్ లైఫ్, కశింకోట కానిస్టేబుల్ వాసు వీరు అందరు కలసి ఒక లక్ష నలభై అయిదు వేల రూపాయలు అమౌంట్ అందించారు.

## నక్కపల్లిలో మజ్జిగ పంపిణీ

నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట నూకతాత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నక్కపల్లి పోలీస్ స్టేషన్ ఆర్టిసి కాంప్లెక్స్‌ల వద్ద శుక్రవారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికుల కోసం దాహార్తి తీర్చేందుకు వాసవి క్లబ్ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ మేరకు అధ్యక్షులు నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి సంతోష్ లతోపాటు కోశాధికారి నాగేశ్వరరావు ప్రముఖ వ్యాపారవేత్త ఉపమాక్కు చెందిన కక్కిరాల శ్రీను లా ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సభ్యులు రహదారిపై వెళ్లే వారికి మజ్జిగను సరఫరా చేశారు.

## ప్రభుత్వ బడి.. విద్యార్థుల భవిష్యత్తుకు అమ్మఒడి...

నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త



వచ్చే విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని కాగిత, వేంపాడు, కొత్తూరు, పాటిమీద, అమలాపురం, మూలపర్ర, నెల్లిపూడి గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేంపాడు ప్రధానోధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు,సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఇటీవల 10వ తరగతి పరీక్షలలో ఉత్తమమైన మార్కులు సాధించిన విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలలో అమలు జరుగుచున్న పలు పథకాలను తెలియజేస్తూ గ్రామంలోని పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సాధించిన ప్రగతిని, ఫలితాల గూర్చి విద్యార్థుల భవిష్యత్తు కు భరోసానిస్తూ గ్రామస్తులకు కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సభకు తరలి వెళ్లిన టిడిపి కార్యకర్తలు

నక్కపల్లి, మే 20, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా జరిగే నిరసన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సభకు పాయకరావు పేట నియోజకవర్గ నలుమూలల నుంచి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఆయా మండల పార్టీ అధ్యక్షులు సారధ్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జడ్పీ టీసీలు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, దేవర సత్యనారాయణ, గింజల లక్ష్మణరావు, నానేపల్లి రాఘవులు, వైబోయిన రమణ, అయినంపూడి అప్పలరాజు, గోసల చిన్న, తాతారావు, వెలగా శ్రీను, పిక్కి శ్రీను, మేగడ సత్యనారాయణమూర్తి, ఆకేటి శాంతి, పల్లా రాంబాబు, లతోపాటు పలువురు పెద్ద ఎత్తున అనుచరులతో బయలుదేరి వెళ్లారు. గింజల శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, దొరబాబు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ రాము, సన్యాసిరావు, తాతారావు, కోసూరి శ్రీను, డాక్టర్ గణేష్, కక్కిరాల సురేష్ తదితరులు ఉన్నారు.

## వాలంటీరు వ్యవస్థ దేశానికే తలమానికం

ఎస్.రాయవరం, మే 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానసపుత్రిక వాలంటీరు వ్యవస్థ దేశానికే తలమానికమని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. శనివారం సాయంత్రం మండలకేంద్రమైన రాయవరంలో జరిగిన వాలంటీర్ అవార్డు ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వాలంటీరు వ్యవస్థ పనిచేస్తుందన్నారు. అవినీతి రహిత పాలన, అర్హులందరికీ సంక్షేమపథకాలు అందజేతలో వాలంటీర్లు కీలకంగా పనిచేస్తున్నారన్నారు. అనునిత్యం ప్రజల కష్టసుఖాలలో మమేకమయ్యే వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అవార్డులను అందచేస్తుందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత ఎక్కువమంది అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం అవార్డులు పొందిన వాలంటీర్లను సన్మానించి, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపిపి కోనలోవలక్ష్మి, జెడ్పీటిసి కాకర దేవి, మాజీ ఎంపిపి బొలిశెట్టి శారదాకుమారి, బొలిశెట్టి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## 1న ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

భీమునిపట్నం, మే 20, ప్రభాతవార్త



భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రిక, శ్రీ ఐశ్వర్యలక్ష్మి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ 1జూన్‌న ఉదయం 8గం.కు జరుగు కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణ లో ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల వారి కుటుంబ సభ్యుల స్వహస్తములతో ప్రతిష్టించ బడునని ఆలయ ట్రస్ట్ కలిగొట్ల సూర్యనారాయణమూర్తి తెలిపారు. 2 జూన్‌న ఉదయం 11:30గం.కు జరుగు విశేష హోమం కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చినజీయరు స్వామి వారు పాల్గొంటారని ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కె.వి.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, కోశాధికారి వి.బంగార్రాజు తెలిపారు. ఈ పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, విష్ణు, అనంతాచార్యుల ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

భీమునిపట్నం, మే 20, ప్రభాతవార్త



ఒకటవ వార్డు జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పల రాజు వేసవి సెలవుల్లో పేద విద్యార్థులకు రాసుకోవడానికి తన సొంత నిధులతో (సాయి సంహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో) వందమంది విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగా ఇంటింటికి వెళ్లి అదే విధంగా పాఠశాల వచ్చిన విద్యార్థులకు అందించారు. విద్యాశాఖ సెలవుల్లో విద్యార్థులకు ఎన్నో అందించిందని తనవంతు సాయంగా ఈ నోటు పుస్తకాలను పంపిణీ చేశానని తెలియజేశారు. తమ భార్య భర్తల జీతాల్లో కొంత భాగం ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ ఫౌండేషన్ సాయి సంహిత ద్వారా చేస్తుంటామని తెలియజేశారు. బాగా చదువుకోవాలనుకొనే విద్యార్థులకు అలాగే బాగా చదివే పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

## అమర వీరుల త్యాగఫలమే దేశ సౌభాగ్యం

### - వర్ధంతి సభలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, మే 20, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగఫలమే భారతదేశ సౌభాగ్యమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు బిపిన్ చంద్రపాల్ 91వ వర్ధంతి, టంగుటూరి ప్రకాశం పంతులు 66వ వర్ధంతి, కాసు బ్రహ్మానంద రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా భీమిలి ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అధ్యక్షులు కృతజ్ఞతలు. ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంటా నూకరాజు హాజరయ్యారు. శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మీడియాతో గంటా నూకరాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను గౌరవించడం, వారి సేవలను గుర్తు చేసుకొని సమాజానికి తెలియజేయడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఆ విధంగా 1905వ సంవత్సరంలో బెంగాల్ విభజనకు వ్యతిరకంగా సుదీర్ఘ పోరాటం చేసిన మహనీయుడు బిపిల్ చంద్రపాల్ అని అన్నారు. జాతీయోధ్యమ పత్రిక బందే మాతరంను స్థాపించి ఉద్యమానికి జీవం పోశారని అన్నారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేసినందుకుగాను 6 మాసాలు జైలు శిక్షకు కూడా అనుభవించవలసి వచ్చిందని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు ప్రతీ తెలుగువాడి గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. రాష్ట్రానికి ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొని రావడంలో విశిష్ట కృషి చేశారని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి కూడా పేదల సంక్షేమం, సంస్కరణల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా స్వచ్ఛమైన పాలన అందించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చీలికలు వచ్చిన తరువాత రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసి నాయకత్వం వహించారని అన్నారు. ఆవిధంగా ఎంతోమంది మహనీయులు ఈ దేశం కోసం రాష్ట్రం కోసం విశిష్ట కృషి చేశారని, వారి జీవిత చరిత్రలను విద్యార్థులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో రాజగిరి రమణ, సత్తరవు చిన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

ఆనందపురం, మే 20, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మండలంలో ఆనందపురం బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. తనిఖీలో భాగంగా వాహనాలను తనిఖీ చేసే క్రమంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఐచర్ వ్యాన్‌లో తనిఖీ చేయగా 25 బస్తాల గంజాయిని 40 కేజీల ధాన్యం సంచులులో సుమారు వెయ్యి కేజీలు గంజాయి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పక్క ప్లాన్‌తో రవాణా చేసే క్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బందికి పట్టుపడ్డారు. పట్టుబడ్డ వారిలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ఈశ్వరరావు (30) వంటల సూరిబాబు(28), వెహికల్ నెంబర్ ఏపీ 05 టిజి 4665 ఐచర్ వాహనాన్ని పోలీసుల స్వాధీనం చేసుకుని ఆనందపురం స్టేషన్ కి తరలించారు. ఈ కేసు విషయంపై స్థానిక సీఐ రామచంద్రరావు వివరణ కోరగా విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## పెంట సర్పంచ్ బోధల పావని ఆధ్వర్యంలో కూలీలకు చల్లని మజ్జిగ పంపిణీ

పద్మనాభం, మే 20ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పెంట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు శనివారం పెంట గ్రామ సర్పంచి బోధల పావని భర్త గౌరీ శంకర్‌లు వారి ఆర్థిక సహాయంతో చల్లని మజ్జిగ పానీయాన్ని ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేశారు. పెంట గ్రామంలోని కిల్లవాని చెరువు పూడికతీత పనులు చేపడుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఏడు గ్రూపులుగా పనులు చేస్తున్న సుమారు 200 మంది కూలీలకు ఈ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పెంట పంచాయితీ ఉప సర్పంచ్ అనుమాలు శెట్టి తాతాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కరిమిరెడ్డి కన్నం నాయుడు, పాసిల వెంకటరమణ, రొంగలి దేవుడు బాబు, తెలుగు యువత నాయకులు కరిమిరెడ్డి సతీష్ కుమార్, కొత్తలి రవికుమార్, పాల్గొన్నారు.

## కోరాడ లక్ష్మణ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

పద్మనాభం, మే 20, ప్రభాతవార్త




విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం - పద్మనాభం జంక్షన్లో శనివారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ రావు జెడ్పీటిసి సుంకరి గిరి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పద్మనాభం మండలం కూడలిలో వైసిపి శ్రేణులు పేదలను అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడిన బాబు డౌన్ డౌన్ హేళన మాటలు వెనక్కు తీసుకోవాలని నినాదాలతో హోరెత్తించారు. నిరసన కార్యక్రమంను ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు మాట్లాడుతూ పేదలను దళితులను బుడుగు బలహీన వర్గాల వారిని కించపరుస్తూ మాట్లాడటం ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు ఇదేమి కొత్త కాదని ఈ విధమైన ఉచ్చారణ ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని గతంలో దళితులను కించపరిచేలా దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని అలాగే బిసిలు తోకలు కట్ చేస్తానని అనడం యావత్తు దేశం చూసిందని ఇపుడు అదే బుడుగు బలహీనుల వర్గాల వారపై వైసిపి ప్రభుత్వం అందించే సెంటు భూమి మిమ్మల్ని కట్టి పెట్టే శవ పేటికకు సరిపోయే స్థలం అని పేదలను అవమానపరచడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని పేదలు కష్టాలు కన్నీళ్ళు తుడిచే వాడే నిజమైన నాయకుడు అని ఇది ఎప్పటికి అర్థం చేసుకుంటారని పేదలకు సేవలు అందించడం ఎలా ఉంటాదో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని చూసి నేర్చుకోవాలని మాటలతో కాక చేతలతో పాలన అందించి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగనన్న ఆయనలా ప్రజలు మనసులు గెలవాలని పేదలు కన్నీళ్ళతో తెలుగుదేశం పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని మాట్లాడారు. జెడ్పీటిసి సుంకరి గిరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతీ పేదవాడి సొంతింటి కళ నెరవేరుస్తుంటే అది చూసి ఏమి చేయాలో పాలు పోక బుడుగు బలహీనుల వర్గాల వారని కించపరిచేలా సెంటు భూమి శవాలు పూడ్చడానికే అని చంద్ర బాబు చేసిన అహంకార పూరిత వ్యాఖ్యలు ఆయనకు పేదలపై ఉన్న చిన్నచూపు కు నిదర్శనం అని ఏవైతే బడుగు వర్గాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కు తీసుకోకపోతే రాబోయే ఎన్నికల్లో పెద్దలంతా ఏకమై ఓటుతో చంద్రబాబు నాయుడు కి గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమని మాట్లాడారు. సీనియర్ దళిత నాయకులు ఈర్ల ఈశ్వర్రావు మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇలాంటి చులకన మాటలు మాట్లాడినందుకు ప్రజలు పసుపు రాసినా పచ్చ పార్టీ నాయకుడుకి ఇంకా జ్ఞానోదయం కాలేదని దళితులగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు అన్నందుకే దళిత బడుగు వర్గాల వారి ఆత్మగౌరవం ఎంత గొప్పదో ఓటమితో చూపించారని అనుభవం అనేది దూషించడం ఉండటం కాదు పాలన అందించి పేదల కష్టాలు తీర్చడంలో ఉంటుందని పేదలకు అందిస్తున్న ఉచిత ఇళ్ళు స్థలాలు నిర్మాణం విషయంలో చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కు తీసుకోని పేదలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో పద్మనాభం మండలం వైసిపి పార్టీ శ్రేణులు పద్మనాభం గ్రామ సర్పంచ్ టీ పద్దు పొట్నూరు గ్రామ సర్పంచ్ బి గురు నాయుడు కృష్ణాపురం మాజీ సర్పంచ్ సుంకర నారాయణరావు పాల్గొన్నారు.

## అనంతవరం గ్రామంలో 360 టన్నుల చెరువు మట్టికి బహిరంగ వేలం పాట

పద్మనాభం, మే 20, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం అనంతవరం గ్రామంలో ఉన్న పెద్ద చెరువు మరిడిమాంబ గుడి దగ్గర సోమవారం నాడు (22-05-2023)360 టన్నుల చెరువు మట్టికి బహిరంగ వేలంపాట జరుగుతుందని పద్మనాభం తహశీల్దార్ టి.శ్రీవల్లి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే 17న అనంతవరం గ్రామంలో ఉన్న పెద్ద చెరువు మరిడిమాంబ గుడి వద్ద చెరువు మట్టిని అక్రమంగా యంత్రాలతో చొరబడి దొంగలించకపోతున్న వాహనాలను మట్టిని సీజ్ చేయుట జరిగినదని ఆ చెరువు మట్టిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెరువు మట్టి 360 టన్నులు ఉంటుందని టన్ను రూ.600 చొప్పున రూ.2,16,000 ధరను నిర్ణయించడం జరిగినదని సోమవారం నాలుగు గంటలకు అనంతవరం గ్రామం పెద్ద చెరువు మరిడిమాంబ గుడి వద్ద బహిరంగ వేలం జరుగుతుందని వేలంలో ఈ మొత్తం చెల్లించి బహిరంగ వేలం పాటలో మట్టి కావలసినవారు పాల్గొనవలెనని తెలిపారు.

## పద్మనాభంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ

పద్మనాభం, మే 20, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభ జంక్షన్‌లో పద్మనాభం మండలం ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మనాభ పోలీస్ స్టేషన్ ఎస్సై ది రాము, సిబ్బంది విచ్చేసి కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కాళ్ళ రామారావు, సభ్యులు అవనాపు రవిచరణ్ కంటుబోతు సుందర్ సింగ్ కనకల శంకర్ కనకల శ్రీను నాలం మణికంఠ నాలం మోహన్ కనకల శంకరు కనకల శ్రీను శివ రామసింగ్ చిన్నమనాయుడు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుకలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

భీమునిపట్నం, మే 20, ప్రభాతవార్త

భీముని పట్టణంలోని జగనన్న విద్యా కానుకలను (జె.వి.కె -4) స్టాక్ పాయింట్‌లో ఎలా భద్రపరిచారో పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకులు ఆర్.వెంకట్రావు వచ్చి అన్ని క్రమ పద్ధతిలో ఉన్నాయా లేవోనని పరిశీలించారని భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి తెలియజేశారు. రాష్ట్ర పరిశీలకులతో పాటు అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ అధికారి అప్పలనాయుడు జగనన్న విద్యా కానుకల కిట్ లోని ఒక్కొక్క ఐటమ్‌ను ఎలా, ఏ విధంగా ఉంచాలో తెలియజేశారు. ప్రతి ఐటమ్‌ను వీడియో తీసి, ఇచ్చిన నమూనా ప్రకారం లేనట్లయితే వెంటనే 14417 టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని, గౌరవ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌కి గాని తెలియజేయమని సూచించారు. విద్యాశాఖ ఎంతో ప్రతిష్టాత్మంగా జగనన్న విద్యా కానుకలను ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యతతో అందించాలని కోరుకుంటున్నదని, ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు నాణ్యతతో కూడిన జగనన్న విద్యా కానుకలను ప్రతి ఒక్క విద్యార్థికి అందేలా తమ వంతు పాత్ర పోషించాలని ఉన్నతాధికారులు, మండల విద్యాశాఖాధికారిణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వనరుల కేంద్రం బృందం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వాలంటీర్లు

చోడవరం, మే 20, ప్రభాతవార్త



అవినీతికి తావు లేకుండా కులం, మతం, వర్గం, ప్రాంతం పార్టీలకతీతంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వివిధ సంక్షేమ పథకాలు అమలులో వార ధులుగా వాలంటీర్లు చేస్తున్న సేవ వెలకట్టలేనిదని ప్రభుత్వవిప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పేర్కొన్నారు. శనివారం రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి వాలంటీర్లు అవ్వ, తాతలకు పెన్షన్లు అందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.66 లక్షల మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా పేదలకు సేవ చేస్తున్నారని కులం, మతం ప్రాంతం చూడకుండా అర్హత మాత్రమే ప్రామాణికంగా చూస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నారని అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపోయారని, నేడు వివక్షకు చోటు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యమైందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు సంబంధిత అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## తొలి కేబినెట్‌లోనే ఎన్నికల ఐదు హామీల అమలుకు సంతకం

### యేడాదికి 50 వేల కోట్లు ఖర్చవుతుందన్న సిఎం సిద్దరామయ్య

**బెంగుళూరు, మే 20:** ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక మంత్రివర్గం మొదటి సమావేశం లోనే ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు నిర్ణయించారు. ఎన్నికల్లో ఐదు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటి అమలుకు ఏడాదికి 50 వేల కోట్లురూపాయలు ఖర్చవుతాయని ఇప్పటికే అం చనాలు వెలువడ్డాయి. ప్రమాణస్వీకారం అనంతరం జరిగిన మొదటి కేబినెట్‌సమావేశంలోనే హామీల అమలుకు శ్రీకారంచుట్టారు. గృహజ్యోతిపథకం కింద 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. ఈ ఖర్చు సాలీనా 1200 కోట్లు వరకూ ఉంటుందని అంచనా. హామీల అమలుకు అయ్యే 50వేల కోట్లు ఖర్చు ప్రభుత్వంపై పెద్ద భారం కాదని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం గృహలక్ష్మీపథకం కింద మహిళలకు రెండువేల రూపాయలు ఇవ్వనున్నారు. అలాగే నిరుద్యోగ పట్ట భద్రులకు నెలకు 3వేల రూపాయలు రెండేళ్లపాటు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. ఇక కర్ణాటక బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం ఉంటుంది. ఉచితప్రయాణంకోసం పాస్‌లు జారీచేస్తామని ప్రక టించారు. ఈస్కీం కేవలం కన్నడిగులకు మాత్ర మేనని, బయటి వ్యక్తులకు కాదని తేల్చారు. బడ్జెట్ భారం ఎంతయినప్పటికీ ఈస్కీంను అమలు చేస్తామని ప్రకటించారు. స్కీంలవారీగా జరిగే మొత్తం ఖర్చు వివరాలను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి ప్రకటిస్తామని సిఎం సిద్ద రామయ్య తెలిపారు. నిరుద్యోగ యువత అంటే ఏ కేటగిరీ కిందకు వస్తారు. వీరికి ఏపథకం కింద వీరికి లబ్ధిచేకూర్చడం అన్నది కూడా నిర్ణయిస్తామని సిఎం వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు తొలిమూడు రోజులు పాటు జరుగుతాయని, సోమవారం నుంచి బుధవారం వరకూ ఉంటాయన్నారు. అత్యంత సీని యర్ ఎమ్మెల్యే ఆర్‌వి దేశపాండేను ప్రొటెమ్ స్పీకర్‌గా నిర్ణయించామని, ఆయనే ఎమ్మెల్యేలం దరిచేత ప్రమాణంచేయిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లోనే అసెంబ్లీ స్పీకర్‌ను కూడా ఎన్ను కోవడం జరుగుతుందన్నారు.

# కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్

**సిఎంగా సిద్ధరామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌లు ప్రమాణం, వారితోపాటే మరో ఎనిమిది మంది మంత్రులు కూడా...**

**బెంగుళూరు, మే 20:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా సీని యర్‌నేత సిద్ధరామయ్య శనివారం ప్రమాణస్వీకారం చేసారు. ఆయనతోపాటే ఉపముఖ్యమంత్రిగా డికెశివకుమార్ ప్రమాణంచేసారు. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ వీరిచేత ప్రమాణంచేయించారు. నగరంలోని కంఠీరవ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విపక్షనేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రమాణస్వీకారానికి ముందు బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్, ప్రియాంక గాంధీలకు శివకుమార్ స్వయంగా సాదర స్వాగతం పలికారు. దగ్గరుండి వారిని వేదికవద్దకు తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై సుదీర్ఘ తర్జనభర్జనల తర్వాత శివకుమార్‌ను హైక మాండ్ ఒప్పించి డిప్యూటీ సిఎం పదవిని ఖరారు చేసింది. పార్టీప్రయోజనాలదృష్ట్యా తలవంచుతానని, పార్లమెంటు ఎన్నికలు ముందున్నందున తగ్గాల్సి వచ్చిందని శివకుమార్ ఇప్పటికే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఆయన కోరుకున్న మంత్రిత్వ శాఖలను ఆయనకు కేటాయించడంతోపాటు ఆయన అను యాయులకుసైతం మంత్రివర్గంలో సీట్లుకేటాయింపు ఉండాలని ఆయన చేసిన డిమాండ్‌కు హైకమాండ్ అంగీకరించింది.ఇందులోభాగంగానే ఇపుడు ప్రమాణ స్వీకారోత్సవంలో వీరిద్దరితోపాటు మరో ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. మాజీ ఉపముఖ్యమంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు జి.పరమేశ్వర, కెహెచ్ మునియప్ప, కెజె జార్జి, ఎంబి పాటిల్ సతీష్ జర్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, బిజడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ లతో గవర్నర్ గెహ్లోత్ ప్రమాణస్వీకారం చేయిం చారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గేకు కేబినెట్‌లో చోటు లభించింది. అన్ని సామాజికవర్గాలకు కేబినెట్‌లో సముచితం పాటించేలా కేబినెట్‌లో మంత్రిపదవులు కేటాయిం చినట్లు పార్టీ ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నిర్దేశిత 12.30గంటలకే ప్రమాణస్వీకారాలు ప్రారం భించారు. నేతలిద్దరు వేదికపై కనిపించగానే అభి మానులు, మద్దతుదారులు భారీఎత్తున హర్షధ్వానాలు చేసి చప్పట్లు చరిచారు. ఆదివేదిక పైనే ప్రియాంక, రాహుల్‌గాంధీలుకూడా వేదికపైకి రాగానే అభిమా నుల్లో సంతోషం అవధులు దాటింది. ముందు సిఎంగా సిద్ధరామయ్య ప్రమాణస్వీకారం పూర్తికాగానే గవర్నర్ డిప్యూటీసిఎంగా డికెశివకుమార్‌చేత ప్రమా ణం చేయించారు. ఆతర్వాత వెంటనే శివకుమార్ రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలకు నమస్కారం చేసారు. ఎనిమిదిమంది మంత్రుల్లో పరమేశ్వర రాజ్యాంగంపైప్రమాణంచేయగా, సతీష్ జర్కిహోలి బుద్ధ, బసవన్న, అంబేద్కర్‌ల పేర్లను చెపుతూ ప్రమాణంచేసారు. ఇతర మంత్రులు ముని యప్ప, జార్జ్, పాటిల్, ప్రియాంక ఖర్గేలు భగవంతుని పేర్లనుఉదహరిస్తూ ప్రమాణంచేసారు. మాజీ మంత్రి రామలింగారెడ్డి ప్రమాణస్వీకారంలో ఎవరిపేరును





ఉదహరించలేదు. బిజడ్ జమీర్ అహ్మ ద్‌ఖాన్ మాత్రం తనతల్లి, అల్లాహ్‌పేరులు చెపుతూ ప్రమాణం చేసారు. వీరందరిచేత ప్రమాణాలు ఒక్కొక్కరికి నిమి షంన్నరకంటే ఎక్కువసమయం తీసుకోలేదు. మొత్తం ప్రమాణస్వీకారకార్యక్రమం 32నిమిషాల్లోనే ముగి సింది. 12.30గంటలకు ప్రారంభం అయింది.

**ప్రముఖులందరికీ విఐపి గ్యాలరీ:** తమిళనాడు ఎంఎన్ఎం అధినేత, ప్రముఖ నటుడు కమల్‌హాసన్; శివరాజ్‌కుమార్, భావన, సాధుకోకిలా, దునియా విజయ్‌లు వంటి చిత్రసీమ ప్రముఖులు వేదికపైకి వచ్చారు వీరందరికీ విఐపి విభాగంలో సీట్లుకేటాయిం చారు. వీరిని ప్రత్యేక భద్రతా సిబ్బంది వెంట తోడ్కొని వెళ్లారు.

**ముఖ్యమంత్రులు, మాజీ సిఎంలు హాజరు:** కాగా ప్రమాణ స్వీకారోత్సవానికి తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బీహార్‌సిఎం నితీష్‌కుమార్, జార్ఖండ్‌సిఎం హేమంత్‌సోరెన్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌లు హాజరు అయ్యారు. తృణమూల్‌కాంగ్రెస్ తరపున ఎంపి కాకోలిఘోష్ దస్తీదార్, మాజీ ముఖ్యమంత్రులు మెహబూబా ముఫ్తీ, ఫరూక్ అబ్దుల్లాలు కూడా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 779, మృతులు 3

## దేశంలో మొత్తం బాధితులు 4,49,85,705

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 779 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,85,705 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,45,206 మంది కోలుకోగా 8675మంది దేశంలోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,824చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,737కి చేరగా,80,19,669మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,743కి చేరింది.అందులో 68,29,802మంది కోలు కున్నారు. 71,913మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,040కి చేరింది.అందులో 40,47,459మంది కోలుకు న్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడు లో కరోనాబాధితులసంఖ్య 36,10,381కి చేరింది. అందులో 35,72,160మంది కోలుకున్నారు. 38,078మంది మరణించారు.



# 68.87 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 68.77 లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, మే 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మొత్తం 68.87 కోట్లమందికికరోనాసోకి 68.77 లక్షలమంది చనిపో యారు. మరో 38,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5868 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.81 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.32 లక్షలమంది చని పోయారు. మరో 6298 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23కోట్లకుపైగా ఉండగా మరో 25.19 లక్షలమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,630 మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది.రికవరీలు 20.09కోట్లకుపైగా నమో దుకాగా మరో 1.47కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా ఉంటే వారిలో 13.55 లక్షల మంది చనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవ రీలు 6.64కోట్లకుపైగా నమోదు కాగా మరో 8,57,179మందిపరిస్థితి ఆందోళనకరంగా మా రింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచని పోయారు. రికవరీలు 1.21 కోట్కలకుపైగా నమోద య్యాయి. మరో4,79,261 మందిపరిస్థితి ఆందో ళనకరంగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.43 కోట్ల కుపైగా బాధితులుంటే వారిలో 27,779 మంది చని పోయారు.రికవరీలు 1.41కోట్లకుపైగానమోదు కాగా మరో1,43,857మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాలు బులిటెన్లు విడుదల చేసాయి.

## ఢిల్లీ సిక్కుదాడుల కేసు: మాజీ మంత్రి జగదీష్ టైట్లర్‌పై సిబిఐ ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, మే 20:** దేశరాజధానిలో 1984లో జరిగిన సిక్కులపై దాడుల సంఘటనకు సంబం ధించి మూడు హత్యలకేసుల్లో మాజీ మంత్రి కాంగ్రెస్‌నాయకుడు జగదీష్ టైట్లర్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ నిందితుడిగా చేర్చింది. ఈమేరకు సిబిఐ ఛార్జిషీట్‌ను కూడా దాఖలుచేసింది. ఢిల్లీలోని పుల్ బాంగాష్ ప్రాంతంలో జరిగిన అల్లర్లలో ముగ్గురు హత్యలకు టైట్లర్‌కు సంబంధం ఉందని సిబిఐ వెల్లడించింది. రౌస్ అవెన్యూ జిల్లాకోర్టులో మాజీ ఎంపి కూడా అయిన టైట్లర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసినట్లు వెల్లడించింది. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలోజరిగిన అల్లర్లకు సంబంధించిన కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. 2005 నవంబరు 25వ తేదీ సిబిఐ కేసునమోదుచేఇసంది. గురుద్వారా పుల్‌బంగాష్ ప్రాంతంలో జరిగింది. ఆజాద్‌మార్కెట్, బారా హిందూరావ్ ప్రాంతాల్లో మార్కెట్లను దగ్ధంచేసారు. సర్దార్‌ఠాకూర్‌సింగ్, బాదల్‌సింగ్ గురుచరణ్



సింగ్‌లను సజీవదహనం చేసారు. 1984 నవంబరు ఒకటవ తేదీ ఈ సంఘటన జరిగిందని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. జస్టిస్ నానావతి కమిషన్ విచారణకు 2000వ సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. 1984 సిక్కు దాడులకు సంబం ధించిన కేసు తదనంతరం సిబిఐ దర్యాప్తు చేప ట్టింది. కమిషన్ నివేదికను పరిగణనలోనికి తీసు కున్న కేంద్రం సిబిఐకి అప్పగించడంతో మాజీ ఎంపి, మరికొందరు కాంగ్రెస్‌నేతలపై కేసులు నమోదు చేసి ఛార్జిషీటును దాఖలుచేసింది

## వేసవి రద్దీకోసం రైల్వేల్లో 380 ప్రత్యేకరైళ్లు

**న్యూఢిల్లీ, మే 20:** వేసవి తాకిడిని తట్టుకునేందుకువీలుగా రైల్వేశాఖ మొత్తం 380 ప్రత్యేరైళ్లను నడుపు తున్నట్లు ప్రకటించింది. పాట్నా, ఢిల్లీ, విశాఖపట్టణం, ముంబై వంటి ప్రధాన నగరాలకు 6369 ట్రిప్పులతో ఈ రైళ్లు నడుస్తాయి. గత ఏడాది వేసవిలో 348 ప్రత్యేకరైళ్లతో 4599 ట్రిప్పులు నడిపామని, ఈ ఏడాది అదనంగా 1779 ట్రిప్పులు ఎక్కువ నడిపేందుకు నిర్ణయించింది. గత వేసవిలో ఒక్కోరైలుకు సగటున 13.2 ట్రిప్పులు కేటాయించగా ఈ ఏడాది ఆసంఖ్య 16.8గా ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. పాట్నా సికింద్రాబాద్, పాట్నా,యశ్వంతపూర్, బరౌనీ ముజఫరాపూర్, ఢిల్లీ,పాట్నా ఢిల్లీకత్రా, చండీఘడ్ గోరఖ్ పూర్, ఆనంద్‌విహార్, పాట్నా, విశాఖపట్నంటంపూరీ హైరా, ముంబయి పాట్నా, ముంబయి గోరక్‌పూర్ నగరాలమధ్య ఈ వేసవి రైళ్లు నడుస్తాయని రైల్వేశాఖప్రకటించింది. కాగా దక్షిణమధ్యరైల్వే 784 ట్రిప్పులు నడుపుతోంది.వాయవ్యరైల్వే 400ట్రిప్పులు నడుపుతోంది.తూర్పుసెంట్రల్‌రైల్వే 380 ట్రిప్పులునడుపుతోంది. ఉత్తరరైల్వేకూడా ఈ ఏడాది 324 ట్రిప్పులు నడిపేందుకునిర్ణయించినట్లు రైల్వేశాఖ వెల్లడించింది.

## ఇమ్రాన్ మద్దతుదారులు 120 మందిని

# తక్షణమే విడుదల చేయాలి: పాకిస్థాన్ కోర్టు ఆదేశం

**లాహోర్, మే 20:** 120 మందికిపైగా పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులను విడుదల చేయాలని ప్రభుత్వానికి శనివారం పాక్ లోని ఓ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 9న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్టుకు నిరసనగా దేశవ్యాప్తంగా చెలరేగిన హింసలో భాగంగా పంజాబ్ ప్రావిన్స్‌లో వీరిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్న సంగతి విదితమే. ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్‌సాఫ్ (పిటిఐ)కి చెందిన 123 మంది పార్టీ కార్యకర్తలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లాహోర్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, వారిని విడుదల చేయాలని కోరుతూ పిటిఐ పార్టీ నాయకుడు ఫారుఖ్‌హబీబ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన లాహోర్ హైకోర్టులోని జస్టిస్ అన్వరుల్ హక్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఫైసలాబాద్‌లో అరెస్టు చేసిన పార్టీ కార్యక ర్తలు ప్రస్తుతం పంజాబ్‌లోని వివిధ జైళ్లలో నిర్బం ధంలో ఉన్నారు. ఈ నెల 9న ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టుకు హాజరైన మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కోర్టు ప్రాంగణంలోనే పారామిలిటరీ పాకిస్థాన్ రేంజర్స్ అరెస్టు చేసిన తర్వాత దేశవ్యాప్తంగా అశాంతి చెలరేగింది. పాకి స్థాన్ చరిత్రలోనే మొదటిసారిగా ఆందోళనకారులు రావల్పిండిలోని సైనిక ప్రధానకార్యాలయంలో దాడికి దిగడమేకాకుండా లాహోర్‌లోని కార్ప్స్ కమాండర్స్ హౌస్ (జిన్నా హౌస్)ను దగ్ధంచేశారు. ఇదిలా ఉం డగా.. దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటన ల్లో పిటిఐ కార్యకర్తలు పది మంది మృతి చెందారని పోలీసులు చెబుతుండగా, భద్రతా దళాల కాల్పుల్లో తమ పార్టీకార్యకర్తలు 40మంది ప్రాణాలు పోగొట్టు కున్నారని పిటిఐ పేర్కొన్నది. ఈ నెల 15న దేశం లోని సైనిక స్థావరాలు, పౌరుల ఆవాసాలపై దాడు లు చేసిన, కాల్పులు జరిపిన వారిని దేశంలోని చట్టాల మేరకు కోర్టు ముందు నిలిపి న్యాయం చేస్తా మని సైనిక ఉన్నతాధికారులు ప్రతిజ్ఞ చేశారు. దేశ వ్యాప్తంగా ఏడువేల మందికిపైగా ఇమ్రాన్‌ఖాన్ పార్టీ కార్యకర్తలను పోలీసులు, వివిధ చట్టబద్ధమైన సం స్థలు అరెస్టు చేయగా వీరిలో నాలుగువేల మందిని ఒక్క పంజాబ్‌లోనే అరెస్టు చేశారు. ఈ నెల 9న దేశ వ్యాప్తంగా చెలరేగిన హింసకు సంబంధించి దాదాపు 138 కేసుల్లో 500 మంది మహిళా కార్యకర్తల కోసం పోలీసులు గాలిస్తున్నారని పంజాబ్ తాత్కాలిక ముఖ్యమంత్రి మోహ్‌సిన్ నఖ్వీ తెలిపారు. అయితే పిటిఐకి చెందిన మహిళా కార్యకర్తలను పురుష పోలీసు అధికారులు అరెస్టు చేయకూడదని ఆదేశాలు



జారీ చేశామని, ఏదిఏమైనా దేశ సైనిక స్థావరాలపై దాడికి పాల్పడి, హింసాకాండకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి చట్టం ముందు నిలపాల్సిన అవసరం ఉందని నఖ్వీ ఓ ప్రకటనలో నొక్కి చెప్పారు. హిం సాకాండ సందర్భంగా అరెస్టు చేసిన దాదాపు నాలుగువేలకుపైగా ఆందోళనకారులను విచారణ చేసే సందర్భంలో వారి హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని ఈ మేరకు హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యు) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను పాకిస్థాన్ అధికారులు ఏకపక్షంగా అరెస్టు చేయడానికి ముగింపు పలకాలని హెచ్‌ఆర్‌డబ్ల్యు అసోసియేట్ ఆసియా డైరెక్టర్ పాట్రిసీయా గాస్‌మాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు ఉగ్ర కేసుల్లో ఇమ్రాన్‌ఖాన్‌కు జూన్ 2 వరకు బెయిల్‌ను ఉగ్ర వ్యతిరేక కోర్టు శుక్రవారం ఆమోదించింది.

## అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సహా

# 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం



**మాస్కో, మే 20:** ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగిస్తున్న రష్యాపై మరింతగా ఆంక్షల చట్రం బిగించాలని పశ్చిమదేశాలునిర్ణయించాయి. దీనిపై స్పందించిన రష్యా ప్రతిచర్యలకు పూనుకుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రముఖ కమెడియన్ స్టీఫెన్‌కోల్‌బెర్గ్‌సహా 500 మంది అమెరికన్లు తమదేశంలోకి అడుగుపెట్టకుండా రష్యా నిషేధం విధించింది. రష్యా విదేశాంగశాఖ ఈ జాబితానుప్రకటించింది. 45 మంది అమెరికా చట్ట సభల సభ్యులు, మాజీ రాయబారులు ఈజాబితాలో ఉన్నారు. వ్యక్తులపరంగా ఏఏ కారణాలతో వీరిపై నిషేధం విధించారన్న అంశాన్ని మాస్కో విదే శాంగశాఖ వెల్లడించలేదు. అయితే రష్యాపై వ్యతిరే కతను వ్యాప్తిచేయడం, ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరాచేయడం వంటి కారణాలతో ఈనిషేధం అమలుచేసినట్లు ప్రకటించింది. ఈ ఆంక్షలతోపాటు రష్యా చెరలో ఉన్న వాల్‌స్ట్రీట్ జర్నల్ ఇవాన్ గెర్ ష్కోవిచ్‌కు కాన్సులర్ యాక్సెస్ ఇవ్వాలని అమెరికా చేసిన అభ్యర్థనను కూడా రష్యా తిరస్కరించింది. గతనెల రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ అమెరికా పర్యటనకువెళ్లగా ఆపర్యటనను కవర్‌చేసేం దుకు రష్యన్ జర్నలిస్టులకు అగ్రరాజ్యం వీసాలను తిరస్కరించింది. ఆచర్యకు ప్రతిస్పందనగానే వాన్‌కు కాన్సులర్ యాక్సెస్‌ను తిరస్కరించినట్లు మాస్కో వెల్లడించింది. గూఢచర్యం కేసులో ఇవాన్‌ను ఈ ఏడాది మార్చిలో రష్యా పోలీసులు అరెస్టుచేసారు. రష్యాపై ఇప్పటికే విధించినవాటికి అదనంగా మరిన్ని నిషేధాజ్ఞలు అమల్లోకి తీసుకురావాలని పశ్చిమ దేశాలు నిర్ణయించాయి. తాజాగా జపాన్‌లో జరుగు తున్న శక్తివంతమైన జి7 దేశాల సదస్సులో దీనిపై తీర్మానం తీసుకురానున్నాయి. తాజా ఆంక్షల్లో భాగంగా రష్యాకు చెందిన దాదాపు 70 కంపెనీలపై అమెరికా నిషేధం విధించనున్నట్లు తెలుస్తోంది. జి7 లోని ఇతర సభ్యదేశాలు కూడా అదేబాటలో నడవ నున్నట్లు అమెరికాకు చెందిన ఒక అధికారి చెప్పారు. రష్యాను మరింతగా ఏకాకిని చేయడమే తమ లక్ష్య మని వెల్లడించారు. ఈక్రమంలోనే మాస్కో ఇలాంటి ప్రతిచర్యలకు దిగిందని తెలుస్తోంది.

## రెండువేల నోట్ల ఉపసంహారణ వెంటనే రాజస్థాన్ సెక్రటేరియట్‌లో రూ.2.31 కోట్ల నగదు వెలికితీత

**జైపూర్, మే 20:** దేశంలో చెలామణిలో ఉన్న రెండువేల నోట్లను ఉపసంహారిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కీలకప్రకటన చేసిన మరుసటిరోజే రాజస్థాన్‌లోని ఒక ప్రభుత్వ కార్యాలయంలో పెద్ద ఎత్తున నోట్లకట్టలు బయటపడి కలకలంరేపాయి. రాష్ట్రరాజధాని జైపూర్‌లోన ఇయోజనాభవన్ బేస్‌మెంట్‌లో లెక్కల్లోకిరాని రూ.2.31 కోట్ల నగదు, కిలో బంగారాన్ని అధికారులు గుర్తించారు. సెల్లార్ లోని తాళం వేసిన ఓ అల్మారాలో ఈసొమ్ము బయటపడింది. ఈ యోజనాభవన్‌లో ఐటివిభాగం, జన్ ఆధార్ వంటి ఆఫీసులున్నాయి. ఈ భవనం బేస్‌మెంట్‌లో కొన్ని అల్మారాలు ఉండగా వాటిని చాలా నెలలుగా ఉపయోగించడంలేదు. దీనితో తాళాలు వేసిఉంచారు. శుక్రవారం ఏదో అవసరం కోసం ఈ అల్మారాలను తెరిస్తే అందులో ఒకట్రాలీ



సూట్‌కేస్ కనిపించింది. ఈ సూట్‌కేస్‌ను తెరిచి చూడగా పెద్ద మొత్తంలో నగదు, బంగారం ఉన్నాయి. దీనితో ఐటి శాఖ అదనపు డైరెక్టర్ మహేశ్‌గుప్తా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు దర్యాప్తుచేపట్టారు. ఆ సూట్‌కేసులో మొత్తం 2.31 కోట్లవిలువైన రు.2వేలునోట్లు, రూ.500 నోట్లను గుర్తించారు. దీనితోపాటు కిలో బంగారు బిస్కెట్లు ఉన్నట్లు పోలీసులుతెలిపారు. ఈ ఘటన గురించి తెలియగానే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌కు అధికా రులు సమాచారం ఇచ్చారు.రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డిజిపి, జైపూర్ కమిషనర్ హుటాహుటిన రాత్రి మీడియా సమావేశంనిర్వహించారు. డబ్బు, బం గారంతోపాటు కొన్ని ఫైళ్లు కూడా అందులో ఉన్నాయి. వాటిని డిజిటలైజ్‌చేసాం. తాళాలువేసిన మరో రెండు కప్‌బోర్డులను కూడా తెరిచాం. ఈ బేస్‌మెంట్‌ను ఎక్కువగా ఆధార్ విభాగంసిబ్బంది వినియోగిస్తారని,ఏడుగురు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని సిసిటివి ఫుటేజ్‌కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సొమ్ము ఎవరిది, ఎక్కడి నుంచి వచ్చింది త్వరలోనే వెలికితీస్తామని జైపూర్ కమిషనర్ ఆనంద్ శ్రీవాస్తవ తెలిపారు.

# విద్యుత్ బకాయిలు కొత్త యజమాని నుండి వసూలు చేయొచ్చు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** విద్యుత్ బకా యిలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఏదైనా ఒక ప్రాంగణం నుండి రావాల్సిన విద్యుత్ బకాయిలను దాన్ని కొత్తగా కొనుగోలు చేసిన వారి నుండి వసూలు చేసుకోచ్చని స్పష్టం చేసింది. కేరళకు చెందిన ఒక కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ పీఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పాత యజమానులు విద్యుత్ బిల్లులు కట్టలేదన్న కారణంతో తమ నివాస ప్రాంగణాల కు విద్యుత్‌ను నిలిపేశారని పేర్కొంటూ 19 మంది దాఖలు చేసిన పిటీషన్‌పై ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. 2003 విద్యుత్ చట్టంలోని సెక్షన్ 43 ప్రకారం విద్యుత్ సరఫరా చేయడం తప్పనిసరి కాదని పేర్కొంది. అది విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్దేశించిన చార్జీలు, నియమ నిబంధనలకు లోబడి చేసుకునే దరఖాస్తుకు అనుగుణంగా ఉంటుం దని తెలిపింది. 1948 చట్టం సెక్షన్ 49 ప్రకారం విద్యుత్ సరఫరా చేయాలంటే పాత యజ మాని బకాయిలను కొత్త యజమాని చెల్లించడం తప్ప నిసరి అని తేల్చిచెప్పింది. పాత బకాయిలను కొత్త యజమాని నుండి వసూలు చేసుకోవడానికి ఎలక్ట్రి సిటీ సప్లై కోడ్ వీలుకల్పిస్తోందని సుప్రీంకోర్టు ధర్మా సనం పేర్కొంది.



# ఢిల్లీలో తేలని బదలీల పంచాయితీ

## కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై మళ్లీ సుప్రీంకు ఆప్

**న్యూఢిల్లీ, మే 20:** దేశరాజధాని ఢిల్లీలోప్రభుత్వాధి కారులపై ఎవరి నియంత్రణ ఉండాలన్న విషయమై కొన్నేళ్లుగా కేంద్రం ఆప్‌ప్రభుత్వం మధ్య పోరాటం జరుగుతున్న సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పువచ్చినా ఓ కొలిక్కిరాలేదు. దాంతో ఈ పం చాయితీ మరోసారి అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. ఢిల్లీలోప్రభుత్వ అధికారులపై నియంత్రణ విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఢిల్లీప్రభుత్వానికి అనుకూల తీర్పుఇచ్చింది. ఐఎఎస్‌లుసహా ప్రభుత్వ అధికారులు బదలీలు నియామకాలపై స్థానిక ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ఢిల్లీ సిఎం అర వింద్ కేజ్రీవాల్ చర్యలు ప్రారంభించారు. సేవల విభాగంలో కార్యదర్శి ఆశిష్‌మోరేను బదిలీ చేసారు.కానీ అందుకు కేంద్రం అడ్డుతగిలింది. అధికా రుల బదలీలు నియామకాలవిషయంలో లెఫ్టినెంట్‌గవర్నర్‌ను తుది మధ్యవర్తిగాచేస్తూ శుక్రవారమే కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చింది. వెంటనే ఇటీవల వచ్చిన కీలక తీర్పుపై సమీక్ష కోరుతూ మరో పిటిషన్ సుప్రీంకోర్టులో రివ్యూపి టిషన్ వేసింది. దీనితో ఇపుడు ఈ ఆర్డినెన్స్‌పై సుప్రీంకోర్టుకువెళ్లేందుకు కేజ్రీవాల్ సర్కారు కూడా సిద్ధం అయింది. ఈ ఆర్డినెన్స్ పార్లమెంట్‌లో ఆమోదం పొందదని కేజ్రీవాల్‌ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న అభిషేక్‌సింఘ్వీ అన్నారు. మీరు మ్యాచ్ ఓడిపోయినపుడు నిబంధనలు మార్చుతుంటారని కేంద్రంపై నిశితంగా విమర్శలు చేసారు. ఇదిలా ఉంటే కేంద్రం తన ఆర్డినెన్స్‌ద్వారా నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీసెస్ అథారిటీని ఏర్పాటుచేసింది. బదలీలు,నియామకాలపై ఈ అథారిటీయే నిర్ణయం తీసుకుంటుంది. అందులో ముఖ్యమంత్రిచైర్‌పర్సన్, చీఫ్‌సెక్రటరీ, ప్రిన్సిపల్ హోంసెక్రటరీలు సభ్యులుగా ఉంటారు. మెజార్టీ ఓటుద్వారా నిర్ణయిస్తారు. ఎప్పుడైనా ఓటింగ్‌లో తేలని అంశం ఉంటే దానిపై తుదినిర్ణయాధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటుంది.




# ఎన్‌టిఆర్-కొరటాల సినిమా టైటిల్ 'దేవర'



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ సినిమా నుంచి అప్ డేట్ కోసం ఆయన అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూసున్నారు. శనివారం మే 20 రోజున తారక్ పుట్టినరోజు కావడంతో ఎన్టీఆర్30పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంలో ఆయన నెక్ట్స్ మూవీ ఎన్టీఆర్ 30 సినిమా టైటిల్‌ను 'దేవర'గా మేకర్స్ ఖరారు చేశారు. హై యాక్షన్ డ్రామాగా స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోన్న విషయం విదితమే.

'దేవర' సినిమా ఫస్ట్ లుక్ విషయానికి వస్తే, ఎన్టీఆర్ రగ్డ్ లుక్‌తో పంచె కట్టుకుని స్టైల్‌గా నిలబడి ఉన్నారు. ఆ ఫస్ట్ లుక్‌లో రా, ఇన్‌టెన్స్ కనిపిస్తోంది. ఇప్పుడు ఇంటర్నెట్ అంతా ఈ లుక్ తుపానులా ట్రెండ్ అవుతోంది. దేవర అంటే దేవుడు అని అర్థం. పాన్ ఇండియా మూవీగా రూపొందుతోన్న ఈ చిత్రం యాక్షన్ జోనర్‌లో సరికొత్త బెంచ్ మార్క్‌ని క్రియేట్ చేయనుంది.

నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాను ఏప్రిల్ 5, 2024లో విడుదల చేస్తున్నారు. ఎన్టీఆర్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అనిరుద్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తోన్న ఈ చిత్రానికి ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# 'ఆదిపురుష్' నుంచి 'జైశ్రీరామ్'పాట విడుదల



పాన్ ఇండియన్ సూపర్‌స్టార్ ప్రభాస్ రాముడుగా, కృతిసనన్ సీతగా నటించిన సినిమా ఆదిపురుష్. ఓమ్‌రౌత్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం జూన్ 16న విడుదల కాబోతుంది. గతంలో విడుదల చేసిన ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ ట్రైలర్ తర్వాత సినిమాపై భారీ అంచనాలు కూడా ఏర్పడ్డాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే గీతాన్ని విడుదల చేశారు. డివోషనల్ సాంగ్స్ చేయడంలో ది బెస్ట్ అనిపించుకున్న అజయ్-అతుల్ స్వరపరచిన ఈ గీతాన్ని రామజోగయ్యశాస్త్రి రాశాడు. 'జైశ్రీరామ్ జైశ్రీరామ్ రాజారామ్..నీ సాయం సదా మేమున్నాం..సిద్ధం సర్వసైన్యం..సహచరులై సహా వస్తున్నాం...సకలం స్వామి కార్యం..మహిమాన్విత మంనరతం నీ నామం' అంటూ సాగే ఈ గీతాన్ని అద్భుతమైన ట్యూన్‌తో స్వరపరిచారు అజయ్-అతుల్ ద్వయం. ఒక్కో బీట్ హృదయాలు ఉప్పొంగేలా కనిపిస్తోంది. రావణుడితో యుద్ధానికి సన్నద్ధం అవుతున్న సందర్భంలో వచ్చే గీతంలా కనిపిస్తోంది పాట. రామజోగయ్య శాస్త్రి రచన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే సాహిత్యంతో సింపుల్‌గా ఉన్నా బలమైన పదజాలం కనిపిస్తోంది. పాటలో వాడిన ఇన్‌స్ట్రుమెంట్స్‌లో డ్రమ్స్ మోత థియేటర్స్ దద్దరిల్లేలా కనిపిస్తోంది. ట్రైలర్ తర్వాత హై ఎక్స్‌పెక్టేషన్స్ తెచ్చుకున్న ఆదిపురుష్‌లోని ఈ గీతం ప్రేక్షకులకు భక్తితో కూడిన ఒకరకమైన పూనకం తెప్పించేలా ఉంది. 2023లో మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఈ చిత్రం జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

ప్రభాస్, కృతిసనన్, సైఫ్‌అలీఖాన్, సన్నీసింగ్, దేవదత్తనాగే, వత్సల్‌సేన్, సోనాల్‌చౌహాన్ ప్రధాన పాత్రల్లో నటించారు. సాంకేతికంగా అత్యున్నతంగా ఉండబోతోన్న ఈ చిత్రానికి టెక్నికల్ టీమ్: పి.ఆర్.వో: జి.ఎస్కే మీడియా, ఎడిటర్: అపూర్వమోతీవాలే సాహై, ఆశిష్‌మాత్రే, డివోపి: కార్తీక్ పల్నాని, సంగీతం: అజయ్-అతుల్, పాటలు: రామజోగయ్యశాస్త్రి, నిర్మాతలు: టి.సిరీస్‌భూషన్ కుమార్, కృష్ణకుమార్, ఓమ్‌రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్, మూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, దర్శకత్వం: ఓమ్‌రౌత్.

## విక్టరీ వెంకటేష్ 'సైంధవ్' నుంచి
# వికాస్ మాలిక్‌గా నవాజుద్దీన్ సిద్ధిఖీ



విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్‌మూవీ 'సైంధవ్'కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను ధర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌ట్రైనర్ రూపొందుతున్న ఈచిత్రంలో ప్రముఖ తారాగణం కనిపిస్తోంది. ప్రతిపాత్రకు ప్రాముఖ్యత ఉంటుంది.

బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ చిత్రంలో టాలీవుడ్ ఆరంగేట్రం చేస్తున్నారు. ఈరోజు నవాజుద్దీన్ సిద్ధిఖీ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ చినరతంలో ఆయన ఫస్ట్‌లుక్‌ని రివీల్ చేశారు మేకర్స్. వికాస్‌మాలిక్‌గా నవాజుద్దీన్ సిద్ధిఖీని పరిచయం చేశారు. ఒక కాస్ట్‌కార్‌పై కూర్చుని బీడి తాగుతూ కనిపించారు. గేటప్‌లో క్లాస్‌గా కనిపిస్తూనే సినిమాలో విలన్‌గా నటిస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధాహీరోయిన్‌గా నటిస్తుండగా, డాక్టర్ రేణుపాత్రలో రుహానిశర్మ, జాస్మిన్‌పాత్రలో ఆండ్రియా జెర్మియా కనిపించనున్నారు.

ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఎస్.మణికందన్ కెమెరామెన్‌గా, గ్యారీ బిహెచ్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్న ఈ చిత్రానికి కిషోర్‌తాళ్లూరు సహ నిర్మాత. సైందవ్ పాన్ ఇండియా చిత్రంగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం-శైలేష్ కొలను, నిర్మాత- వెంకట్ బోయనపల్లి, బ్యానర్- నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం- సంతోష్ నారాయణ్, సహనిర్మాత- కిషోర్ తాళ్లూరు.

# జి.ఒ.ఎ.టి. టైటిల్ ఫస్ట్‌లుక్ విడుదల



లక్కీ మీడియా, మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్‌పై సుడిగాలి సుధీర్, దివ్యభారతి హీరోహీరోయిన్లుగా పాగల్ ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వంలో చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల టెక్కం వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'జి.ఒ.ఎ.టి'. సుడిగాలి సుధీర్ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఫస్ట్‌లుక్‌ను గ్రాండ్‌గా విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్రనిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల, టెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న మా సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుం టుంది. అయితే ఈరోజు సుడిగాలి సుధీర్‌బర్త్‌డే రోజున మా సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నం దుకు చాలా సంతోషంగా ఉంది. మేము విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కు విడుదల చేసిన కొద్ది నిమిషాల్లోనే ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. సినిమాకు తగ్గట్టే లియో మంచి మ్యూజిక్ అందిస్తున్నాడు. మంచి కథతో వస్తున్న మా సినిమాను ప్రేక్షకులందరూ సపోర్ట్ చేయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ..ఇలాంటి మంచి కాన్సెప్ట్ ఉన్న కథను చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా షూటింగ్ విషయంలో మాకు ఏది కావాలన్నా బడ్జెట్ విషయంలో ఎక్కడా కంప్రమైజ్ కాకాండా నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లు ఇద్దరూ చాలా బాగా సపోర్ట్ చేస్తున్నారు. మంచి కథతోవస్తున్న మాసినిమాను ప్రేక్షకులందరూ ఆదరించి ఆశీర్వ దించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ చిత్రానికి డైరెక్టర్: నరేష్ కుప్పిలి ప్రొడ్యూసర్స్, చంద్రశేఖర్ రెడ్డి మొగల్ల, బెక్కం వేణుగోపాల్ మ్యూజిక్ లియోన్ జేమ్స్, ఎడిటర్: కె.విజయవర్ధన్.

## మంచుమనోజ్‌తో
# ఎల్‌ఎస్ ప్రొడక్షన్ నెం.3




రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ఇప్పటివరకు చేసిన సినిమాలు ఒకెత్తు అయితే.. ఇకపై చేయ బోయే సిని మాలు ఇంకో ఎత్తు. ఇప్పుడు ఆయన పూర్తిగా డిఫరెంట్ జానర్‌లను ఎంచు కుంటూ ప్రేక్షకులను మెప్పించేం దుకు రెడీ అవుతున్నారు. నేడు (మే 20) ఆయన పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ నుంచి ఆయనకు విషెస్ వెల్లువెత్తు తున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాకు సంబంధించిన ఆప్డేట్ వచ్చింది. ఎల్‌ఎస్ ప్రొడక్షన్స్ మీద శ్రీమతి మమత సమర్పణలో ప్రొడక్షన్ నెం.3గా ఈ సినిమా రాబోతుంది. ఎం.శ్రీని వాసులు, డి.వేణు గోపాల్, ఎం.మమత, ముల్లపూడి రాజేశ్వరి సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తు న్నారు. భాస్కర్ బంటుపల్లి ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. టాలెంటెడ్ టీంతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఇతర విరాలను మేకర్లు త్వరలోనే తెలియజేయనున్నారు. ఈ చిత్రం సమర్పణ: శ్రీమతి మమత, నిర్మాతలు: ఎం.శ్రీనివాసులు, డి.వేణుగోపాల్. ఎం.మమత, ముల్లపూడి రాజేశ్వరి, కథ, దర్శకత్వం: భాస్కర్ బంటుపల్లి.

# విడుదలకు సిద్ధమైన 'మహావీరుడు'



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో శివ కార్తికేయన్, ప్రస్తుతం మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మహావీరుడు' ఈచిత్రాన్ని శాంతిటాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శివ కార్తికేయన్‌కు జోడిగా అదితి శంకర్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మహావీరుడు తెలుగు రైట్స్‌ని ఏసియన్ సినిమాస్ సొంతం చేసుకుంది. ఏసియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విడుదల కానుంది. ఈ చిత్రానికి విధు అయ్యన్న సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భరత్ శంకర్ సంగీతం సమకూ రుస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా పని చేస్తున్న ఈ చిత్రానికి కుమార్ గంగప్పన్ ఆర్ట్ డైరెక్టర్. 'మహావీరుడు' జులై 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శివ కార్తికేయన్, అదితి శంకర్ నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: మడోన్ అశ్విన్, నిర్మాత: అరుణ్ విశ్వ.

శ్రీకాకుళం వార్త 25



## వలంటీర్లు సంక్షేమ సారథులు

ఇచ్ఛాపురం, మే 20 ప్రభాతవార్త



వలంటీర్లు సంక్షేమ సారథులని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. స్థానిక ఆర్.కె. కళ్యాణమండపంలో నియోజకవర్గ స్థాయి ఉత్తమ వలంటీర్లుకు అవార్డులను అందజేశారు. కరోనా కాలంలో వలంటీర్ సేవలు వెలకట్టలేనివని అన్నారు. సేవా వజ్రకు 30వేల రూపాయలు, సేవారత్నకు 20వేల రూపాయలు, సేవమిత్రకు 10వేల రూపాయలు చొప్పున పురస్కారాలుఅందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్కలోకేశ్వరరెడ్డి, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే అరకభద్ర సచివాలయం టి.బరంపురం, అరకభద్ర గ్రామాల్లో ఎంపీపీ బోర పుష్ప ఉత్తమ వలంటీర్లును సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో కారంగి మోహనరావు, కారంగి త్రినాధరెడ్డి, కృష్ణారావు,నరేష్, భవానీ, రుక్మిణి, రంగాల పద్మావతి, సాడి కాంచన, రంగాల కృష్ణారెడ్డి, మంగి హేమావతి, కొయ్య జగన్, ఎదూరు కేదారి, దక్కత మోహనరావు, దూపాన మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, మే 20 ప్రభాతవార్త



సినీనటులు జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. పేదలకు భోజనం పార్శిళ్లను అందజేశారు. ఎల్‌మ్యాక్స్ థియేటర్‌లో సింహాద్రి స్పెషల్ షో ప్రదర్శించి అక్కడే కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొర్రాయి రమేష్, కాళ్ల జయదేవ్, జన్నెల సంతోష్, సందీప్,అశోక్, వినయ్, కాళీప్రసాద్, పైల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర కలశ స్థాపన



గార, మే 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠలో భాగంగా శనివారం ఉదయం కలశస్థాపన చేశారు. ముందుగా గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున కలశలతో ఊరేగింపు కార్యక్రమం జరిపారు. గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు ఈకార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

పలాస, మే 20 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలో టీం తారక్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్‌టిఆర్ పుట్టిన రోజు వేడుకలు వైభవంగా శనివారం జరిగాయి. జూనియర్ పేరిట పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంట పట్టణాల్లో భాజా భజంత్రిలతో, డ్యాన్సులు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. తారకమంత్రం పటిస్తూ ఎన్‌టిఆర్ మానియాతో ఊగిపోయారు. అయితే జూనియర్ పుట్టినరోజు సందర్భంగా పలాసలో సింహాద్రి సినిమా ప్రత్యేకషో ప్రదర్శించారు. జూనియర్ ఎన్టీఆర్ నామస్మరణతో పలాస కాశీబుగ్గ జంటపట్టణాలు మార్మోగాయి. ఈకార్యక్రమంలో టి.శంకర్, వాసు, శివయ్య, చిన్నా, భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## మూడు చక్రాల స్కూటీలు పంపిణీ చేసిన మంత్రి అప్పలరాజు



పలాస, మే 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా సరఫరా కాబడుతున్న రిట్రోఫిటెడ్ మూడు చక్రముల మోటరైజ్డ్ వాహనములు (స్కూటీ) పలాస ప్రగతి భవన్ ప్రాంగణంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా పలాస నియోజకవర్గంకు సంబంధించిన 12 లక్షలు విలువ గల 10 రిట్రోఫిటెడ్ మూడు చక్రముల మోటరైజ్డ్ వాహనాలను 10 మంది అర్హత గల శారీరక దివ్యాంగులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ వాహనం తీసుకున్న లబ్ధిదారులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు కె.కవిత, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ, శ్రీకాకుళం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 104ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి

పలాస, మే 20 ప్రభాతవార్త



104 ఎంఎంయు ఉద్యోగస్తులకు ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గతంలో వలె రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా 104 ఎంఎంయు ఉద్యోగస్తులను నిర్వహించాలని, ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే జీఓ నెంబరు 4459 ప్రకారం పిఎఫ్, ఈఎస్‌ఐ సక్రమంగా అమలు చేయాలని, ఎంప్లాయిస్ కంట్రిబ్యూషన్ అరబిందో యాజమాన్యమే చెల్లించాలని, అలాగే ప్రతినెల జీతాలు బకాయిలు లేకుండా చెల్లించాలని రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి ధర్మాన ప్రసాదరావుకు వినతిపత్రం ఇచ్చారు. ధర్మాన ప్రసాదరావు సానుకూలంగా స్పందించి ఈ నెల 22వ తేదీన సిఎం దృష్టిలో పెడతారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ నారాయణరావు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బమ్మిడి లోకనాథం, ట్రెజరర్ సనపల నరేష్, ధనలక్ష్మి, బాలకృష్ణ, కుసుమ, 104 డ్రైవర్లు, డీఈఓలు పాల్గొన్నారు.

## గొదలాంలో 22 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

సంతబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గొదలాం గ్రామంలో ఈ నెల 22 నుంచి 24 వరకు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులకు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీఉమాకాలేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆసక్తి గల టీంలో 500 రూపాయలు ప్రవేశ రుసుం చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలుతో పాటు షీల్డు అందిస్తామన్నారు. అలాగే తృతీయ, చతుర్ధ బహుమతులుగా చెరో 10వేల రూపాయలు చొప్పున అందిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలు కోసం 9866099352, 9441933822, 9705334720 నెంబర్లుకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## లారీ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి

### -ఇరువురికి గాయాలు



ఆమదాలవలస, మే 20 ప్రభాతవార్త

శనివారం పురపాలక సంఘం పరిధి 18వ వార్డు బొడ్డేపల్లి పేట గ్రామం సమీపంలో ద్విచక్ర వాహన దారులను లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు



గాయపడ్డారు. పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలుకు చెందిన పిడిమి రాజులమ్మ తన తమ్ముడు వివాహం కోసం కన్నవారి గ్రామం కొర్లపేట ఇటీవల చేరుకున్నారు. పెళ్లి సామాన్లు కొనుగోలు చేసే నిమిత్తం శనివారం ఉదయం రాజులమ్మ, తోటి కోడలైన పిడిమి మీనాతో కలిసి తమ బంధువుల కుమారుడు జలుమూరు మండలం బుడితి గ్రామానికి చెందిన చిలకపల్లి మణికంఠ (23) ద్విచక్ర వాహనంతో ఆమదాలవలస వెళ్లి సామాన్లు కొనుగోలు చేసేందుకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పూజారిపేట మీదుగా కొర్లకోట గ్రామం వెళ్లే క్రమంలో బొడ్డేపల్లిపేట జంక్షన్ వద్ద పాలకొండ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మణికంఠ అక్కడికక్కడే మృతి చెందగా మీనాకు తీవ్ర గాయాలయ్యాయి. రాజులమ్మకు కూడా గాయాలు కావడంతో 108 సహాయంతో శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. పిడిమి రాజులమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై వై.కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కలెక్టర్‌ను సత్కరించిన 'జిల్'

ఆమదాలవలస, మే 20 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా అందించిన విశిష్ట సేవలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీరు చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు అభినందల వెల్లువ కొనసాగుతూనే ఉంది. కోవిడ్ కష్ట కాలంలో నిధుల సమీకరణ, కోవిడ్ బారిన పడిన బాధితులకు వైద్యసేవలు అందించడం, రక్త నిల్వల సేకరణ,తలసేమియా, కుష్టు, క్షయ రోగులకు అందిస్తున్న సేవలు, ప్రతిరోజు సుమారు 359 మంది నిస్సహాయులకు నిత్యఅన్నపూర్ణ పథకాన్ని నిర్విరామంగా అమలు చేస్తూ విశిష్టసేవలందించి జిల్లాను అభివృద్ధిలో నడిపించినందుకు జిల్ ఫౌండేషన్ ఘనంగా సత్కరించి జిల్లాకు రెడ్‌క్రాస్ సేవలతో పాటు, మీసేవలు కూడా అమోఘమని తెలిపారు. అనంతరం జిల్ ఫౌండేషన్ సేవలు ఇలాగే కొనసాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ప్రియాంక, జిల్ పౌండేషన్ అధ్యక్షులు సత్యసాయి, ఉపాధ్యక్షులు జాడ సాయి, సెక్రటరీ కె.శివ, సమాజ సేవకులు నంది ఉమాశంకర్, పొడుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భావనపాడులో సేవా మిత్ర వాలంటీర్‌లకు సన్మానం



సంతబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వాలంటీర్‌లకు వందనం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భావనపాడు సచివాలయం పరిధిలో ఉన్న 20 మంది వాలంటీర్‌లలో సేవిమిత్ర అవార్డు కింద ఎంపికైన 18 మందికి సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్ బుడ్డా మోహనరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పరపటి మీనకేతనరావు మాట్లాడుతూ వాలంటీర్లు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడ్డా రాజ్యలక్ష్మి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ హనుమంతు శశిభూషణరావు, విఆర్వో ఉమాపతి, మత్స్యకార సొసైటీ మాజీ అధ్యక్షులు చిన్నబాబు, గృహ సారధులు రమణ, కనకరాజు, గ్రామపెద్దలు హాజరయ్యారు.

## ఇంటర్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

నరసన్నపేట, మే 20 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియెట్‌లో చేరుటకు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ వి.నారాయణస్వామి తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపీసీ, బైపీసీ,హెచ్‌ఎసి, సిఇసి మరియు ఒకేషనల్ కోర్సులైన ఈఈటి, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఎఎండిటి వంటి కోర్సుల నందు ప్రవేశం కొరకు సంప్రదించవల్సిందిగా తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులచే బాధ్యతతో కూడిన విద్యనందిస్తూ మంచి పలితాలను ఇస్తున్న నరసన్నపేట ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ వి.నారాయణస్వామి తెలిపారు.

## శ్రేయామిశ్రాకు నాట్యపరిమళ బిరుదుతో సత్కారం

పాతపట్నం, మే 20 ప్రభాతవార్త

విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో శనివారం నిర్వహిచిన వేసవి నృత్యసమ్మేళనం 2023 కార్యక్రమంలో పాతపట్నం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన శ్రేయామిశ్రా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ మేరకు శ్రేయకు నాట్యపరిమళ బిరుదుతో పాటు మెమెంటోతో సత్కరించారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ముఖ్యఅతిథి డాక్టర్‌పనుమర్తి వెంకటరమణ అన్నారు. శ్రేయతో పాటు నాట్య గురువు అర్చన, ఉషశ్రీ, శివమంజరి బిరుదుతో పాటు మెమెంటో, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి డాక్టర్ తాళ్లపాక సందీప్‌కుమార్, నిర్వాహకులు జి.కనకమహాలక్ష్మి, ఎల్.ఇంద్రాణి, నరేంద్రలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో నిరాటంకంగా జరుగుతున్న విజ్ఞాన శిబిరాలు

సంతబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంత బొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు నిరాటంకంగా నిర్వహిస్తున్నారు. నౌపడ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి బి. రూపావతి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు చైర్‌గేమ్ ఆటల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సృజనాత్మకమైన వివిధ కళలు అభ్యసిస్తే ఆరోగ్యంగా మానసిక ఉల్లాసం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మికాంతం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సంతబొమ్మాళి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు చదరంగం, క్యారమ్స్ ఆటల్లో మెలకవలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి



కంచిలి, మే 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చెప్పారు. శనివారం కంచిలి మండలం బెల్లుపడ పంచాయతీ పరిధిలో గల బెల్లుపడ మెయిన్‌రోడ్డులో 15వ ఆర్థిక సంఘం ఎంపీపీ నిధులతో 24లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన బోరు మరియు 3వేల లీటర్ల కెపాసిటీ గల మినీ వాటర్‌ట్యాంక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అయిదం జయరాం, ఎంపీటీసీ ప్రతినిధి మెండ ప్రకాష్, ఎఎబి చైర్మన్ లడ్డుకేశ్వరపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఉపసర్పంచ్ దాలిబందు,గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## వ్యాయామంతో చక్కని ఆరోగ్యం

కంచిలి, మే 20 ప్రభాతవార్త



వ్యాయామం చేస్తే చక్కని ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ దేవదాసురెడ్డి అన్నారు. కంచిలి మండలం భిన్నలకొత్తూరు గ్రామం వద్ద వెంకటేశ్వర జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో లడ్డుకేశ్వరపాత్రో, బుడ్డెపు కామేష్‌రెడ్డి, రంగాల శ్రీనివాసరావు, రంగాల దీనబందు, తలగాన సంతోష్, బర్ల బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఆమదాలవలస, మే 20 ప్రభాతవార్త

చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. మండలంలో పొన్నాంపేట గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. క్షణికావేశంలో తగాదాలు పెట్టుకుని విలువైన సమయాన్ని వృధా చేసుకోరాదని తెలిపారు. ప్రతి సమస్యకు గ్రామంలోనే పరిష్కారం ఎంచుకుని పెద్ద ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. కేసులను పరిష్కరించడానికి లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. చట్టాలను గౌరవిస్తూ విధిగా నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి,న్యాయవాదులు చాపర రమేష్, సీపాన గోవిందరావు, చింతాడ సత్యన్నారాయణ, తమ్మినేని అన్నంనాయుడు, సీతారాం, ప్రసాద్, వెంకటరావు పాల్గొన్నారు.

## చల్లవానిపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు



జలుమూరు, మే 20 ప్రభాతవార్త

మండలంలోని 33/11 కెవి చల్లవానిపేట సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా 21వ తేదీ ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఈఈ ఎ.రాజశేఖరం తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు చింతించకుండా సహకరించాలని ఎఇ వారణాశి వెంకటేశ్వరరావు తెలిపారు.

## జగనన్నకు చెబుదాంపై అవగాహన కల్పించండి

మెళియాపుట్టి, మే 20 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి భవానీశంకర్ అన్నారు. శనివారం ఆయన మెళియాపుట్టి మండలంలోని పలువురు అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనిపై ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపినట్లు చెప్పారు.అధికారులందరూ ప్రజల సమస్యలపై దృష్టి సారించి సమన్వయంతో పని చేయాలని లేని యెడల ఇబ్బందులకు గురి కావడం తప్పదని హెచ్చరించారు. ప్రతి సచివాలయం పరిధిలో ఎటువంటి సమస్య కూడా లేకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని, ప్రజాసమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపణలు అధకారులపై వస్తే వేటు తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీడీఓ చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులే వాలంటీర్లు

కోటబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులే వాలంటీర్లు అని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. వాలంటీర్లుకు వందనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంగరాం, యలమంచిలి, లకందిడ్డి గ్రామ సచివాలయాల వాలంటీర్లుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం, సంక్షేమ పథకాలు అందజేయడంలో వాలంటీర్లే కీలకమని వాలంటీర్ల సోదర సోదరీమణులకు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసన్మాన కార్యక్రమంలో ఎంపీడీఓ నిశ్చల, సర్పంచ్‌లు పేడాడ జ్యోత్స్న వెంకటరావు, బమ్మిడి గణపతి, కవిటి అమ్ములమ్మ రామరాజు, ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, స్థానిక పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## దిబిగ్ సమ్మర్ తీసుకొచ్చిన ఫ్యాబిండియా

సరుబుజ్జిలి, మే 20 ప్రభాతవార్త

వేసవికాలం దృష్ట్యా భారతీయ పాశ్చాత్య దుస్తులలో వారి వేసవి శైలుల కోసం ఫ్యాబ్ ఇండియాలో నూతన కలెక్షను బిగ్ సమ్మర్ పేరుతో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఫ్యాబిండియా ప్రెసిడెంట్, సేల్స్ అజయ్‌కపూర్ వెల్లడించారు. సమకాలీన రూపకల్పనతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కుర్తాలు, చీరలు,షర్టులు, ఫ్యాంటుల నుంచి షాపింగ్ చేయండి మరియు చక్కటి భారతీయ అభరణాలు, బ్యాగులు,పాదరక్షలతో సమాఅధునాతన ఉపకరణాలు ఫ్యాబ్ ఇండియా స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయన్నారు.

## గోడపత్రిక విడుదల

ఆమదాలవలస, మే 20 ప్రభాతవార్త

మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక షిలోహు ప్రార్ధన మందిరంలో అధ్యక్షులు మెండ శామ్యూల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూన్ 1 గురువారం జరగనున్న యేసుక్రీస్తు రక్షణ సువార్త సభ, సంస్థ 7వ వార్షికోత్సవం, మెగా వైద్యశిబిరం నిమిత్తం ప్రార్ధన, వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక దైవజనుడు యెషయా, సిజెఎసి అధ్యక్షులు రాడా విజయ్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు జార్జ్ ముల్లర్, మండల అధ్యక్షులు కృపవారం, సెక్రటరీ శ్యామ్, ఆంధ్ర బాప్టిస్ట్ సంఘ అధ్యక్షులు కృపరావు, నియోజకవర్గ సేవకులు పాల్గొని ప్రార్ధన చేశారు.

CHANGE OF DOB

I, Service No.441331K, Rank: SUB (Hony Lt), BAGGU LAKSHMINARAYANA, S/o Late Baggu Krishna Murthy, Age : 48 years, Hindu, R/at D.No.2-11, Parvathalapeta Village, Telikipenta (Post), Sarubujjili (Mandalam), Srikakulam Dist. My mother BAGGU SAYAMMA Date of Birth is wrongly mentioned in my Army Records as 01-07-1950 instead of 01-01-1945. Please Rectify all Army Service records. Vide Affidavit dated 20-05-2023 for all purpose.

# ప్లేఆఫ్స్ పదిలంచేసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్

ఆట

## 77 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి



**ఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండో ప్లేఆఫ్స్ బెర్త్‌ని చెన్నై సూపర్‌కింగ్స్ శనివారం కైవసంచేసుకుంది. ఢిల్లీకేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై టీమ్ 223 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీకేపిటల్స్ టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 146 పరుగులకేపరిమితం అయింది. ఢిల్లీని గెలిపించేందుకు కెపన్టెన్ డేవిడ్ వార్నర్ 58 బంతుల్లో 86 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసినా లాభంలేకపోయింది. సీజన్ లీగ్‌దశలో రెండు జట్లకి ఇదే చివరిమ్యాచ్. దాంతో ఎనిమిదవ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌బెర్త్‌ని ఖాయంచేసుకుంది. మరోవైపు ఢిల్లీకేపిటల్స్‌తొమ్మిదవ ఓటమితో పట్టికలో తొమ్మిదోస్థానంలోనిలిచి టోర్నీనుంచి నిష్క్రమించింది. 77 పరుగుల తేడాతో గెలిచిన చెన్నై నెట్‌రన్‌రేట్‌ని కూడా మెరుగుపరుచుకుంది. 224 పరుగుల ఛేదనలో ఢిల్లీ టీమ్ ఆరంభంలోనే వరుసగా వికెట్లు నష్టపోయింది. ఓపెనర్ పృథ్వీషా ఐదు, మూడోస్థానంలో వచ్చిన ఫిలిప్ సాల్ట్ మూడు, రిలీరౌసో పరుగులేలేకుండా వెనక్కుపోయారు. యశ్‌దుల్, 13, అక్షర్‌పటేల్ 15పరుగులతో వరుసగా పెవిలియన్‌కు చేరారు. కానీ ఒక ఎండ్‌లో వికెట్లుపడుతున్నా కెప్టెన్ డేవిడ్ వార్నర్ పట్టుదలతో క్రీజులో నిలిచాడు. చెన్నై స్పిన్నర్ రవీంద్రజడేజాని టార్గెట్‌గాచేసుకున్న డేవిడ్ వార్నర్ ఒకే ఓవర్‌లో మూడు సిక్సర్లు ఒకఫోర్ బాదేశాడు. దెబ్బకు జడేజా నాలుగు ఓవర్లలోనే 50 పరుగులు ఇచ్చాడు. కానీ ఆతనికి టీమ్‌లో సపోర్టు కరువయింది. టీమ్‌స్కోరు 144వద్ద వార్నర్ ఔట్ అయిపోగా ఆమన్ హకీమ్‌ఖాన్ ఏడు, లలిత్‌యాదవ్ ఆరు, అన్రిచ్‌నోకియా, కుల్దీప్‌యాదవ్‌లు వరుసగా వికెట్లునష్టపోయారు. చెన్నై బౌలర్లలో దీపక్‌చాహర్ మూడు వికెట్లుతీస్తే దీక్షణ పతిరన చెరోరెండు తుషార్‌దేశ్‌పాండే, రవీంద్రజడేజాలు తలో వికెట్‌తీసారు. మ్యాచ్‌లో అంతకుముందుఓపెనర్లు డేవాన్ కాన్వే 87 పరుగులుచేసాడు. రుతురాజ్ గైక్వాడ్ 79 పరుగులుచేసి అర్ధసెంచరీలుసాధించారు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన చెన్నై మూడు వికెట్లనష్టానికి 223 పరుగులుచేసింది. ఢిల్లీ టీమ్ బౌలర్లలో నోకియా, చేతన్‌సకారియా, ఖలీల్ తలో వికెట్‌తీసారు. కానీ ఢిల్లీటీమ్‌లోని బౌలర్లందరూ ఓవర్‌కి కనీసం తొమ్మిదిపరుగులుపైనే సమర్పించారు.

## శామ్‌కరణ్‌పై హెట్మెయర్ బ్యాట్‌తో దాడి!



**న్యూఢిల్లీ:** పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్‌మధ్య జరిగిన ఉత్కంఠపోరులో సంజూశాంసన్‌టీమ్ విజయం సాధించినసంగతి తెలిసిందే. ఆరార్‌జట్టు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు సజీవంగా ఉంచుకోగలిగింది. అయితే మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన ఇపుడు వైరల్ అవుతోంది. పంజాబ్ స్టార్‌ప్లేయర్ సామ్‌కరణ్, రాజస్థాన్ హిట్టర్ సిమ్రాన్ హెట్మెయిర్‌మధ్య చిన్నపాటి యుద్ధమే నడిచింది. రాజస్థాన్ విజయానికి 24 బంతుల్లో 39 పరుగులు అవసరం,17వ ఓవర్‌వేసేందుకు సామ్‌కరణ్ సిద్ధమయ్యాడు. సిమ్రాన్ హెట్మేయర్ క్రీజులోఉన్నాడు. తొలతిబంతికి ఫోర్‌కొట్టి కరణ్‌కు గట్టి సంకేతం పలికాడు. తర్వాత 3 బంతులు కట్టుదిట్టంగా వేయడంతో రెండుపరుగులు మాత్రమే వచ్చాయి. అప్పుడే అసలు ట్విస్టు మొదలైంది. ఐదోబంతిని షార్ట్‌పిచ్‌వేయగా హెట్‌మేయర్ షాట్‌కు ప్రయత్నించాడు. కానీ మిస్ అవడంతో బంతివెళ్లి కీపర్‌చేతిలోపడింది. కరణ్‌సహా పంజాబ్ ఫీల్డర్లంతా అప్పీల్‌చేయగా అంపైర్ ఔట్ అనిప్రకటించాడు. అంపైర్ నిర్ణయంపై హెట్‌మేయర్ రివ్యూకి వెళ్లగా బంతి బ్యాటకు తగలలేదని రీప్లేలో తేలింది. దీనితో అంపైర్ తన నిర్ణయం విత్‌డ్రా అయ్యాడు. ఈసమయంలో కరణ్, హెట్మేయర్ పరస్పరం ఎదురుపడి ఏవో మాటలు అనుకున్నారు. సామ్‌కరణ్ సంబరాన్ని మనసులో పెట్టుకున్న హెట్మేయర్ సరైన సమయంకోసం వేచిచూసాడు. 19 ఓవర్‌లో కరణ్ మళ్లీ బౌలింగ్‌కురావడంతో ఇరువురుమరోసారి ఎదురుపడ్డారు. ఆ ఓవర్‌లో తొలిబంతిని కవర్‌దిశగా బౌండరీ పంపించిన మేయర్ షాట్‌కొట్టిన ఫోజులోనే బ్యాటుపట్టుకుని కరణ్‌చుట్టూ తిరిగాడు. షాట్‌కొట్టిక్రీజునుంచి అలాగేవచ్చి కరణ్‌ను చుట్టేసివెళ్లాడు. ఈ దృశ్యాలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. చివరకి అదే ఓవర్‌లో ఐదో బంతికి హెట్మేయర్ క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్ తర్వాత కరన్‌తో ఏంజరిగింది అని కామెంటేటర్ ప్రశ్నిస్తే దాన్ని నేను బయటపెట్టను అంటూ హెట్మేయర్ నవ్వులు పూయించాడు.



## జడేజా బెదరింపులు.. వార్నర్ విన్యాసాలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీకేపిటల్స్‌మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇంట్రెస్టింగ్ సీన్ వైరల్ అయింది. సిఎస్‌కే ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, ఢిల్లీకెప్టెనన డేవిడ్ వార్నర్‌లమధ్య చోటుచేసుకున్న ఈ సంఘటన నవ్వులు పూయిస్తోంది. జడేజా రనౌట్‌కోసం త్రోవేస్తూ బెదిరించగా క్రీజులో బ్యాట్‌పెట్టని వార్నర్ ఆతని ట్రేడ్‌మార్క్ సెలబ్రేషన్స్‌ను ఇమిటేట్‌చేసాడు. కత్తిని తిప్పినట్లు బ్యాట్‌ను తిప్పాడు. దీనితో మైదానంలోని ఆటగాళ్లతోపాటు అంపైర్లుకూడా నవ్వుకున్నారు. ఢిల్లీ కేపిటల్స్ ఇన్నింగ్స్ సందర్భంగా దీపక్‌చాహర్‌వేసిన ఐదో ఓవర్‌లో ఈసీన్ కనిపించింది. ఈ ఓవర్‌మూడో బంతిని వార్నర్ కవర్‌దిశగా ఆడి రిస్కీ సింగిల్‌తీసే ప్రయత్నంచేసాడు. బంతిని అందుకున్న మొయిన్ ఆలీ రనౌట్‌చేయడంలో విఫలం అయ్యాడు. బంతి వికెట్లను తాకితే వార్నర్ ఔట్ అయ్యేవాడు. బ్యాకప్‌గా వచ్చిన అజింక్యా రహానె వార్నర్‌క్రీజు దాటడంతో మరోసారి రనౌట్‌కు ప్రయత్నించగా జడేజా అందుకున్నాడు. ఇక రనౌట్‌చేస్తా అంటూ జడేజా బంతితో బెదిరించగా చేయి అన్నట్లు చిందులేసిన వార్నర్ బ్యాట్‌ను కత్తిలా తిప్పాడు. దాంతో అందర్లోను నవ్వులు వెల్లివిరిసాయి.

## చెత్తబ్యాటింగ్‌వల్లనే ఓడిపోయాం

### ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్

**న్యూఢిల్లీ:** చెత్త బ్యాటింగే మరోసారి తమ కొంపముంచిందని ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అన్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్‌మ్యాచ్‌లో సమిష్టిగా విఫలం అయిన ఢిల్లీ 77 పరుగుల తేడాతో చిత్తయ్యింది. మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన వార్నర్ సిఎస్కే అసాధారణబ్యాటింగ్‌తో తమ ఓటమిని శాసించిందన్నాడు. ఈ విజయం క్రెడిట్ చెన్నై సూపర్‌కింగ్స్‌దే. అసాధారణ బ్యాటింగ్‌తో అదరేసింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్. మేం కూడా ఆరంభంలోనే బౌండరీలు రాబట్టి ఉంటే చెన్నై బౌలర్లు ఒత్తిడికి గురయ్యేవారు. అయితే ఈమ్యాచ్ ఓడినా కొన్ని సానుకూలాంశాలు ఉన్నాయి. బంతితో మరీ అంత చెత్తప్రదర్శన చేయలేదు. కానీ బ్యాటింగ్‌లోమాత్రం కీలకమైన భాగస్వామ్యాలు



నమోదుచేయలేకపోయామని వార్నర్ చెప్పాడు. వరుస వికెట్లు నష్టపోయి మ్యాచ్‌ను చేజార్చుకున్నామన్నాడు. ఈసీజన్‌లోమేం కొన్ని మ్యాచ్‌ల్లో దారుణంగా ఓటమి పాలయ్యాయి. ఆ పరాజయాలు మమ్మల్ని దెబ్బతీసాయన్నాడు. ఈ తప్పిదాలు సరిచేసుకుని తదుపరి సీజన్‌లో బలంగా బరిలోకి దిగుతాం. పిచ్‌లను మేం నిందించడం లేదు. పరిస్థితులు ఎలా ఉన్నా వాటికి అనుగుణంగా ఆడాలి. గేమ్‌ప్లాన్‌కు తగ్గట్లు ఆడుతూ బౌండరీలు బాదాలి. స్వేచ్ఛగా స్పిన్‌ను ఎదుర్కోవాలని వార్నర్ అన్నాడు. టాపార్డర్‌లో నిలకడగారాణించానలుకున్నానని, కానీ బ్యాటింగ్ పవర్‌ప్లేలోనే వరుసగా వికెట్లు నష్టపోయామని అది నా స్ట్రైక్‌రేట్‌పై ప్రభావంచూపించిందన్నాడు. వీటిపై మేం మరింత ఫోకస్‌పెట్టాల్సి ఉందని ఢిల్లీకెప్టెన్ అన్నాడు.

## వయసుపైబడటంతోనే పూటకోమాట!

### పాక్ పిసిబి చీఫ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ ఆఫ్రిది ఆగ్రహం

**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ నజీమ్‌సేథిపై ఆదేశ మాజీ క్రికెటర్ షాహిద్‌ఆఫ్రిది ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆసియాకప్ 2023 నిర్వహణపరంగా సేథీ పూటకో మాట మాట్లాడటాన్ని ఆఫ్రిది తప్పుపట్టాడు. వయసు పైబడటంతోనే సేథీ ఇలా మాట్లాడుతున్నాడని ఛలోక్తులువేసాడు. ఆసియాకప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌కు ఉండగా అక్కడికి వెళ్లేందుకు టీమిండియా ససేమిరా అంటోంది. భద్రతా కారనాలుచూపిస్తూ వేదికను మార్చాలని పట్టుబడుతోంది. దాంతో బిసిసిఐపైకి పిసిబి బెదిరింపులకు దిగుతోంది. టీమిండియా పాక్‌కురాకుంటే తాము భారత్ వేదికగా జరిగే ప్రపంచకప్‌ను బహిష్కరిస్తామని హెచ్చరించింది. అయినా వెనక్కి తగ్గకపోవడంతో టీమిండియాకోసం హైబ్రిడ్‌మోడల్ తీసుకువచ్చింది. యుఎఇలో భారత్‌తోమ్యాచ్‌లునిర్వహిస్తామని, ఇతర మ్యాచ్‌లు పాక్‌లో జరుపుతామని కోరింది. ఇందుకు ఇతర దేశాలు అంగీకరించకపోవడంతో ఇంగ్లండ్ వేదికగా ఆసియాకప్ నిర్వహిస్తామని తాజాగా సేథీ తెలిపాడు. ఈ వ్యాఖ్యలు ఆదేశ అభిమానులతోపాటు మాజీ క్రికెటర్లకు ఆగ్రహంకలిగించాయి. వీటిపై స్పందించిన ఆఫ్రిది నజామ్‌సేథీ తీరును తప్పుపట్టాడు. పిసిబిఛైర్మన్‌పదవి ఎంతో గొప్పబాధ్యత ఉన్నదన్న అంశాన్ని సేథీ గ్రహించాలని, ఇది తెలియకనే



పూటకోమాట మాట్లాడుతున్నాడని, పాక్‌లో అంటాడు. మరోసారి యుఎఇ, ఇంగ్లండ్ అంటున్నాడు. అసలు ఇతడు ఇంటర్వ్యూలు ఇవ్వాల్సిన అవసరమే లేదు. వయసు పైబడటంతో సేథీ ఇలా చెపుతున్నాడని ఛలోక్తులువేసాడు.

## పెట్రోల్, డీజిల్ యథాతథం

**ముంబై, మే 20:** అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కొంటికి 75.59 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదయి 71.67 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. శుక్రవారంతో పోలిస్తే శనివారం రెండు చోట్ల క్రూడాయిల్ ఫ్లాట్‌గా ట్రేడయ్యాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 70–75 డాలర్ల మధ్య కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్పట్లేదు. ఉపశమనం కలిగించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. శనివారం పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉంది. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76గా, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా ఉండగా, అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63గా, డీజిల్ ధర రూ.92.38గా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర



రూ.94.04గా నమోదయ్యాయి. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర రూ.96.67, నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79, డీజిల్ ధర రూ.89.96, గురుగావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18, డీజిల్ ధర రూ.90.05, చండీగఢ్‌లో పెట్రోల్ ధర రూ.96.50, డీజిల్ ధర 84.26 రూపాయలుగా నమోదయ్యాయి.

## వాణిజ్యం

## దివీస్ లేబొరేటరీస్ లాభాలు పతనం

**ముంబై, మే 20:** ఫార్మాస్యూటికల్ కంపెనీ దివీస్ లేబొరేటరీస్ శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర లాభం మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో 63.89 శాతం తగ్గి రూ.318.79 కోట్లకు చేరుకుంది. ఆదాయం కూడా ఏడాదికి 23.52 శాతం పడిపోయి రూ.1,908.17 కోట్లకు చేరుకుంది. అయితే ఇది అంతకుముందు త్రైమాసికంలో రూ.1,689.83 కోట్ల నుంచి 12.92శాతం పెరిగింది. ముఖ్యంగా కంపెనీ టాప్‌లైన్ అమ్మకాల తగ్గుదల కారణంగా లాభాలు తగ్గాయి. కొవిడ్–19 ట్రీట్‌మెంట్ డ్రగ్ మోల్నుపిరవిర్ అమ్మకాలు దాదాపు సున్నాకు చేరడంతో మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గినట్లు కంపెనీ తెలిపింది. మోల్నుపిరవిర్ అమ్మకం ద్వారా గత యేడాది కంపెనీ 95 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ త్రైమాసికంలో మొత్తం ఖర్చులు యేడాది క్రితం 1,495 కోట్ల రూపాయలతో పోలిస్తే 1,550 కోట్ల రూపాయలుగా ఉన్నాయి.



## ఆదాయం పెంచుకునేందుకు ఎయిర్‌టెల్ కసరత్తు

**న్యూఢిల్లీ, మే 20:** టెలికం కంపెనీలకు ఆదాయం రాబట్టుకునేందుకు అవి ఎన్నో రకాల ఆలోచనలు చేస్తున్నాయి. ఒక్కోటి అమల్లో పెడుతున్నాయి. టారిఫ్‌లను వెంట వెంట పెంచడానికి వెసులుబాటు ఉండదు. అలా చేస్తే వినియగం తగ్గొచ్చు లేదా కస్టమర్లను కోల్పోవచ్చు. నియంత్రణ సంస్థ నుంచి ఇబ్బందులు కూడా ఎదురు కావచ్చు. అందుకని టెలికం కంపెనీలు యేడాదికోసారి టారిఫ్‌లు పెంచుతూ వెళుతున్నాయి. మధ్యే మార్గంలో ఇతర చర్యలను కూడా అమలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం రూ.29, రూ.35 రీచార్జ్‌తో కూడా నెల మొత్తం ఒక సిమ్ కార్డ్‌పై సేవలు పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు బిఎస్‌ఎన్‌ఎల్ మినహాయిస్తే మిగిలిన మూడు ప్రైవేట్ టెలికం కంపెనీల్లో రూ.150లోపు నెలవారీ ప్లాన్ లేదు. అంటే నెలవారీ కనీస రీచార్జ్ ప్లాన్ ధరను తెలివిగా పెంచుతున్నాయి. ఇప్పుడు రీచార్జ్ గడువు ముగిసిన వెంటనే అదే రోజు అవుట్ గోయింగ్, ఇన్ కమింగ్ కాల్స్ సేవలు నిలిపివేస్తున్నాయి. దీంతో యూజర్లు మరో మార్గం లేక వెంటనే రీచార్జ్ చేసుకుంటారని వాటి వ్యూహం. అంతేకాకుండా వాయిస్ వ్యాలిడిటీ ముగిసిన వెంటనే, డేటా టాపప్‌ల్లోనూ పరిమితులు పెడుతున్నాయి. వాయిస్ ప్లాన్ రీచార్జ్ గడువు ముగిసిన తర్వాత డేటా టాపప్ రీచార్జ్‌లను మూడుసార్లకు మించి అనుమతించడం లేదు. ఇలింటి చర్యలతో ఆదాయం కొద్ది మేర పెరగొచ్చు కానీ, టారిఫ్‌లను పెంచడం ద్వారానే వాటికి ఒక్కో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం గణనీయంగా పెరగడానికి వీలుంటుంది అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే టారిఫ్‌ల పెంపు వచ్చే సాధారణ ఎన్నికల్లోపు ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. చివరిగా 2021 నవంబర్‌లో టెలికం కంపెనీలు టారిఫ్‌లను పెద్ద ఎత్తున పెంచాయి. ప్రస్తుతం అంటే మార్చి చివరికి ఎయిర్‌టెల్‌కు ఒక్కో యూజర్ నుంచి సగటున రూ.193 వస్తోంది. జియోకి రూ.178.80 వస్తోంది. మధ్యకాలానికి రూ.300కు చేరితేనే కంపెనీలు మనుగడ సాగించగలవని ఎయిర్‌టెల్ ఎప్పటి నుంచో చెబుతూ వస్తోంది. కనుక టెలికం యూజర్లు భవిష్యత్తులో మరింత ఖర్చు చేసేందుకు సిద్ధం కాక తప్పేలే లేదు.



## రూ.2వేల నోటు ఉపసంహరణ ప్రయోజనకరమే: మాజీ సిఇఎ

**ముంబై, మే 20:** ఆర్థిక వ్యవస్థ నుంచి రూ.2వేల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేసిన ఆకస్మిక ప్రకటన, విపక్షాల విమర్శలకు దారితీసింది. ఈ నిర్ణయంతో సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతున్నా, ప్రతిపక్షాలు మాత్రం కేంద్రంగా భగ్గుమంటున్నాయి.



ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆర్థిక శాఖ మాజీ ప్రధాని సలహాదారు కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమేనన్నారు. అందుకు కొన్ని అంశాలతో ఆయన వివరణ ఇచ్చారు. రూ.2వేల నోటు ఉపసంహ రణతో నగదు నిల్వ ఉంచుకోవడం తగ్గుతుంది. రూ.3.6లక్షల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు చలా మణిలో ఉన్నాయి. ఇందులో కొంతభాగం ఎక్కడుందో కూడా తెలియదు. అవన్నీ ఇప్పుడు బయటకు వస్తా యి. ఎందుకంటే ఈ మధ్య తరచూ దర్యాప్తు సంస్థ ల దాడుల్లో నోట్ల గుట్టలు బయటపడుతుండగా, అందులో రూ.2వేల నోట్లే అధికం. దేశంలో 80 శాతం మంది ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను చట్టబద్ధంగా భద్రపర్చుకున్నారు. కానీ ఆ నోట్ల విలువ మొత్తం చలామణీలో ఉన్న రూ.2వేల నోట్ల గుట్టల విలువ 80శాతంగా ఉంది. ఇప్పుడు అదంతా వెలికి తీసేందుకు ఈ నిర్ణయం దోహద పడుతుంది. ప్రస్తుతం రూ.2వేల నోటును చెల్లింపుల కోసం ఎక్కువగా వనియోగించట్లేదు. చలామణీలో ఉన్న మొత్తం కరెన్సీ నోట్లలో ఈ నోట్ల విలువ కేవలం 10.8శాతమే. ఇప్పుడు అత్యధిక లావాదేవీలు డిజిటల్ చెల్లింపుల రూపంలోనే జరుగుతున్నాయి. అందువల్ల కరెన్సీ నోట్లు ముఖ్యంగా రూ.2వేల నోటు వినియోగం క్రమ క్రమంగా మరింత తగ్గి పోతుంది. రూ.2వేల నోటుకు ప్రత్యా మ్నాయంగా వినియోగించుకునేందుకు మరో పెద్దనోటు రూ.500 నోటు ఉంది. నగదు మార్పిడి కోసం ఈ నోట్లను వాడుకోవచ్చు. 2026 నాటికి డిజిటల్ లావాదేవీలు మూడు రెట్లు పెరుగుతాయని నివేదిక లు చెబుతున్నాయి.

## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, మే 20:** మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు శనివారం మళ్లీ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలను భయపడేలా చేస్తున్నాయి. ఇక తాజాగా దేశీయంగా శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.500, 10గ్రాముల 24 క్యారెట్లు రూ.550 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,300లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,570గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ట్రేడవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,800, 24 క్యారెట్లు రూ.61,960గా ఉంది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.